# సులభశైలిలో దివ్యఖుర్ఆన్

# ముప్పైవ కాండము

**[ తెలుగు ]**

# ترجمة معاني القرآن الكريم - الجزء 30

**[اللغة التلغو ]**

**రబువ జాలియాత్**

**الجاليات بالربوة**


**అనువాదం : - ఇఖ్బాల్ అహ్మద్**

**ترجمة: - إقبال أحمد**

**పునర్విమర్శ : మౌలానా అబ్దుస్సలామ్ ఉమ్రీ**

**مراجعة: مولانا عبد السلام أمري**



**రబువ జాలియాత్ - రియాద్**

**المكتب التعاوني للدعوة وتوعية الجاليات بالربوة بمدينة الرياض**

**2009 –1430**



islamhouse.com

బిస్మిల్లా హిర్రహ్మానిర్రహీం

ఖాల రసూలుల్లాహ్ : ఖైరుకుమ్ మన తఅల్లమల్ ఖుర్ఆన వల్ల అల్లమహు (బుఖారీ)

దైవ ప్రవక్త ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం సెలవిచ్చారు. "ఖుర్ఆన్‌ను అభ్యసించి ఇతరులకు నేర్పిన వాడే మీలో అందరికన్నా ఉత్తముడు".

Reg. No. 2164

# సులభశైలిలో

# ఖుర్ఆన్ వాఖ్యానం

## 30వ పార : పార అమ్

ఇందులో ఖుర్ఆన్‌తో పాటు దాని అనువాదం వ్యాఖ్యానం కూడా ఉన్నాయి దీని శైలి సరళతరం. ఈ వ్యాఖ్యానం వివిధ ప్రఖ్యాత వ్యాఖ్యానాలను ముందుంచుకుని వ్రాయబడింది. అందులో ప్రత్యేకించి తఫ్సీర్ ఇబ్నె కసీర్, తఫ్సీర్ సానీ మౌలానా సనావుల్లా అమృతసరీ తర్జుమానుల్ ఖుర్ఆన్ మౌలానా అబుల్ కలామ్ ఆజాద్. తఫ్సీరె ఖుర్ఆన్, ముంబాయి, అద్దారుల్ సల్ఫియ, తఫ్సీర్ అహ్సనుల్ బయాన్‌మస్ ఊదీ అరబ్ లతో పాటు తఫ్సీరుల్ ఖుర్ఆన్ కరీమ్ మక్కా, ముఅజ్జమ కూడా చేరివుంది.


మౌలానా అబ్దుసలామ్ ఉమ్రి

అనువాదం : ఇఖ్బాల్ అహ్మద్



ప్రచురణకర్త

**ఇదార ఫ్రికై ఆఖిరత్**



**Maulana Abdul Salalm Umri**

Masjid-e-Farooqia, Hakeempet, Tolichowki, Hyderabad-8

Mob.: 9440724403

బిస్మిల్లా హిర్రహ్మానిర్రహీం

**ఖాల రసూలుల్లాహ్ :** ఖైరుకుమ్ మన తఅల్లమల్ ఖుర్ఆన వల్ల అల్లమహు (బుఖారీ)

దైవ ప్రవక్త ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం సెలవిచ్చారు. "ఖుర్ఆన్‌ను అభ్యసించి ఇతరులకు నేర్పిన వాడే మీలో అందరికన్నా ఉత్తముడు".

Reg. No. 2164

# సులభశైలిలో

# ఖుర్ఆన్ వాఖ్యానం

## 30వ పార : పార అమ్

ఇందులో ఖుర్ఆన్‌తో పాటు దాని అనువాదం వ్యాఖ్యానం కూడా ఉన్నాయి దీని శైలి సరళతరం. ఈ వ్యాఖ్యానం వివిధ ప్రఖ్యాత వ్యాఖ్యానాలను ముందుంచుకుని వ్రాయబడింది. అందులో ప్రత్యేకించి తఫ్సీర్ ఇబ్నె కసీర్, తఫ్సీర్ సానీ మౌలానా సనావుల్లా అమృతసరీ తర్జుమానుల్ ఖుర్ఆన్ మౌలానా అబుల్ కలామ్ ఆజాద్. తఫ్సీరె ఖుర్ఆన్, ముంబాయి, అద్దారుల్ సల్ఫియ, తఫ్సీర్ అహ్సనుల్ బయాన్‌మస్ ఊదీ అరబ్ లతో పాటు తఫ్సీరుల్ ఖుర్ఆన్ కరీమ్ మక్కా ముఅజ్జమ కూడా చేరివుంది.

మౌలానా అబ్దుసలామ్ ఉమ్రి

అనువాదం : ఇఖ్బాల్ అహ్మద్

ప్రచురణకర్త

**ఇదార ఫ్రిక్రె ఆఖిరత్**

అధ్యక్షులు : ముహమ్మద్ హారూన్ అన్సారీ

12.2.825 అన్సార్ కాంప్లెక్స్, మెహదీపట్నం, హైదరాబాద్-500 028. ఆంధ్రప్రదేశ్.

అనంత కరుణామయుడు అపార కృపాశీలుడు అయిన అల్లాహ్ పేరుతో

సూరయె నబా - 30 వ పారహ్

# పరిచయం

నబా అంటే అర్థం అతి పెద్ద వార్త. ఖయామత్ (అంతిమ దినం) లెక్కలకు సంబంధించిన వార్త. ఈ వార్తను విని మనిషి దానిని పట్టించుకోక దగ్గదో లేక దానిని విని ఏమరుపాటు వహించదగ్గదో కాదు. ఈ వార్తను విన్న తర్వాత మనిషి తన కర్మలను పరిశీలించుకోవాలి. సత్కర్మలు చేయాలి. దుష్కర్మలు మానాలి. తిరస్కారులు, ముష్రికులు (బహుదైవారాధకులు) అంతిమ దినాన్ని గట్టిగా తిరస్కరించారు. దివ్యఖుర్‌ఆన్‌లో వారిని గురించి అల్లాహ్ సెలవిచ్చాడు.

"ఖుర్‌ఆన్ సాక్షిగా హ(జత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం దైవప్రవక్త. కాని తమలో నుండే ఒక ప్రవక్త తమ వద్దకు రావడం వారిని ఆశ్చర్యపరచింది. మనం మరణించి మట్టిలో కలసిపోయిన తర్వాత మరల బ్రతికించబడతామా? తిరిగి బ్రతికింపబడటం అసాధ్యం. బుద్ధికి అందని విషయం ఇది మరీ వింతగా వుందే అని తిరస్కారులు చెప్పసాగారు.

లెక్క, జమ ఏమీలేదు అని తిరస్కారులు, ముష్రిక్‌లు అంతిమ దినాన్ని గట్టిగా తిరస్కరించారు. ఇటువంటి విశ్వాస ప్రభావం వల్ల ప్రజలు అన్ని రకాల పాపాలు చేయసాగారు. ఎందుకంటే వారి విశ్వాసం ప్రకారం లెక్క తీసుకోవడం గానీ ప్రశ్నించేవాడు గానీ లేడు గనుక. అందుకు భిన్నంగా ముస్లిములు అంతిమ దినాన్ని విశ్వసించారు. లెక్కలు తీసుకోబడటాన్ని, స్వర్గాన్ని, నరకాన్ని విశ్వసించారు. అది వారి జీవితాలపై మంచి ప్రభావం వేసింది. ముస్లిములు సత్కర్మలు చేయసాగారు. అందువల్ల అల్లాహ్ సంతోషించాలి, స్వర్గంలోకి పంపాలి అని. వారు దుష్కర్మల నుండి తప్పించుకోసాగారు, ఎందుకంటే అంతిమ దినం నాడు లెక్కలు తీసుకోబడతాయి. దుష్కర్మ నరకానికి తీసుకుపోతుంది. పరలోక విశ్వాసం మనిషిని విశ్వాసిగా తయారు చేస్తుంది.

అమీరుల్ మోమినీన్ హ(జత్ ఉమర్ బిన్ అబ్దుల్ అజీజ్ ఒక పెద్ద సామ్రాజ్యానికి నాయకుడు. పగలంతా ప్రభుత్వ కార్యక్రమాలు నిర్వహించి ఇషానమాజ్ తర్వాత ఇంటికి మరలారు. తండ్రిరాకను గమనించిన ఆయన కుమార్తెలు ఆయన్ని స్వాగతించడానికి ఎదురు వెళ్ళినప్పుడు మూతులపై చేతులు అడ్డంపెట్టుకుని వున్నారు. తండ్రికి ఆశ్చర్యం కలిగి, "ఏమిటి ఇవాళ నా కుమార్తెలు తమ మూతులపై చేతులు అడ్డం పెట్టుకున్నారు" అని ప్రశ్నించగా కుమార్తెలు మౌనం వహించారు.

సేవకురాలు జవాబిస్తూ ఇవాళ పిల్లలకు ఉల్లిపాయ, మసూరీ పప్పుమాత్రమే భోజనం. వేరే ఏమీ తినడానికి లేకపోయింది ఉల్లిపాయ వాసన బయటకు రాకూడదని చేతులు అడ్డం పెట్టుకున్నారు. తండ్రికదా! అమాయకులయిన పిల్లల ఆకలి దప్పులను సహించలేకపోయాడు. గుండె బరువెక్కింది కళ్ళనుండి అశ్రువులు కారసాగాయి.

"ప్రియ కుమార్తెలారా! నేను ప్రజల సేవకుడ్ని, ప్రభుత్వ ఖజానా నుండి నెలనెలా జీతం తీసుకుంటాను. నాకు వచ్చే జీతంతోనే జీవితం గడుపుతున్నాను. నా సుఖంకోసం, నా పిల్లల సుఖం కోసం జీతం కన్నా ఎక్కువ తీసుకుంటే అది నమ్మక ద్రోహం అవుతుంది. దాని పర్యవసానం నరకమే".

"అమ్మాయిల్లారా! మీ దస్తర్‌ఖాన్‌పై రుచికరమైన భోజనం, పలురకాల పండ్లు, వివిధ రకాల మిఠాయిలు

ఏర్పాటుచేయడం, మీరు లొట్టలువేసుకుంటూ భుజించడం పెద్దకష్టమైన పనేమీకాదు. అమీరుల్ మోమినూన్ అయిన నేను, ఒక పెద్ద సామ్రాజ్యానికి అధిపతిని. ఇవన్నీ చేయగలను. కాని దానికి బదులుగా మీ తండ్రి నరకంలో వేయబడతాడు". కుమార్తెలు కన్నీరుకారుస్తూ అన్నారు. మాతండ్రి నరకంలో వేయబడటానికి కారణమయిన ఈ సుఖభోగాలు మాకు అవసరంలేదు".

సూరయె నబా మక్కాలో అవతరణ ఇందులో నలభయి ఆయతులు, రెండు రుకూలు వున్నాయి

అనంత కరుణామయుడు అపార కృపాశీలుడు అల్లాహ్ పేరుతో




**అనువాదం :** తిరస్కారులు ఏ విషయంపై ఒకరినొకరు ప్రశ్నించుకుంటున్నారు? 1) ఆ మహావార్తను గురించి 2) దాని గురించి వారు పరస్పరం విభేదించుకుంటున్నారు. 3) నిస్సందేహంగా వీరు అతి త్వరలో తెలుసుకుంటారు. 4) అవును అతి త్వరలో వీరు తెలుసుకుంటారు. (పరలోకం ఒక వాస్తవం అని) 5) మేము భూమిని వారికోసం పాన్పుగా చేయలేదా? 6) పర్వతాలను భూమిని స్థిరంగా ఉంచడానికి గుంజలుగా పాతలేదా? ఇంకా మేము మిమ్మల్ని జంటలుగా పుట్టించలేదా? 8) మీ నిద్రను విశ్రాంతి కారకంగా చేశాము. 9) ఇంకా మేము రాత్రిని ఆచ్ఛాదనగా చేశాము. 10) పగటి కాలాన్ని ఉపాధి సంపాదించుకునే సమయంగా చేశాము. 11) మబ్బులనుండి ధారాపాతంగా వర్షం కురిపించాము. 14) దాని ద్వారా మేము గింజలు, మొక్కలు పండించాలని. 15) ఇంకా దట్టమైన తోటలు పుట్టించాలని. 16) నిస్సందేహంగా తీర్పుదినం నిర్ణీతమయి పోయింది. 17)

**వివరణ :** ఈ ఆయతులలో పరలోకం గురించి గట్టి రుజువు చూపిస్తూ వివరించడం జరిగింది. ఏ అల్లాహ్ అయితే మనకు భోజన పానియాలు, నివసించే, ఇంకా అన్ని అవసరాలకోసం ఏర్పాటు చేస్తున్నాడో, ఇంకా అనేక వరాలను మనకు అనుగ్రహించాడో, ఆయన నీవు మా ప్రసాదాలను ఏమి చేశావు? దాని లెక్కచూపు, మా వరాలతో లబ్ధిపొంది మాకు కృతజ్ఞత చూపావా? లేక కృతఘ్నుత చూపావా అని అడుగడా?

దైవప్రవక్త (స.అ.సం) సెలవిచ్చారు. "దైవ న్యాయస్థానం నుండి ఈ 5 ప్రశ్నలకు సమాధానం ఇవ్వనంతవరకూ ఏ వ్యక్తీ దాటిపోలేడు 1) అతడు తన వయస్సును ఏ పనుల్లో గడిపాడు 2) ధర్మంగురించి తనకు తెలిసినంత మేర నుండి ఎంత వరకు ఆచరించాడు. 3) ధనం ఏ మార్గంలో సంపాదించాడు. 4) దాన్ని ఎక్కడ ఖర్చు చేశాడు? 5) తన యవ్వనాన్ని ఏ పనుల్లో కరిగించాడు?

అల్లాహ్‌కు విధేయుడు, కృతజ్ఞుడు అయిన మనిషి స్వర్గంలో ప్రవేశిస్తాడు. అల్లాహ్‌కు అవిధేయుడు, కృతఘ్నుడు అయిన వాడు నరకంలో నెట్టివేయబడతాడు.

يَوْمَ يُنفَخُ فِي الصُّورِ فَتَأْتُونَ أَفْوَاجًا ۝ وَ
فُتِحَتِ السَّمَاءُ فَكَانَتْ أَبْوَابًا ۝ وَسُيِّرَتِ الْجِبَالُ فَكَانَتْ
سَرَابًا ۝ إِنَّ جَهَنَّمَ كَانَتْ مِرْصَادًا ۝ لِّلطَّاغِينَ مَآبًا ۝
لَّابِثِينَ فِيهَا أَحْقَابًا ۝ لَّا يَذُوقُونَ فِيهَا بَرْدًا وَلَا شَرَابًا ۝
إِلَّا حَمِيمًا وَغَسَّاقًا ۝ جَزَاءً وِفَاقًا ۝ إِنَّهُمْ كَانُوا لَا يَرْجُونَ
حِسَابًا ۝ وَكَذَّبُوا بِآيَاتِنَا كِذَّابًا ۝ وَكُلَّ شَيْءٍ أَحْصَيْنَاهُ
كِتَابًا ۝ فَذُوقُوا فَلَن نَّزِيدَكُمْ إِلَّا عَذَابًا ۝

**అనువాదం :** ఏ రోజున శంఖం పూదబడుతుందో అప్పుడు మీరంతా గుంపులు గుంపులుగా సమాధుల నుండి బయలు దేరుతారు. 18) మరియు ఆకాశం తెరచివేయబడుతుంది. అందులో ఎన్నో ద్వారాలు ఏర్పడతాయి. 19) పర్వతాలు నడిపించబడి ఇసుక తిన్నెలుగా మారిపోతాయి. 20) నిస్సందేహంగా నరకం ఎదురుచూస్తోంది. 21) తిరుగుబాటు దారులకు అది నివాసం 22) అక్కడ వారు శాశ్వతంగా వుంటారు. 23) అందులో వారు ఏవిధమయిన చల్ల దనాన్ని గానీ, ఏ పానీయాన్నీ గానీ రుచి చూడలేరు. 24) మరుగుతున్న నీరు, కారుతున్న చీము తప్ప 25) ఇది వారి దుష్కర్మలకు పూర్తి ప్రతిఫలం 26) ఎందుకంటే వారు లెక్కల దినాన్ని విశ్వసించేవారు కాదు 27) మరియు మా ఆయతులను ఘోరంగా తిరస్కరించే వారు 28) మరియు మేము ప్రతి దానినీ వ్రాసి, లెక్కపెట్టి వుంచాము. 29) కనుక ఇక మీరు రుచి చూస్తూ వుండిపోండి. మేము మీ శిక్షను పెంచుతూనే పోతాము. 30)

**వివరణ :** పరలోకం గురించిన రుజువులను చూపిన తర్వాత తీర్పుదినం తప్పక వస్తుందని, ఖయామత్ తప్పక సంభవిస్తుందని, అల్లాహ్ తాను ఇచ్చిన ప్రసాదాలను తప్పక లెక్క తీసుకుంటాడని నొక్కి చెప్పబడింది.

అల్లాహ్‌కు విధేయులయిన వారే స్వర్గంలో ప్రవేశిస్తారు. అవిధేయులు అయిన వారు నరకంలో పడవేయబడతారు.

**నోట్ :** తిరస్కారులు, బహుదైవారాధకులు (ముష్రిక్‌లు) పరలోకాన్ని గట్టిగా తిరస్కరించడానికి కారణం ఏమిటి?

పరలోక విశ్వాసాన్ని అంగీకరించడంలో అడ్డంకి ఏమిటి?

వాస్తవానికి తిరస్కారులు, బహుదైవారాధకులు పరలోక విశ్వాసాన్ని దాని ఉద్దేశ్యాన్ని అర్థంచేసుకున్నారు. పరలోక విశ్వాసాన్ని అంగీకరించిన తర్వాత వారు విగ్రహారాధన చేయలేరు. విగ్రహారాధనకు పరలోకంలో గొప్ప శిక్షవుంది. మద్యపానం, వ్యభిచారం, వడ్డీ, మోసం, అవిశ్వాసం, తూకాలు కొలతలలో తక్కువ చేయడం వంటి పనులకు పరలోకంలో బాధాకరమైన శిక్షవుంది. పరలోక విశ్వాసాన్ని అంగీకరించిన తర్వాత తిరస్కారులు బహుదైవారాధకులు తమ విశ్వాసాల్ని, తమ ఆచారాల్ని, ఆనవాయితీలను తమ అలవాట్లను తమ కోరికల్ని మార్చుకోవడం అవసరం. లేకుంటే కఠిన శిక్షకు అర్హులు అవుతారు. పరలోకాన్ని తిరస్కరించే పక్షంలో తమ అలవాట్లు, అభిరుచులు తమ నడవడికను మార్చుకోవలసిన అవసరం లేదు. ఎందుకంటే పరలోకం లేకుంటే లెక్కతీసుకోవడమూలేదు. లెక్కతీసుకోవడం లేకుంటే శిక్షా లేదు.

ఈనాడు ముస్లిములు పరలోకాన్ని విశ్వసిస్తారు. కాని పాపాలుకూడా చేస్తున్నారు. నమాజ్ చేయడం లేదు. జకాత్ చెల్లించడం లేదు. అన్ని రకాల పాపాలు చేస్తున్నారు. ఇది పరలోకాన్ని విశ్వసించడం కాదు పైగా ఆఖిరత్‌ను తిరస్కరించడం అవుతుంది. లేక వీరు పరలోకాన్ని అర్థం చేసుకోలేదు.

اِنَّ لِلْمُتَّقِيْنَ
مَفَازًا ۝ حَدَآئِقَ وَاَعْنَابًا ۝ وَّكَوَاعِبَ اَتْرَابًا ۝ وَّكَاْسًا
دِهَاقًا ۝ لَا يَسْمَعُوْنَ فِيْهَا لَغْوًا وَّلَا كِذّٰبًا ۝ جَزَآءً مِّنْ رَّبِّكَ عَطَآءً
حِسَابًا ۝

అనువాదం : నిస్సందేహంగా అల్లాహ్‌కు భయపడి జీవితం గడిపేవారికి సాఫల్యం వుంది. 31) అనేక తోటలు మరియు ద్రాక్షతోట వున్నాయి. 32) ఇంకా సమవయస్సుగల యవ్వన వంతులయిన అప్సరసలు 33) మరియు మద్యంతో నిండిన పాత్రలు ఉంటాయి. 34) స్వర్గంలోని వారు అందులో ఎటువంటి వ్యర్థమయిన మాటనూ అసత్యాన్ని వినరు. 35) ఇదంతా మీ ప్రభువుతరపునుండి, వారి సత్కర్మల ప్రతిఫలం, ఇంకా బహుమతి కూడా లభిస్తుంది. 36)

వివరణ : పరలోకంలో అందరికీ సాఫల్యం లభించదు. భయభక్తులు గలవారు (ముత్తఖీలు) మాత్రమే సాఫల్యం పొందుతారు. అల్లాహ్‌కు భయపడేవారు, ఐదుపూటలా నమాజు చేసేవారు. పాపాలు చేయనివారు ముత్తఖీలు. ప్రతి మనిషీ తాను ముత్తఖీ అవునో కాదో చూసుకోవాలి. అతడు ఒక ముత్తఖీ అని అతడి హృదయం సాక్ష్యమిస్తే, సంతోషకరమయిన విషయం. లేని పక్షంలో అతడు మరణించిన తర్వాత నరకంలో పడవేయబడతానని, అక్కడ బాధాకరమైన, గుణపాఠం అయిన శిక్ష లభిస్తుందని భయపడాలి.

رَّبِّ السَّمٰوٰتِ وَالْاَرْضِ وَمَا بَيْنَهُمَا الرَّحْمٰنِ لَا يَمْلِكُوْنَ
مِنْهُ خِطَابًا ۝ يَوْمَ يَقُوْمُ الرُّوْحُ وَالْمَلٰٓئِكَةُ صَفًّا ۙ لَّا يَتَكَلَّمُوْنَ
اِلَّا مَنْ اَذِنَ لَهُ الرَّحْمٰنُ وَقَالَ صَوَابًا ۝ ذٰلِكَ الْيَوْمُ الْحَقُّ ۚ فَمَنْ
شَآءَ اتَّخَذَ اِلٰى رَبِّهٖ مَاٰبًا ۝ اِنَّآ اَنْذَرْنٰكُمْ عَذَابًا قَرِيْبًا ۙ يَّوْمَ يَنْظُرُ
الْمَرْءُ مَا قَدَّمَتْ يَدٰهُ وَيَقُوْلُ الْكٰفِرُ يٰلَيْتَنِيْ كُنْتُ تُرٰبًا ۝

అనువాదం : భూమి, ఆకాశాలలో ఇంకా వాటి మధ్య గల అన్ని వస్తువుల యజమాని, అపారకృపాశీలుడు అయిన అతడి (అల్లాహ్)తో మాట్లాడే ధైర్యం ఎవ్వరికీ వుండదు. 37) జిబ్రియీల్, మరియు ఇతర దూతలు (బానిసల్లాగా) బారులు తీరి నిలబడిన రోజున ఎవ్వరూ పన్నెత్తి పలుకలేరు. కాని 'కరుణామయుడు' (అల్లాహ్) అనుమతించినవారు. అదీ సత్యాన్ని పలికిన వారు తప్ప 38) ఆరోజు రావడం తథ్యం. కనుక కోరిన వారు తమ ప్రభువు వరకు చేరే మార్గాన్ని అవలంబించాలి. 39) నిస్సందేహంగా మేము అతి త్వరలో రానున్న ఆ శిక్ష గురించి మీ అందర్నీ హెచ్చరించాము. ఆ రోజు ప్రతి మనిషీ తాను ముందుగా పంపిన తన కర్మలను చూస్తాడు. తిరస్కారి, "అయ్యో! నేను మట్టినయినా (తిరిగి బ్రతికింపబడకపోతే) బాగుండేదే", అని అంటాడు. 40)

# సూరయె నాజిఆత్

## సూరయె నాజిఆత్ మక్కాలో అవతరించబడింది.

## ఇందులో నలభయి ఆయతులు, రెండు రుకూలు వున్నాయి.

తిరస్కారులు, బహుదైవారాధకులు ఇహలోక జీవితానికి ప్రాధాన్యత యిస్తారు. పరలోక జీవితాన్ని తిరస్కరిస్తారు. దానికి ఎటువంటి ప్రాముఖ్యతను ఇవ్వరు.

దైవ ప్రవక్త (సల్లం) సెలవిచ్చారు. "పరలోకానికి గొప్ప ప్రాముఖ్యత వుంది" దాన్ని ఒక ఉదాహరణతో వివరించారు. పరలోకం ఒక సముద్రం అయితే ప్రపంచం దాని ముందు ఒక నీటి బొట్టు. (ముస్లిం, తిర్మిజీ) దైవప్రవక్త (సల్లం) సెలవిచ్చారు. "అల్లాహ్ సాక్షిగా", సముద్రంలో వ్రేలు ముంచి తీసినపుడు దాని వెంట ఎంతనీరు వస్తుందో పరలోకం

ముందు ఇహం ప్రాధాన్యత కుడా అంతే.

అనంతకరుణామయుడు అపార కృపాశీలుడు అయిన అల్లాహ్ పేరుతో.

(٧٩) سُوْرَةُ النّٰزِعٰتِ مَكِّيَّةٌ (٨١)

بِسْمِ اللّٰهِ الرَّحْمٰنِ الرَّحِيْمِ

وَالنّٰزِعٰتِ غَرْقًا ۙ وَّالنّٰشِطٰتِ نَشْطًا ۙ وَّالسّٰبِحٰتِ
سَبْحًا ۙ فَالسّٰبِقٰتِ سَبْقًا ۙ فَالْمُدَبِّرٰتِ اَمْرًا ۘ يَوْمَ
تَرْجُفُ الرَّاجِفَةُ ۙ تَتْبَعُهَا الرَّادِفَةُ ؕ قُلُوْبٌ
يَّوْمَئِذٍ وَّاجِفَةٌ ۙ اَبْصَارُهَا خَاشِعَةٌ ۘ يَقُوْلُوْنَ
ءَاِنَّا لَمَرْدُوْدُوْنَ فِى الْحَافِرَةِ ؕ ءَاِذَا كُنَّا عِظَامًا نَّخِرَةً ؕ
قَالُوْا تِلْكَ اِذًا كَرَّةٌ خَاسِرَةٌ ۘ فَاِنَّمَا هِىَ زَجْرَةٌ وَّاحِدَةٌ ۙ
فَاِذَا هُمْ بِالسَّاهِرَةِ ؕ

**అనువాదం** : (తిరస్కారుల శరీరంలో) మునకవేసి, ఆత్మను కఠినంగా వెలికితీసే దూతల సాక్షి! 1) విశ్వాసి ఆత్మను మృదువుగా తీసే ఆ దూతల సాక్షి! 2) భూమ్యాకాశాలలో తేలియాడుతూ వుండే ఆ దూతల సాక్షి! 3) ఇంకా ఆజ్ఞాపాలనలో ముందంజ వేసే ఆ దూతల సాక్షి! 4) ఇంకా తమ ప్రభువు ఆజ్ఞతో అన్ని వ్యవహారాలను ఆచరణలో పెట్టే ఆ దూతల సాక్షి! 5) సృష్టి యావత్తూ వణకిపోయే ఆరోజు గురించి భయపడండి. 6) దానితర్వాత మరో కంపన వస్తుంది. 7) ఎన్ని హృదయాలు ఆరోజున కంపిస్తూ ఉంటాయో 8) వారి చూపులు వాలిపోయి వుంటాయి 9) (బ్రతికింపబడి) "నిజంగానే మొదటి స్థితికి త్రిప్పిపంపబడతామా" అని తిరస్కారులు అంటారు. 10) మేము కుళ్ళి కృశించిన ఎముకలు అయిపోయినప్పుడు. 11) ఈ తిరిగి రావడం అయితే గొప్ప నష్టదాయకం అవుతుంది. 12) నిశ్చయంగా అది ఒక గద్దింపు 13) ఒక్కసారిగా అందరూ హషర్ మైదానంలో గుమి గూడతారు. 14)

వివరణ : అంతిమ దినాన్ని ఏర్పాటు చేయడం అల్లాహ్‌కు ఎంతమాత్రం కష్టం కాదు. అల్లాహ్ ఆజ్ఞతో గాలి మబ్బులు చలించి వరదలు తుఫానులు పుట్టించినట్లే అల్లాహ్ ఆజ్ఞతో ఇస్రాఫీల్ శంఖం వూదగానే ఖియామత్ ఏర్పడుతుంది.

శంఖం మూడుసార్లు వూదబడుతుంది. మొదటిసారి శంఖం వూదగానే అందరూ స్పృహతప్పిపోతారు. రెండవసారి వూదినప్పుడు అందరూ మరణిస్తారు. మూడవసారి వూదినప్పుడు అందరూ సజీవులయి హషర్ మైదానంలో లెక్కలు ఇవ్వడానికి తరలి వస్తారు.

هَلْ اَتٰىكَ حَدِيْثُ مُوْسٰى ۘ
اِذْ نَادٰىهُ رَبُّهٗ بِالْوَادِ الْمُقَدَّسِ طُوًى ۚ اِذْهَبْ اِلٰى
فِرْعَوْنَ اِنَّهٗ طَغٰى ۖ فَقُلْ هَلْ لَّكَ اِلٰٓى اَنْ تَزَكّٰى ۙ وَ
اَهْدِيَكَ اِلٰى رَبِّكَ فَتَخْشٰى ۚ فَاَرٰىهُ الْاٰيَةَ الْكُبْرٰى ۖ
فَكَذَّبَ وَعَصٰى ۖ ثُمَّ اَدْبَرَ يَسْعٰى ۖ فَحَشَرَ فَنَادٰى ۖ
فَقَالَ اَنَا رَبُّكُمُ الْاَعْلٰى ۖ فَاَخَذَهُ اللّٰهُ نَكَالَ الْاٰخِرَةِ
وَالْاُوْلٰى ؕ اِنَّ فِىْ ذٰلِكَ لَعِبْرَةً لِّمَنْ يَّخْشٰى ؕ

**అనువాదం** : హజ్రత్ మూసా వృత్తాంతానికి సంబంధించిన వార్త మీకు అందినదా? 15) అతడి ప్రభువు అతన్ని తూర్‌కొండపైకి పిలిచినపుడు 16) ఫిరౌన్ వద్దకు వెళ్ళు. వాడు తలబిరుసువాడయి పోయాడు. 17) కుఫ్ర్ షిర్క్‌ల నుండి విముక్తుడు కాగోరుతున్నాడా? అని అడుగు 18) నీవు నీ ప్రభువుకు భయపడసాగేలా నీ ప్రభువు వైపుకు నీకు దారిచూపనా? 19) తర్వాత మూసా అతడికి అతి పెద్ద అద్భుతాన్ని చూపాడు. 20) అయితే వాడు తిరస్కరించాడు. అవిధేయత చూపాడు 21) వెన్ను చూపి వెళ్ళిపోయాడు. (కల్లోలం వ్యాప్తిచేసే) ప్రయత్నం చేయసాగాడు. 22) తర్వాత అతడు ప్రజలను ప్రోగుచేసి పిలిచాడు 23) నేనే మీకు అందరికన్నా పెద్ద దేవుడ్ని అన్నాడు. 24) ఇక అల్లాహ్ అతడ్ని ఇహపరాలలో శిక్షకు పట్టుకున్నాడు. 25) నిస్సందేహంగా అల్లాహ్‌కు భయపడే వానికి ఈ సంఘటనలో గుణపాఠం లభిస్తుంది. 26)

వివరణ : హ(జత్ మూసా మరియు ఫిరౌన్‌ల ముక్తసరి వృత్తాంతాన్ని వివరించి, ప్రవక్తకు ధిక్కరించినందుకు, అతడి ధృవీకరణను వ్యతిరేకించినందుకు, కపటోపాయాలతో అతడ్ని ఓడించ(ప్రయత్నించినందుకు ఫిరౌన్ పర్యవసానం అనుభవించాడని ప్రజల్ని హెచ్చరించడం జరిగింది. ఇతరులకు ఇందులో గొప్ప గుణపాఠం వుంది.

ءَاَنْتُمْ اَشَدُّ خَلْقًا اَمِ السَّمَآءُ ۚ بَنٰىهَا ۝ رَفَعَ سَمْكَهَا
فَسَوّٰىهَا ۝ وَاَغْطَشَ لَيْلَهَا وَاَخْرَجَ ضُحٰىهَا ۝ وَالْاَرْضَ بَعْدَ
ذٰلِكَ دَحٰىهَا ۝ اَخْرَجَ مِنْهَا مَآءَهَا وَمَرْعٰىهَا ۝ وَالْجِبَالَ
اَرْسٰىهَا ۝ مَتَاعًا لَّكُمْ وَلِاَنْعَامِكُمْ ۝ فَاِذَا جَآءَتِ الطَّآمَّةُ
الْكُبْرٰى ۝ يَوْمَ يَتَذَكَّرُ الْاِنْسَانُ مَا سَعٰى ۝ وَبُرِّزَتِ الْجَحِيْمُ
لِمَنْ يَّرٰى ۝ فَاَمَّا مَنْ طَغٰى ۝ وَاٰثَرَ الْحَيٰوةَ الدُّنْيَا ۝ فَاِنَّ
الْجَحِيْمَ هِيَ الْمَاْوٰى ۝ وَاَمَّا مَنْ خَافَ مَقَامَ رَبِّهٖ وَنَهَى
النَّفْسَ عَنِ الْهَوٰى ۝ فَاِنَّ الْجَنَّةَ هِيَ الْمَاْوٰى ۝ يَسْـَٔلُوْنَكَ
عَنِ السَّاعَةِ اَيَّانَ مُرْسٰىهَا ۝ فِيْمَ اَنْتَ مِنْ ذِكْرٰىهَا ۝
اِلٰى رَبِّكَ مُنْتَهٰىهَا ۝ اِنَّمَآ اَنْتَ مُنْذِرُ مَنْ يَّخْشٰىهَا ۝
كَاَنَّهُمْ يَوْمَ يَرَوْنَهَا لَمْ يَلْبَثُوْٓا اِلَّا عَشِيَّةً اَوْ ضُحٰىهَا ۝

అనువాదం : మిమ్మల్ని పుట్టించడం కష్టమైన కార్యమా లేక ఆకాశాన్నా? దాన్ని అల్లాహ్ సృష్టించాడు 27) దాని కప్పును పైకి ఎత్తుగా చేశాడు. ఇంకా దాన్ని అన్ని విధాలుగా చక్కబర్చాడు. 28) దాని రాత్రిని చీకటిగా చేశాడు. దాని పగలును తీశాడు 29) ఆ తర్వాత భూమిని పరిచాడు 30) దాని నుండి నీరు, మేత పుట్టించాడు 31) పర్వతాలను దానిపై (గుంజలుగా) పాతాడు 32) ఇవన్నీ మీకు మీ పశువులకు మేలయినవి 33) అన్నింటికన్నా పెద్ద ఉపద్రవం (ఖియామత్) వచ్చి పడినప్పుడు 34) ఆరోజున మనిషి (ప్రపంచంలో) తన కర్మలను గుర్తుచేసుకుంటాడు. 35) మరియు నరకం ప్రేక్షకుల ఎదుట హాజరు పర్చబడుతుంది. 36) అప్పుడు తలబిరుసుతో ధిక్కరించిన వాడు 37) ప్రాపంచిక జీవితమే ముఖ్యమని తలచిన వాడి 38) నివాసం నరకం అవుతుంది. 39) తన ప్రభువు ఎదుట నిలబడేందుకు భయపడేవాడు. తన మనస్సును కోర్కెలనుండి నిగ్రహించుకునేవాడు 40) అయితే అతని నివాసం స్వర్గం అవుతుంది. 41) ఓ ప్రవక్తా! ఖియామత్ గురించి, అది ఎప్పుడు వస్తుంది అని ప్రజలు అడుగుతారు. 42) దాని సమయం గురించి తెలియచేయడం నీ పని కాదు 43) దాని గురించి నీ ప్రభువుకు మాత్రమే తెలుసు 44) ఖియామత్ గురించి భయపడే ప్రతి ఒక్కడినీ హెచ్చరించడమే నీ పని 45) వారు దీనిని చూసుకున్నప్పుడు, ప్రపంచంలో కేవలం ఒక సాయంత్రమో, ఒక ఉదయమో (అంటే కొద్దిసేపు) ఉన్నామని భావిస్తారు. 46)

వివరణ : ప్రళయదినం (ఖియామత్) సంభవించినప్పుడు ఎవరైతే ప్రపంచంలో దైవాన్ని ధిక్కరించారు. ప్రాపంచిక సుఖాలను లక్ష్యంగా చేసుకున్నారు. ఇంకా ఎవరయితే తన ప్రభువు ఎదుట నిలబడవలసి వుందని భయపడ్డారు. ఇంకా మనోకాంక్షలను త్యజించారు అన్న ప్రాతిపదికన మానవుడి శాశ్వత జీవితాన్ని గురించి తీర్పు జరుగుతుంది.

# సూరయె అబస్

సూరయె అబస్ మక్కాలో అవతరించబడింది. ఇందులో నలభయిరెండు ఆయతులు ఒక రుకూ ఉన్నాయి.

ఈ సూరా అవతరణా కాలంలో, ఒకసారి దైవ ప్రవక్త (సల్లం) ఖురైష్ సర్దారులకు ధర్మబోధ చేస్తూ ఉన్నారు. అంతలోనే అక్కడకు అబ్దుల్లా బిన్ ఉమ్మె మక్తూమ్ (రజి) అనే అంధుడైన సహాబీ అక్కడకు వచ్చారు. ఆయన "దైవప్రవక్తా! అల్లాహ్ మీకు నేర్పిన దానినుండి నాకూ నేర్పండి" అన్నారు. దైవ ప్రవక్త (సల్లం)కు అటువంటి సందర్భంలో ఒక అంధుడయిన

వ్యక్తి అక్కడకు రావడం, అసహనానికి కారణమయింది. ఆయన (సల్లం) అతడ్ని పట్టించుకోలేదు. ఆ సందర్భంలో ఈ ఆయతులు అవతరించబడ్డాయి. (సునన్ తిర్మిజీ, తఫ్సీర్ సూరయె అబస్)

సత్య వచనాన్ని వినడం, అర్థంచేసుకోగోరిన వానికి హితబోధ లభిస్తుంది. సత్య వచనం వినడానికి, అర్థం చేసుకోడానికి సిద్ధపడని వ్యక్తికి హితబోధ లభించదు. అంధుడు అయిన అబ్దుల్లా బిన్ ఉమ్మె మక్తూమ్ సాధారణ వ్యక్తి, అంధుడు, కాని ఆయన హృదయంలో దైవభతి ఉంది. సత్యంపట్ల కాంక్షవుంది. సత్యాన్ని తెలుసుకుని, దాని ప్రకారం ఆచరించాలన్న కోరిక వుంది. కనుక అల్లాహ్, దైవప్రవక్త (సల్లం)తో, నీవు ఆ పేదవాడు, అంధుడు అయిన వ్యక్తి వైపు సావధానుడవుకమ్ము అని. నీ ప్రచారం, హితబోధ వల్ల ఆ వ్యక్తికి తప్పక లాభం చేకూరుతుంది. ఎందుకంటే అతడు సత్యాన్ని అంగీకరించగోరుతున్నాడు. ఇంకా పెద్ద పెద్ద అమీర్లు, సర్దార్లకోసం సమయాన్ని వెచ్చించినందువల్ల ప్రయోజనం ఏమీలేదు. ఎందుకంటే వారు సత్యాన్ని అంగీకరించగోరటం లేదు.

(٨٠) سُورَةُ عَبَسَ مَكِّيَّةٌ (٢٤)

بِسْمِ اللَّهِ الرَّحْمَٰنِ الرَّحِيمِ

عَبَسَ وَتَوَلَّىٰ ۝ أَن جَاءَهُ الْأَعْمَىٰ ۝ وَمَا يُدْرِيكَ لَعَلَّهُ
يَزَّكَّىٰ ۝ أَوْ يَذَّكَّرُ فَتَنفَعَهُ الذِّكْرَىٰ ۝ أَمَّا مَنِ اسْتَغْنَىٰ ۝
فَأَنتَ لَهُ تَصَدَّىٰ ۝ وَمَا عَلَيْكَ أَلَّا يَزَّكَّىٰ ۝ وَأَمَّا مَن جَاءَكَ
يَسْعَىٰ ۝ وَهُوَ يَخْشَىٰ ۝ فَأَنتَ عَنْهُ تَلَهَّىٰ ۝ كَلَّا إِنَّهَا
تَذْكِرَةٌ ۝ فَمَن شَاءَ ذَكَرَهُ ۝ فِي صُحُفٍ مُّكَرَّمَةٍ ۝ مَّرْفُوعَةٍ
مُّطَهَّرَةٍ ۝ بِأَيْدِي سَفَرَةٍ ۝ كِرَامٍ بَرَرَةٍ ۝ قُتِلَ الْإِنسَانُ
مَا أَكْفَرَهُ ۝ مِنْ أَيِّ شَيْءٍ خَلَقَهُ ۝ مِن نُّطْفَةٍ
خَلَقَهُ فَقَدَّرَهُ ۝ ثُمَّ السَّبِيلَ يَسَّرَهُ ۝ ثُمَّ أَمَاتَهُ فَأَقْبَرَهُ ۝
ثُمَّ إِذَا شَاءَ أَنشَرَهُ ۝ كَلَّا لَمَّا يَقْضِ مَا أَمَرَهُ ۝ فَلْيَنظُرِ
الْإِنسَانُ إِلَىٰ طَعَامِهِ ۝ أَنَّا صَبَبْنَا الْمَاءَ صَبًّا ۝ ثُمَّ شَقَقْنَا
الْأَرْضَ شَقًّا ۝ فَأَنبَتْنَا فِيهَا حَبًّا ۝ وَعِنَبًا وَقَضْبًا ۝

**అనువాదం :** ముహమ్మద్ అసహనం చెందారు. మొగం త్రిప్పుకున్నారు. 1) ఆయన వద్దకు ఒక అంధుడు వచ్చాడని 2) బహుశా అతడు (అంధుడు) తనను సంస్కరించుకుంటాడేమో, నీకేమి తెలుసు 3) లేక హితబోధను వింటే, ఆ హితబోధ అతనికి ప్రయోజనం చేకూరుస్తుందేమో 4) ఇంకా అశ్రద్ధతో వ్యవహరించే వ్యక్తి (సర్దారు) 5) నీవు అతడి వెంట పడ్డావు. 6) వాస్తవానికి నీపై ఎటువంటి బాధ్యత లేదు. 7) అతడు తనను సంస్కరించుకొనకపోతే 8) నీదగ్గరకు ఆసక్తిగా వచ్చే వ్యక్తి 9) పట్ల నీవు అశ్రద్ధ చూపుతున్నావు 10) చూడు! ఈ ఖుర్ఆన్ ఒక హితబోధ 11) కోరిన వారు దీన్ని స్వీకరించవచ్చు 12) ఖుర్ఆన్ ఎటువంటి పుణ్యవంతమయిన పవిత్రమయిన సహీఫాలలో ఉంచబడిందంటే 13) అవి ఉన్నత స్థాయికి చెందినవి 14) వ్రాసేవారి చేత 15) గౌరవనీయులు పుణ్యశీలురు అయినవారు 16) ఈ మనిషి పాడుగాను, ఎంతటి కృతఘ్నుడు17) అతడ్ని అల్లాహ్ ఏ వస్తువుతో సృష్టించాడు? 18) ఒక నీటి బిందువుతో అతడ్ని పుట్టించాడు. ఇంకా అతడి కోసం సక్రమయిన విధానం ఏర్పరచాడు. 19) ఇంకా అతడి కోసం మార్గాన్ని సులభం చేశాడు. 20) తిరిగి అతడికి మరణాన్ని ఇచ్చాడు. గోరీలోకి చేర్చాడు. 21) ఇంకా తాను కోరినప్పుడు తిరిగి లేపి నిలబెడతాడు. 22) ఎంతమాత్రం కాదు! దైవం అతడికి ఇచ్చిన ఆదేశం ప్రకారం అతడు ఆచరించలేదు. 23) ఇక మనిషి కాస్త తన ఆహారం పై దృష్టి సారించాలి. 24) మేము బాగా నీరు కురిపించాము. 25) తర్వాత మేము భూమిని బాగా చీల్చాము. 26) ఇంకా అందులో పంటలు పండించాము. 27)

وَّزَيْتُوْنًا وَّنَخْلًا ﴿٢٩﴾ وَّحَدَآئِقَ غُلْبًا ﴿٣٠﴾ وَّفَاكِهَةً وَّاَبًّا ﴿٣١﴾
مَّتَاعًا لَّكُمْ وَلِاَنْعَامِكُمْ ﴿٣٢﴾ فَاِذَا جَآءَتِ الصَّآخَّةُ ﴿٣٣﴾
يَوْمَ يَفِرُّ الْمَرْءُ مِنْ اَخِيْهِ ﴿٣٤﴾ وَاُمِّهٖ وَاَبِيْهِ ﴿٣٥﴾ وَصَاحِبَتِهٖ
وَبَنِيْهِ ﴿٣٦﴾ لِكُلِّ امْرِئٍ مِّنْهُمْ يَوْمَئِذٍ شَاْنٌ يُّغْنِيْهِ ﴿٣٧﴾
وُجُوْهٌ يَّوْمَئِذٍ مُّسْفِرَةٌ ﴿٣٨﴾ ضَاحِكَةٌ مُّسْتَبْشِرَةٌ ﴿٣٩﴾
وَوُجُوْهٌ يَّوْمَئِذٍ عَلَيْهَا غَبَرَةٌ ﴿٤٠﴾ تَرْهَقُهَا قَتَرَةٌ ﴿٤١﴾
اُولٰٓئِكَ هُمُ الْكَفَرَةُ الْفَجَرَةُ ﴿٤٢﴾

(ద్రాక్ష, కూరగాయలు, 28) జైతూన్ (అత్తి) ఖర్జూరం 29) దట్టమయిన తోటలు 30) పండ్లూ, మేత 31) ఇవన్నీ మీకు మీ పాడి పశువులనే ప్రయోజనం కోసం 32) ఇక చెవులను బద్దలు చేసే శబ్దం విన వచ్చినప్పుడు (శంఖం పూదబడుతుంది) 33) ఆ రోజున మనిషి తన సోదరుని నుండి 34) ఇంకా తన తల్లిదండ్రుల నుండి 35) మరియు తన భార్యా పిల్లల నుండి పారిపోతాడు 36) ఆరోజు ప్రతి ఒక్కరికీ ఎవ్వరి తిప్పలు వారికి ఉంటాయి. 37) ఆరోజు ఎన్ని ముఖాలు ప్రకాశిస్తాయో 38) సంతోషం, సంతృప్తితో 39) ఇంకా ఎన్ని వదనాలు ఆరోజు దుమ్ము కొట్టుకుని వుంటాయో 40) ఇంకా (ముఖాలు) మాడిపోయి వుంటాయి. 41) ఇటువంటి వారే తిరస్కారులు, భ్రష్టులు హద్దు మీరిన వారు. 42)

**వివరణ :** అల్లాహ్ సెలవిస్తున్నాడు. అంతిమ దినంనాడు శంఖనాదం ఎంత కఠోరంగా వుంటుందంటే ప్రజల చెవులు చెవిటివి అయిపోతుంటాయి. భయ విహ్వలతతో ప్రతి మనిషీ ఎంత కంగారు పడతాడు, ప్రతి వ్యక్తీ తన విముక్తి గురించి ఎంతగా ఆలోచనలో పడిపోతాడు అంటే తన సమీప బంధువుల్ని కూడా హష్ర్ మైదానంలో చూసి వారు తమను సహాయం కోరతారేమో, లేక తన ఇబ్బందిని మరింత పెంచుతారేమోనని వారికి దూరంగా పరుగు తీస్తాడు.

దైవ ప్రవక్త (సల్లం) ఇలా సెలవిచ్చారని హజ్రత్ ఇబ్నె అబ్బాస్ (రజి) ఉల్లేఖించారు "ఖియామత్ రోజు మీరు చెప్పులు లేని కాళ్ళతో, నగ్న శరీరాలతో సమీకరించబడతారు''. హజ్రత్ ఆయిషా(రజి) అడిగారు. "మాలో ప్రతి ఒక్కరూ ఇతరుల సతర్ (కప్పివుంచవలసిన శరీర భాగాలు) చూస్తారా?'' ఆయన(సల్లం) జవాబిచ్చారు. "లేదు ఎందుకంటే ఆరోజు ప్రతి మనిషి ఎంతగా చింతాక్రాంతుడయి వుంటాడు అంటే అతడికి ఇతరుల వంక చూసే అవకాశమే వుండదు (తిర్మిజీ).

ఆ రోజున ప్రజలు రెండు భాగాలుగా విభజించబడతారు. పుణ్యశీలురయిన వారు, సర్వప్రభువుచే స్వర్గానికి అర్హులుగా ప్రకటించబడ్డ వారి ముఖాలు సంతోషంతో వెలిగి పోతూ ఉంటాయి. పరమ ప్రభువు చేత నరకం ప్రసాదించబడిన వారు, దురదృష్ట వంతులు అయినవారి ముఖాలు విచారం, నిరాశల కారణంగా కళతప్పి, నల్లబడి వుంటాయి. తిరస్కారం, ధిక్కారం, హద్దుమీరినతనంతో జీవితం గడిపిన వారికి పశ్చాత్తాపం చెందకుండా అదే స్థితిలో చావు వారిని కబళించిన వారికి ఈ దుర్దశ పడుతుంది.

# సూరతుల్ తక్వీర్

సూరతుల్ తక్వీర్ మక్కాలో అవతరించబడింది.
ఇందులో 29 ఆయతులు, ఒక రుకూ వున్నాయి.

దైవ ప్రవక్త (సల్లం) సెలవిచ్చారు : "ఖియామత్ దినాన్ని కళ్ళారా చూడగోరిన వ్యక్తి, సూరతుల్ తక్వీర్, సూర ఇన్‌ఫితార్ మరియు సూర ఇన్ షిఖాఖ్ పఠించాలి'' (తఫ్సీర్ ఇబ్నె కసీర్, అహ్మద్, తిర్మిజీ).

ఈ సూరాలో ఖియామత్ దృశ్యాన్ని వర్ణించడం జరిగింది. దాని తర్వాత అప్పుడు ప్రతి మనిషికీ తాను ఏమి తీసుకువచ్చాడో స్వయంగా తెలిసి పోతుంది. తన వెంట సత్కర్మలు తెచ్చుకుంటే అతని కోసం స్వర్గం వుంది. దుష్కర్మలు గవక తెచ్చుకుంటే నరకం అతడి కోసం వుందని తెలియచేసి ఆలోచించుకునే అవకాశం అతడికే ఇవ్వడింది. సజీవంగా పూడ్చిపెట్టబడిన బాలికను, ఏనేరంపై నీవు చంపబడ్డావు అని అడగబడినప్పుడు. ఈ ముక్తసరి ఆయతులో రెండు పెద్ద వ్యాసాలు వివరించబడ్డాయి. ఒకటి, అరేబియా వారికి, అజ్ఞానం వారిని నైతిక పతనం అంచు వరకూ చేర్చిందని వారు తమ సంతానాన్ని సజీవంగా పూడ్చిపెడుతున్నారని పై అనాగరిక ధోరణిని, అజ్ఞాన పోకడని మంచి పనిగా భావిస్తూ దానినే

అనుసరిస్తున్నారని ముహమ్మద్ (సల్లం) ప్రజలను సంస్కరిస్తున్న కార్యక్రమాన్ని అంగీకరించడం లేదన్న భావన వారిలో కలిగించబడింది.

హజ్రత్ ఉమర్ (రజి) అన్నారు. "అజ్ఞాన కాలాన్ని గుర్తు చేసుకుంటే ఏడుపు వస్తుంది. ఎందుకంటే కన్నతండ్రి అమాయికురాలయిన చిన్నారి కుమార్తెను ఏదో వంకతో ఇంటికి దూరంగా నిర్మానుష్య ప్రదేశానికి తీసుకు వెళ్ళాడు. అక్కడ గొయ్యిత్రవ్వ సాగాడు. త్రవ్వుతున్నప్పుడు గోతిలోని మట్టి తండ్రి బట్టలకు ముఖానికి అంటిన మట్టిని ఆ అమాయిక బాలిక తుడుస్తూపోతుంది. ఆ పిల్ల గొయ్యి ప్రక్కనే నిలబడింది. తండ్రి ఆ గోతిని ఎందుకు త్రవ్వుతున్నాడో ఆ అమాయకురాలికి తెలియదు. త్రవ్విన తరువాత బలవంతంగా ఆ పిల్లను ఎత్తి గోతిలోకి నెట్టి పై నుండి మట్టి వేయనారంభిస్తాడు. ఆ అమ్మాయి ఏడుస్తూ దీనంగా తనను చంపవద్దని వేడుకుంటుంది. నాన్నా నన్ను చంపవద్దు. నాన్నా నన్ను రక్షించు నాన్నా నేనేం నేరం చేశాను అంటూ విలపిస్తుంది. నిర్దయుడైన తండ్రి కూతురి గోడు వినిపించుకోడు. చిన్నారి బాలిక ఏడుపును. బాధను చూస్తూనే సజీవంగా పూడ్చివేస్తాడు. ఈ సంఘటనలో పరలోకం తప్పక సంభవిస్తుందనడానికి రుజువు వుంది. సజీవంగా పూడ్చిపెట్టబడిన బాలికకు ఎక్కడ్నించయినా న్యాయం లభించాలి కదా ఇంకా దౌర్జన్యం చేసిన దుష్టులకు శిక్ష లభించడానికి, నిరపరాధులు, అమాయకులు, బలహీనులకు న్యాయం లభించేందుకు ఏదన్నా సమయం రావాలి. మరి దుష్టులకు శిక్ష లభించాలి. బలహీనులకు న్యాయం లభించాల్సిందే.

సజీవంగా పుడ్చిపెట్టబడిన బాలిక ఫిర్యాదును ఈ ప్రపంచంలో వినేవాడు ఎవరూ లేకపోయారు. తండ్రికి ఆ పనిచేయడంలో సిగ్గువేయడంగానీ, కుటుంబంలో అందుకు ఆక్షేపించేవారు గానీ జరగలేదు. అమాయకురాలయిన పిల్ల ప్రాణం ఎందుకు తీశావని సమాజంలో ప్రశ్నించే వారే లేరు. ఇటువంటి పరిస్థితులలో పరలోకమే చివరి ఆశ. అక్కడ అల్లాహ్ తప్పక న్యాయం చేస్తాడు. ఆ దుష్టున్ని అమాయకురాలు, నిరపరాధి అయిన ఆ బాలిక ప్రాణం ఎందుకు తీశావని గద్దిస్తాడు. దుష్టుల్ని పట్టుకుంటాడు. కఠినాతి కఠినమైన శిక్ష విధిస్తాడు.

ఈ ప్రపంచంలో కోట్లాది మంది పై దౌర్జన్యం జరిగింది. ఈ లోకంలో వారికి న్యాయమూ లభించలేదు. కారణమేమంటే దుష్టుడే పాలకుడయ్యాడు గనుక దుష్టుడి నుండి న్యాయం ఎలా ఆశించగలం?

కనుక కోట్లాది మందికి ఈ లోకంలో న్యాయం లభించలేదు. వారికి పరలోకమే న్యాయం లభించగల స్థానం అని ఆశించవచ్చు. కాబట్టి పరలోకం తప్పక రావాలని, మంచి వారికి మంచి ప్రతిఫలం, దుష్టులకు కఠినాతి కఠిన శిక్ష లభించాలని మానవత కోరుతోంది.

అనంత కరుణామయుడు అపార కృపాశీలుడయిన అల్లాహ్ పేరుతో.

سُورَةُ التَّكْوِيرِ مَكِّيَّةٌ (٨١)

بِسْمِ اللَّهِ الرَّحْمَٰنِ الرَّحِيمِ

إِذَا الشَّمْسُ كُوِّرَتْ ۝ وَإِذَا النُّجُومُ انكَدَرَتْ ۝ وَإِذَا الْجِبَالُ سُيِّرَتْ ۝ وَإِذَا الْعِشَارُ عُطِّلَتْ ۝ وَإِذَا الْوُحُوشُ حُشِرَتْ ۝ وَإِذَا الْبِحَارُ سُجِّرَتْ ۝ وَإِذَا النُّفُوسُ زُوِّجَتْ ۝ وَإِذَا الْمَوْءُودَةُ سُئِلَتْ ۝ بِأَيِّ ذَنبٍ قُتِلَتْ ۝ وَإِذَا الصُّحُفُ نُشِرَتْ ۝

**అనువాదం** : సూర్యుడు చుట్టివేయబడినప్పుడు 1) ఇంకా నక్షత్రాలు కాంతిహీనం అయినప్పుడు 2) మరియు పర్వతాలు నడిపించ బడినప్పుడు 3) ఇంకా పదిమాసాల ఈన మోసిన ఆడ ఒంటెలు వాటి మానాన వదిలి వేయబడినప్పుడు 4) ఇంకా క్రూర జంతువులు ఒక చోటకు చేర్చబడినప్పుఉడు 5) ఇంకా సముద్రాలు, నదులు అగ్ని గుండాలుగా అయినప్పుడు 6) ఇంకా ఆత్మలు శరీరాలలోని ప్రవేశపెట్ట బడినప్పుడు 7) ఇంకా సజీవంగా పూడ్చిపెట్టబడిన బాలికను ప్రశ్నించడం జరిగినప్పుడు 8) ఆమె ఏ నేరానికి చంపబడిందోనని 9) ఇంకా కర్మల పత్రాలు తెరువ బడినప్పుడు 10) ఇంకా ఆకాశపు తెర తొలగించ

وَاِذَا السَّمَآءُ كُشِطَتْ ۝ وَاِذَا الْجَحِيْمُ سُعِّرَتْ ۝
وَاِذَا الْجَنَّةُ اُزْلِفَتْ ۝ عَلِمَتْ نَفْسٌ مَّآ اَحْضَرَتْ ۝ فَلَآ
اُقْسِمُ بِالْخُنَّسِ ۝ الْجَوَارِ الْكُنَّسِ ۝ وَالَّيْلِ اِذَا عَسْعَسَ ۝
وَالصُّبْحِ اِذَا تَنَفَّسَ ۝ اِنَّهٗ لَقَوْلُ رَسُوْلٍ كَرِيْمٍ ۝ ذِىْ
قُوَّةٍ عِنْدَ ذِى الْعَرْشِ مَكِيْنٍ ۝ مُّطَاعٍ ثَمَّ اَمِيْنٍ ۝

బడినప్పుడు 11) ఇంకా నరకాగ్ని ప్రజ్వరిల్ల జేయబడినప్పుడు 12) ఇంకా స్వర్గం దగ్గరగా తీసుకు రాబడినప్పుడు 13) అప్పుడు ప్రతి వ్యక్తికీ తాను ఎటువంటి కర్మలను తీసుకువచ్చాడో తెలిసిపోతుంది. (సత్కర్మ లేక దుష్కర్మ) 14) మాకు, వెనక్కి జరిగే నక్షత్రాలు సాక్షి! 15) చలించేవీ మాయమయిపోయేవి 16) రాత్రి సాక్షి! అది గతించినప్పుడు 17) పగలు సాక్షి! అది ప్రకాశవంతమయినప్పుడు 18) నిశ్చయంగా ఈ ఖుర్‌ఆన్ ఉన్నత స్థానపు దూత యొక్క సందేశం 19) ఆదూత అపార శక్తిశాలి మరియు పీఠం కలవాని వద్ద గౌరవనీయుడు 20) ఇంకా అతడు దూతలందరికీ నాయకుడు, విశ్వసనీయుడు అయిన హజ్రత్ జిబ్రియీల్ 21)

వివరణ : అజ్ఞాన కాలంలో వారు ఎలాంటి జీవితం గడిపారంటే అమాయకురాలు, నిర్దోషి అయిన బాలికను సజీవంగా పూడ్చిపెట్టేవారు. దీనిని బట్టి ఆ రోజులలో బాధితులు, బలహీనులు మరియు పేదలపై ఇంకా ఎంత జులుం జరిగేదో అంచనా వేయగలరు. కీ.శే. అల్లామా హాలీ దానిని ఇలా వర్ణించారు.

ఖబీలే ఖబీలేకా బుత్ ఏక్ జుదాథా, కిసీకా హుబల్‌థా కిసీకా సఫాథా
యె ఉజ్జా యెవో నాల పర్ ఫిదా థా, ఇసీ తరహ్ ఘర్‌ఘర్ నయాఏక్ ఖుదాథా
నిహా అబరె జుల్మత్ మెథా మెహరె అన్వర్, అంధేరా థా ఫారాన్ కీ చోటియో పర్
చలన్ ఉన్కే జిత్నే థే సబ్ వహీషాన, హర్ఏక్ లూట్ ఔర్ మార్‌మె థాయగాన
ఫసాదోమె కట్‌తాథా ఉన్కా జమానా, నథాకోయీ ఖానూన్‌కా తాజియాన
వొథే ఖతల్ వ గారత్‌మే చాలాక్ ఐసే, దరిందేహో జంగల్‌మె బేబాక్ జైసే.

అజ్ఞాన కాలం మానవ జీవితపు కాళరాత్రి. కారుచీకట్లలో మానవత్వం మ్రగ్గుతూ ఉండేది. ముక్కుతూ మూల్గుతూ ఉండేది. అల్లాహ్ తన దాక్షిణ్యంతో తిరస్కారపు రాత్రిని తొలగించి ఇస్లాం (సమర్పణ) ఉదయాన్ని తెచ్చాడు. ఖుర్‌ఆన్‌ను అవతరింపచేశాడు. ఇక ప్రజలు ఖుర్‌ఆన్‌ను హత్తుకుని, దాని ఆదేశాలను అమలు పరచసాగితే వారి జీవితం సుఖ శాంతులతో నిండిపోతుంది. దాని బదులు చాలా మంది ఖుర్‌ఆన్‌ను ప్రవక్తనూ తిరస్కరించారు. అల్లాహ్ అజ్ఞానపు రాత్రిని తొలగించి ఇస్లాం ఉదయాన్ని తెచ్చాడు. ఉదయం సూర్యుడు ఉదయించినప్పుడు కళ్ళున్నవారు ఉదయపు వెలుగులో అన్నీ వస్తువులూ చూడనారంభిస్తారు. అంధులు కబోదులు అయినవారు ఉదయపు వెలుగులోనూ చూడలేరు. రాత్రి చీకటి, ఉదయపు వెలుగు రెండూ వారికి సమానమే. మంచివారు కేవలం చీకటి అయిన కారణంగా దారి తప్పుతున్నారు. ఇస్లాం వెలుగును పొందగానే సత్యాన్ని హత్తుకున్నారు. ముస్లిం (విధేయు) లు అయిపోయారు. చెడ్డవారు, మనోకాంక్షల దాసులు అలవాట్లు, విధానాలు ఆచార వ్యవహారాలకు బానిసలయిన వారు మంకుపట్టు, ధిక్కారం కలవారు ఇస్లాం వెలుగుతో ఏ విధమయిన లబ్ధినీ పొందలేక పోయారు. వారు ఖుర్‌ఆన్‌నూ, దైవ ప్రవక్తనూ తిరస్కరించారు.

అనంత కరుణామయుడు అపార కృపాశీలుడు అయిన అల్లాహ్ పేరుతో

وَمَا صَاحِبُكُمْ بِمَجْنُونٍ ۝ وَلَقَدْ رَاٰهُ بِالْاُفُقِ الْمُبِيْنِ ۝
وَمَا هُوَ عَلَى الْغَيْبِ بِضَنِيْنٍ ۝ وَمَا هُوَ بِقَوْلِ شَيْطٰنٍ
رَّجِيْمٍ ۝ فَاَيْنَ تَذْهَبُوْنَ ۝ اِنْ هُوَ اِلَّا ذِكْرٌ لِّلْعٰلَمِيْنَ ۝
لِمَنْ شَآءَ مِنْكُمْ اَنْ يَّسْتَقِيْمَ ۝ وَمَا تَشَآءُوْنَ اِلَّآ
اَنْ يَّشَآءَ اللّٰهُ رَبُّ الْعٰلَمِيْنَ ۝

**అనువాదం :** మక్కావాసులారా! మీ సహచరుడు అంటే ముహమ్మద్ సల్లల్లాహు అలైహివ సల్లం పిచ్చివాడు కాదు 22) ఆయన ఆకాశపు అంచున అతడ్ని అంటే దూతను చూశాడు. 23) ఆయన అగోచరానికి సంబంధించిన ఆ జ్ఞానాన్ని ప్రజలకు అందచేసే విషయంలో పిసినారి కాడు 24) ఇంకా ఇది శాపగ్రస్తుడయిన షైతాన్ వాణి కాదు 25) మరి మీరు ఎటు పోతున్నారు? 26) ఇదయితే సకల ప్రపంచానికీ ఒక హితబోధ 27) ఇందుకోసం మీలోనుండి తిన్నని మార్గం పై నడవగోరే వారు 28) మీరు కోరినంత మాత్రాన ఏమీ జరుగదు. సకలలోక ప్రభువుకోరనంత వరకు 29)

**వివరణ :** ఖురైష్ ప్రజలారా! ఖియామత్ దినం నుండి మిమ్మల్ని హెచ్చరిస్తున్న ఖుర్ఆన్ ను ఒక వాస్తవంగా గ్రహించండి. అందుకోసం ఏర్పాటు చేయండి. ఇది దైవంచే అవతరించబడిన వాణి. అది హజ్రత్ జిబ్రియాల్ ద్వారా ప్రవక్త (సల్లం) పై అవతరించబడింది. జిబ్రియాల్ అల్లాహ్‌కు అతి సమీపంలో ఉంటాడు. బలవంతుడు, దైవ దూతలందరికీ నాయకుడు, విశ్వసనీయుడు. మీరు గనుక మంత్రగాళ్ళ జాల విద్యగా, కవుల కవనంగా భావించి దాన్ని తిరస్కరిస్తే, గుర్తుంచుకోండి మీరు దైవానికి గాని దైవ ప్రవక్తకు గానీ నష్టం కలిగించలేరు. పైగా మీ వినాశాన్నే కొని తెచ్చుకుంటున్నారు. మరో విషయం కూడా గుర్తుంచుకోండి. ఖుర్ఆన్ ను విశ్వసించే సద్బుద్ధి, సత్యాన్ని కోరేవారు, సత్యాన్ని గౌరవించేవారికే అల్లాహ్ కలిగిస్తాడు. సత్యాన్ని స్వీకరించగోరని వారికి, సత్య తిరస్కారులకు అల్లాహ్ సద్బుద్ధిని ప్రసాదించడు. ఇది అల్లాహ్ ఆచారం. ఆయన విధానం.

# సూరయె ఇన్‌ఫితార్

సూరయె ఇన్‌ఫితార్ మక్కాలో అవతరించబడింది.

ఇందులో 19 ఆయతులు ఉన్నాయి.

ఇంతకుమునుపటి సూరాలోనూ, ఈ సూరాలోనూ పరలోకం గురించిన ప్రస్తావన వచ్చింది. సూరయె తక్వీర్‌లో ఖుర్ఆన్‌ను రుజువుగా పేర్కొనబడింది. ఇది దైవవాణి అనీ ఇది అల్లాహ్ తరపున పవిత్రుడు, విశ్వసనీయుడు, దూత అయిన హజ్రత్ జిబ్రియాల్ ద్వారా, సత్యవంతుడూ, అమీర్ అయిన హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లంపై అవతరించబడిన వాణి. ఈ వాణి మిమ్మల్ని పరలోకం కోసం సన్నాహం వైపు ఆహ్వానిస్తుంది. మీ విశ్వాసాన్ని ఆచరణను సక్రమంగా వుంచుకుంటే సాఫల్యం చెందగలరు అని చెబుతూంది.

కాని తిరస్కారులు బహు దైవారాధకులు ఖుర్ఆన్‌ను మంత్రగాళ్ళ జాల విద్య అనీ, కవుల కవనం అనీ అంటూ తిరస్కరించారు. దైవవాణిలో మంత్రగాడి మాటల్లో తేడాను గ్రహించలేని వారు రాత్రి, పగలులోనూ తేడాను గ్రహించలేరు. వాస్తవానికి రాత్రిలోను పగలులోనూ చాలా పెద్ద తేడా వుంది. రాత్రి చీకటిగా వుంటే పగలు వెలుగుతో నిండి వుంటుంది. అదే విధంగా కుఫ్ర్ (తిరస్కారం)లో ఇస్లాం (విధేయత)లో పెద్ద తేడా వుంది. సూరయె ఇన్‌ఫితార్‌లో ఆఖిరత్‌కు రుజువు ఎలా వుందంటే, అల్లాహ్ మానవుడ్ని ప్రాణులలో అత్యున్నత ప్రాణిగా పుట్టించాడు. మానవుడు వర్షంలో పుట్టే పురుగులలాంటి

వాడు కాదు. అడవిలో తిరుగాడే జంతువుల వంటి వాడు కాదు మనిషి. ఆకాశంలో ఎగిరే పక్షుల లాంటి వాడు కాదు. **అల్లాహ్ సృష్టించిన 18 వేల రకాల ప్రాణులలో మనిషి అందరికన్నా ఉన్నతుడు, సర్వోత్కృష్టుడు.** అంతేకాదు దైవదూతల కన్నా ఉన్నత స్థానం కలవాడు. అల్లాహ్ తర్వాత, అందరికన్నా గొప్ప స్థానం మానవుడిది. మానవుడికి అపారమైన శక్తినీ, బలాన్నీ ఇచ్చాడు అల్లాహ్. జ్ఞానం, బుద్ధి, కళ్ళూ, చెవులూ, వగైరా మానవుడికి ఇన్ని యోగ్యతలు ఇన్ని శక్తులు, వరాలతో అనుగ్రహించిన అల్లాహ్ మానవుడ్ని మేమిచ్చిన అనుగ్రహాల లెక్క చెప్పమని అడుగడా? లెక్కలు తీసుకోవడానికే కిరామన్, కాతిబీన్ అనే దూతల్ని అల్లాహ్ మానవుడి వెంట వుంచాడు. ఒక దూత సత్కర్మల్ని లిఖిస్తే, మరో దూత దుష్కర్మల్ని వ్రాసి వుంచుతాడు. లెక్క తీసుకోవడానికి మనపై పర్యవేక్షకులు నియమింపబడివున్నారు. మన కర్మల రికార్డు వుంచబడుతోంది. మనం ఆఖిరత్ పట్ల ఏమారి వుండకూడదు.

**అనంత కరుణామయుడు అపార కృపాశీలుడు అయిన అల్లాహ్ పేరుతో**

**అనువాదం :** ఆకాశం చీల్చబడినప్పుడు 1) నక్షత్రాలు చెల్లా చెదరైనప్పుడు 2) సముద్రాలు పొంగి పోయినపుడు 3) గోరీలు తెరువబడినప్పుడు 4) ప్రతి మనిషికీ తాను ముందుగా ఏమి పంపాడో, వెనుక ఏమి వదిలాడో తెలుసుకుంటాడు 5) ఓ మనిషీ! ఏ వస్తువు నిన్ను దయామయుడైన అల్లాహ్ విషయంలో మోసంలో పడవేసింది. 6) ఎవరు నిన్ను పుట్టించాడునీ అవయవాల్ని సక్రమం చేశాడు. 7) నిన్ను తగిన మానవుడిగా చేశాడు 8) కాని మీరు శిక్షా, బహుమానాలను తిరస్కరిస్తున్నారు. ఇది విచారకరం. 9) వాస్తవానికి మీపై పర్యవేక్షకులయిన దూతలు నిర్ణయించబడి వున్నారు. 10) వారి పేర్లు కిరామన్, కాతిబీన్ 11) వారు మీ ప్రతి పనినీ ఎరుగుదురు. పుణ్యం చేస్తే పుణ్యం వ్రాస్తారు. పాపం చేస్తే పాపం వ్రాస్తారు. 12)

آياتها ١٩ (٨٢) سُورَةُ الانفطار مكية (٨٢) ركوعها ١

بِسْمِ اللّٰهِ الرَّحْمٰنِ الرَّحِيْمِ

إِذَا السَّمَاءُ انْفَطَرَتْ ۝ وَإِذَا الْكَوَاكِبُ انْتَثَرَتْ ۝ وَإِذَا الْبِحَارُ
فُجِّرَتْ ۝ وَإِذَا الْقُبُورُ بُعْثِرَتْ ۝ عَلِمَتْ نَفْسٌ مَّا قَدَّمَتْ
وَأَخَّرَتْ ۝ يَا أَيُّهَا الْإِنْسَانُ مَا غَرَّكَ بِرَبِّكَ الْكَرِيمِ ۝
الَّذِي خَلَقَكَ فَسَوَّاكَ فَعَدَلَكَ ۝ فِي أَيِّ صُورَةٍ مَّا شَاءَ
رَكَّبَكَ ۝ كَلَّا بَلْ تُكَذِّبُونَ بِالدِّينِ ۝ وَإِنَّ عَلَيْكُمْ
لَحَافِظِينَ ۝ كِرَامًا كَاتِبِينَ ۝ يَعْلَمُونَ مَا تَفْعَلُونَ ۝

న వాఖిఫ్ థే ఇన్సాన్ సజా వ జజాసే, న ఆగాహ్ థే ముబ్‌దా వ మునే తహ్
లగాయీ థీ ఏక్ఏక్ లౌ మాసివాసే, పడేథే బహుత్ దూర్ బందే ఖుదాసే
యె సున్‌తేహీ థర్రా గయా గిలసారా, యె రాయీనె లల్‌కార్‌కె జబ్ పుకారా
కె హై జాతె వాహిద్ ఇబాదత్‌కె లాయఖ్, జబాన్ ఔర్ దిల్ కే షహాదతకె లాయఖ్
ఉసీకెహై ఫర్మా ఇతాఅత్ కె లాయఖ్, ఉసీకీహై సర్కార్ ఖిద్మత్ కె లాయఖ్
లగావ్‌తో లౌ ఉస్‌సే అప్నీ లగావ్, ఝుకావ్ తో సర్ ఉస్కే ఆగే ఝుకావ్.

إِنَّ الْأَبْرَارَ لَفِي نَعِيمٍ ۝ وَإِنَّ الْفُجَّارَ لَفِي جَحِيمٍ ۝
يَصْلَوْنَهَا يَوْمَ الدِّينِ ۝ وَمَا هُمْ عَنْهَا بِغَائِبِينَ ۝ وَمَا
أَدْرَاكَ مَا يَوْمُ الدِّينِ ۝ ثُمَّ مَا أَدْرَاكَ مَا يَوْمُ الدِّينِ ۝
يَوْمَ لَا تَمْلِكُ نَفْسٌ لِنَفْسٍ شَيْئًا ۖ وَالْأَمْرُ يَوْمَئِذٍ لِلَّهِ ۝

అనువాదం : నిశ్చయంగా పుణ్యశీలురు భాగ్యాలతో నిండిన స్వర్గంలో వుంటారు. 13) చెడ్డవాళ్ళు నరకంలో వుంటారు. 14) అంతిమ దినాన అందులో ప్రవేశిస్తారు. 15) అందులో హమేషా దహించబడుతూ వుంటారు. దాని నుండి వేరయిపోకుండా వుంటారు. 16) ప్రతిఫల దినం గురించి నీకేం తెలుసు? 17) మరోసారి అడుగుతున్నాను, శిక్షా బహుమానాల రోజు గురించి నీకేమి తెలుసు? 18) ఆరోజు ఎవరూ ఎవరికీ అక్కరకు రారు. తీర్పు కేవలం అల్లాహ్ చేతులలో వుంటుంది. అల్లాహ్ ఎవరికి నరకం నిర్ణయిస్తాడో ఆ తీర్పుని ఎవరూ మార్చలేరు. 19)

వివరణ : అంతిమ దినాన అల్లాహ్ పుణ్యాత్ములు, పాపాత్ములతో ఒకే రకంగా వ్యవహరించడు. సత్కర్మలు చేసిన వారు స్వర్గంలో ప్రవేశిస్తారు. అక్కడ వారు శాశ్వతంగా సుఖంగా వుంటారు. దుష్కర్మలు చేసిన వారిని అల్లాహ్ నరకంలో పడవేస్తాడు. అక్కడ వారు బాధాకరమయిన శిక్షలో మగ్గుతూ వుంటారు. కొందరు ఔలియాల వసీలాతో లేక పెద్దల సిఫారసుతో మనం నరక బాధ నుండి తప్పించుకుంటాం అని భావిస్తారు. అయితే ఇది నిజంకాదు. ఎందుకంటే తీర్పుదిన యజమాని అల్లాహ్ మాత్రమే, సిఫారసుకు యజమాని కూడా అల్లాహ్‌యే. ఆయన అనుమతి లేనిదే ఎవరూ సిఫారసు చేయజాలరు. తీర్పుదినం నాడు సకల మానవులు, అందరు దూతలు, జిన్నులు అల్లాహ్ ఎదుట బారులు తీరి బానిసల్లాగా నిలబడి వుంటారు. సిఫారసు చేయడం అటుంచి వారు మాట్లాడనూ లేరు. సిఫారసు కోసం అల్లాహ్ కొన్ని షరతులు పెట్టాడు.

1) అల్లాహ్ అనుమతి ఇవ్వాలి. 2) అల్లాహ్ ఎవరిని చూపిస్తే అతడి గురించే సిఫారసు జరుగుతుంది. 3) సిఫారసు చేసేవాడు సత్యం పలకాలి. సిఫారసు చేసేవాడు అబద్ధంచెప్పకపోతే పాపం చేసినవాడు ఎలా తప్పించుకోగలడు? నిజం గనుక చెబితే పాపాత్ముల నేరం రుజూవు అయిపోతుంది. నరకానికి అప్పగించబడతారు. మరి సిఫారసు వలన ప్రయోజనం ఏముంది? కనుక సత్కర్మలు చేయడమే ఉత్తమం. మానవ సహజ బలహీనత వల్ల ఏమయినా తప్పు జరిగిపోతే అల్లాహ్ స్వయంగా మన తప్పులు క్షమించి వేస్తాడు. 1) జన్నత్ ఔర్ జహన్నంకీ బుకింగ్ ఆఫీస్ హైయెదునియా, 2) అమల్ దేకర్ టికట్‌లేలో జహాజానేకీ ఖాయిష్ హై

# సూరతుల్ ముతఫ్ఫిఫీన్

మక్కాలో అవతరించబడింది.

36 ఆయతులు, 1 రుకూ వున్నాయి.

కొందరు దీనిని మక్కాసూరా అనీ, మరికొందరు మదనీ సూరా అనీ అంటారు. మరికొందరి అభిప్రాయంలో మక్కా మరియు మదీనాల మధ్య అవతరించబడింది. దీని అవతరణా కాలం గురించిన ఉల్లేఖనం ఇలా వుంది. దైవ ప్రవక్త (సల్లం) మదీనాకు విచ్చేసినప్పుడు తూకాలు కొలతల విషయంలో మదీనా వారు పరమ నికృష్టులు. అందువల్ల అల్లాహ్ ఈ సూరాను అవతరింపచేశాడు. దీని తర్వాత వారు తూకాలు కొలతలను సరిచేసుకున్నారు. (ఇబ్నుమాజ)

అంటే ఇచ్చి పుచ్చుకోవడంలో వేర్వేరు కొలతలు ఉంచుకోవడం, తూకాలు కొలతలలో తక్కువ చేయడం అతి పెద్ద నైతిక రుగ్మత. దాని ఫలితం, ధర్మం, పరలోకంలో వినాశం, ఒక హదీసులో వుంది. "తూకాలు కొలతలలో తక్కువ

చేసే జాతిపై కరువులు, దుర్మార్గులయిన పాలకుల పాలనను విధించడం జరుగుతుంది. (ఇబ్నుమాజ)

దీని చర్చనీయాంశం కూడ పరలోకమే. మొదటి 6 ఆయతులలో ఈ సర్వసాధారణమైన అధర్మాన్ని పట్టుకోవడం. అభిశంసించడం జరిగింది. వ్యాపారులు ఇతరుల నుండి తీసుకోవడంలో పూర్తిగా తూకంతో కొలతతో తీసుకునేవారు. ఇతరులకు ఇవ్వవలసి వస్తే తూకంలో కొలతలో తక్కువ చేసి ఇచ్చేవారు. ఈ రుగ్మత చాలా మందిలో వ్యాపించి వుంది. సమాజంలోని అనేక రుగ్మతలలో ఒకటి అయిన ఈ రుగ్మతను ఉదాహరణగా తీసుకొని, ఇది పరలోకాన్ని విస్మరించిన ఫలితం అని చెప్పబడింది. ఒక రోజు దైవం ఎదుట హాజరు కావలసివుందని, ఒక్కొక్క పైసారు లెక్క చెప్పవలసి వుందని ప్రజలలో బాధ్యతా భావం కలగనంత వరకు వారు తమ వ్యవహారాలలో సక్రమత, విశ్వసనీయ విధానం అవలంబించడం సాధ్యం కాదు. ఈ విధంగా నైతికతతో పరలోక విశ్వాసానికి గల సంబంధాన్ని ప్రభావ పూరితంగా, మనోరంజకంగా స్పష్టం చేసిన తర్వాత ఆయత్ 1 నుండి 17 వరకూ, దుర్నడత గలవారి కర్మలు మొదటే నేర ప్రవృత్తి గలవారి రిజిష్టరులో నమోదు అవుతున్నాయి. అంటే నరకవాసుల రిజిష్టరులో నమోదు అవుతున్నాయి. ఇంకా పరలోకంలో వారు వినాశాన్ని ఎదుర్కోవలసి వుందనే విషయం తెలియచేయబడింది.

తిరిగి 18 నుండి 28 ఆయత్‌ల వరకు పుణ్యాత్ముల చక్కని పర్యవసానం వివరించబడింది. సూరయె ఇన్ ఫితార్‌లో మంచివారు, చెడ్డవారి విభజన వుంటే ముతఫ్ఫిఫీన్‌లో దాని వివరణ వుంది.

ఈ సూరాలో పరలోకం కోసం ఇలా రుజువు ఇవ్వబడింది. మానవుడు స్వభావరీత్యా న్యాయాన్ని ప్రేమిస్తాడు. అతడి పట్ల ఎవరైనా అన్యాయంగా ప్రవర్తిస్తే అతడు తీవ్రంగా అయిష్టత ప్రదర్శిస్తాడు. కాబట్టి న్యాయం మనిషి యొక్క మనోవాణి. మనిషి న్యాయం కావాలని కోరతాడు. ఈ ప్రపంచంలో చాలా మంది న్యాయం కోసం తపిస్తున్నారు. కాని న్యాయం లభించడంలేదు. అందుచేత అక్కడ అందరికీ న్యాయం లభించడానికి పరలోకం తప్పనిసరిగా కావాల్సిందే. అల్లాహ్ న్యాయ పీఠం అధిరోహిస్తాడు. బలహీనులు, జులుంకు గురయిన వారికి న్యాయం చేకూరుస్తాడు.

అనంత కరుణామయుడు అపార కృపాశీలుడు అయిన అల్లాహ్ పేరుతో

(٨٣) سُورَةُ الْمُطَفِّفِينَ مَكِّيَّةٌ (٨٦)

بِسْمِ اللّٰهِ الرَّحْمٰنِ الرَّحِيْمِ

وَيْلٌ لِّلْمُطَفِّفِيْنَ ۝ الَّذِيْنَ اِذَا اكْتَالُوْا عَلَى النَّاسِ
يَسْتَوْفُوْنَ ۝ وَاِذَا كَالُوْهُمْ اَوْ وَّزَنُوْهُمْ يُخْسِرُوْنَ ۝
اَلَا يَظُنُّ اُولٰٓئِكَ اَنَّهُمْ مَّبْعُوْثُوْنَ ۝ لِيَوْمٍ عَظِيْمٍ ۝
يَّوْمَ يَقُوْمُ النَّاسُ لِرَبِّ الْعٰلَمِيْنَ ۝

**అనువాదం :** తూకాలు, కొలతలలో తక్కువ చేసే వారికి వినాశం వుంది. 1) ప్రజల నుండి కొలిచి తీసుకునేటప్పుడు పూర్తిగా తీసుకుంటారు 2) ఇంకా ఇతరులకు కొలిచి లేక తూచి ఇచ్చేటప్పుడు కొంత తక్కువ ఇస్తారు. 3) మరణించిన తర్వాత తిరిగి లేపబడతామని వారు భావించడం లేదా? 4) ఖియామత్ నాటి పెద్ద దినం గురించి 5) ప్రజలందరూ సకలలోకాల ప్రభువు ఎదుట నిలబడే రోజున 6)

**వివరణ :** వీరి పరిస్థితిపై విచారం కలుగుతుంది. వీరు తమకు ఎటువంటి అన్యాయమూ జరుగరాదని తలపోస్తారు. కాని వారు ఇతరులతో వ్యవహరించేటప్పుడు వారి పట్ల అన్యాయం చేస్తారు. ఇతరుల ఇండ్లలో దూరి దొంగతనం చేసేవాడు. ఇతరులు తన ఇంటిలో దొంగతనం చేయాలని ఎంతమాత్రం కోరడు. ఒక హంతకుడు ఇతరుల్ని హత్య చేస్తాడు. తన తండ్రిని గానీ, కొడుకును గానీ ఇతరులు హత్య చేయడాన్ని ఎంతమాత్రం సహించలేడు. ఇతరులను రేప్‌చేసే ఒక రేపిస్టు ఇతరులు తన సోదరినో, కూతురినో రేప్ చేయడం సహించ లేడు. ఇటువంటి పనులు, ఇటువంటి చర్యలు పరలోకంపై విశ్వాసం లేనివారు చేస్తారు.

كَلَّآ اِنَّ كِتٰبَ
الْفُجَّارِ لَفِيْ سِجِّيْنٍ ۝ وَمَآ اَدْرٰىكَ مَا سِجِّيْنٌ ۝ كِتٰبٌ
مَّرْقُوْمٌ ۝ وَيْلٌ يَّوْمَىِٕذٍ لِّلْمُكَذِّبِيْنَ ۝ الَّذِيْنَ يُكَذِّبُوْنَ بِيَوْمِ
الدِّيْنِ ۝ وَمَا يُكَذِّبُ بِهٖٓ اِلَّا كُلُّ مُعْتَدٍ اَثِيْمٍ ۝ اِذَا تُتْلٰى
عَلَيْهِ اٰيٰتُنَا قَالَ اَسَاطِيْرُ الْاَوَّلِيْنَ ۝ كَلَّا بَلْ ۜ رَانَ
عَلٰى قُلُوْبِهِمْ مَّا كَانُوْا يَكْسِبُوْنَ ۝ كَلَّآ اِنَّهُمْ عَنْ رَّبِّهِمْ
يَوْمَىِٕذٍ لَّمَحْجُوْبُوْنَ ۝ ثُمَّ اِنَّهُمْ لَصَالُوا الْجَحِيْمِ ۝ ثُمَّ
يُقَالُ هٰذَا الَّذِيْ كُنْتُمْ بِهٖ تُكَذِّبُوْنَ ۝

**అనువాదం :** నిస్సందేహంగా దుర్మార్గుల కర్మల పత్రం సిజ్జీన్‌లో వుంది. (సిజ్జీన్ అంటే నరకంలో పోయేవారి పేర్లు వ్రాయబడి వుండే కార్యాలయం) 7) సిజ్జీన్ అంటే ఏమిటో నీకు తెలుసా 8) ఇదయితే వ్రాయబడివున్న పుస్తకం 9) ఆరోజు, ధిక్కరించే వారికి మూడుతుంది. 10) అంటే న్యాయం లభించే దినాన్ని ధిక్కరించే వారు. 11) ఇంకా ఆ దినాన్ని హద్దుమీరి పోయిన వాడు. దుష్కర్మలు చేసేవాడు మాత్రమే తిరస్కరిస్తాడు. 12) మా ఆయతులు (వాక్యాలు) వినిపించబడినప్పుడు ఇవన్నీ గతించిపోయిన వారి కథలు అని అంటాడు. 13) ఎంత మాత్రం కాదు! అంటే ఖుర్‌ఆన్ కథలు, సంగతుల గ్రంథం కాదు. అసలు విషయం ఏమిటంటే, వారి హృదయాలకు వారి దుష్కర్మల రంగు పూర్తిగా అంటింది. 14) ఎంతమాత్రం కాదు. నిస్సందేహంగా ఆరోజు తమ ప్రభువు దర్శన భాగ్యం కోల్పోతారు. 15) ఇక వారు నరకంలో ప్రవేశిస్తారు. 16) మరి మీరు ధిక్కరించిన విషయం ఇదే అని వారితో చెప్పబడుతుంది. 17)

**వివరణ :** తిరస్కారులు, బహుదైవారాధకులు పాపాన్ని పుణ్యాన్ని ఒక్కటిగానే భావించేవారు. పుణ్యం చేసినా సరే. పాపం చేసినాసరే. శిక్షాబహుమానాలు స్వర్గం, నరకం లెక్కాడొక్కా ఏమీలేవు. ఒక వేళ పరలోకం వచ్చినా మాకు నష్టమేమి వుండదు. మేము ఉన్నత వంశస్థులం. మాకు ఫలానా ఫలానా పెద్దల అండదండలున్నాయి.

నిస్సందేహంగా దుష్కర్మలు చేసేవారి కర్మల పత్రం సిజ్జీన్‌లో వుంది. అంటే పాపాలు చేసేవారు నరకంలో ప్రవేశిస్తారు. వారు తప్పించుకునే మార్గం ఏమీ లేదు. ఎందుకంటే పాపాలు చేసేవారి పేర్లు నరకంలోకి వెళ్ళేవారి కార్యాలయంలో వ్రాయబడతాయి. నరక బాధనుండి తప్పించుకో గోరితే పుణ్యాలు చెయ్యండి. అల్లాహ్ హక్కునూ, అతడి దాసుల హక్కునూ చెల్లించండి.

كَلَّآ اِنَّ كِتٰبَ
الْاَبْرَارِ لَفِيْ عِلِّيِّيْنَ ۝ وَمَآ اَدْرٰىكَ مَا عِلِّيُّوْنَ ۝ كِتٰبٌ
مَّرْقُوْمٌ ۝ يَّشْهَدُهُ الْمُقَرَّبُوْنَ ۝ اِنَّ الْاَبْرَارَ لَفِيْ نَعِيْمٍ ۝
عَلَى الْاَرَاۗىِٕكِ يَنْظُرُوْنَ ۝ تَعْرِفُ فِيْ وُجُوْهِهِمْ نَضْرَةَ
النَّعِيْمِ ۝ يُسْقَوْنَ مِنْ رَّحِيْقٍ مَّخْتُوْمٍ ۝ خِتٰمُهٗ مِسْكٌ ۭ وَفِيْ
ذٰلِكَ فَلْيَتَنَافَسِ الْمُتَنَافِسُوْنَ ۝ وَمِزَاجُهٗ مِنْ تَسْنِيْمٍ ۝
عَيْنًا يَّشْرَبُ بِهَا الْمُقَرَّبُوْنَ ۝

**అనువాదం :** నిస్సందేహంగా పుణ్యాత్ముల కర్మల పత్రం ఇల్లియ్యీన్‌లో వుంది (స్వర్గవాసుల కార్యాలయం) 18) ఇల్లియ్యీన్ అంటే ఏమిటో నీకు తెలుసా 19) వ్రాయబడిన ఒక కార్యాలయం 20) అత్యంత సమీపంగా వుండే దూతలు దాన్ని పర్యవేక్షిస్తుంటారు. 21) నిస్సందేహంగా పుణ్యాత్ములు గొప్ప సుఖాలలో హాయిగా వుంటారు. 22) వైభవోపేతమయిన పీఠాలపై కూర్చుని వుండి వీక్షిస్తుంటారు. 23) వారి ముఖాలను బట్టియే నీవు మహాభాగ్యాల తాజాదనాన్ని తెలుసుకుంటావు. 24) వారికి స్వచ్ఛమయిన మధువు త్రాపబడుతుంది. 25) దాని సువాసన కస్తూరి సువాసన. ఇతరులను అధిగమించగోరే వారు ఆ స్వర్గాన్ని పొందే ప్రయత్నం చేయాలి. 26) ఇంకా అది తస్నీమ్‌తో కలపబడివుంటుంది. తస్నీమ్ ఉన్నతమయిన స్థానంపైనున్న బహుచక్కని వూట. 27) అదొక వూట. దీన్నుండి దైవానికి అత్యంత సమీప దాసులు త్రాగుతారు. 28)

**వివరణ :** ప్రజలారా! ఏమన్నా పొందగోరితే స్వర్గాన్ని పొందే ప్రయత్నం చేయండి. విశ్వాసంలో, పుణ్యకార్యాలు చేయడంలో, ఒకరినొకరు మించిపోయే ప్రయత్నం చేయండి. అల్లాహ్ హక్కును చెల్లించకపోవడం, నమాజ్ చోరీకి, ప్రజల హక్కులను కబళించడం, తూకాలు కొలతలలో తక్కువ చేయడం, ప్రజలపై జులుం, విశ్వాస ఘాతకం, హక్కులు చెల్లించకపోవడం. వగైరా పనులు చేయ ప్రయత్నించకండి. ఈ చర్య మిమ్మల్ని ఇహపరాలలో నాశనం చేస్తుంది. అని అల్లాహ్ ఈ ఆయతులలో హితబోధ చేస్తున్నాడు.

إِنَّ الَّذِينَ أَجْرَمُوا كَانُوا مِنَ
الَّذِينَ آمَنُوا يَضْحَكُونَ ﴿٢٩﴾ وَإِذَا مَرُّوا بِهِمْ يَتَغَامَزُونَ ﴿٣٠﴾
وَإِذَا انْقَلَبُوا إِلَىٰ أَهْلِهِمُ انْقَلَبُوا فَكِهِينَ ﴿٣١﴾ وَإِذَا رَأَوْهُمْ قَالُوا
إِنَّ هَٰؤُلَاءِ لَضَالُّونَ ﴿٣٢﴾ وَمَا أُرْسِلُوا عَلَيْهِمْ حَافِظِينَ ﴿٣٣﴾ فَالْيَوْمَ
الَّذِينَ آمَنُوا مِنَ الْكُفَّارِ يَضْحَكُونَ ﴿٣٤﴾ عَلَى الْأَرَائِكِ
يَنْظُرُونَ ﴿٣٥﴾ هَلْ ثُوِّبَ الْكُفَّارُ مَا كَانُوا يَفْعَلُونَ ﴿٣٦﴾

**అనువాదం :** నిశ్చయంగా తప్పులు చేసేవారు ఇహలోకంలో విశ్వాసులను హేళన చేసేవారు. 29) వారిముందు నుండి వెళ్ళేటప్పుడు ఈసడింపుతో సైగలు చేసేవారు. 30) ఇంకా తమ ఇండ్లకు మరలేటప్పుడు విర్రవీగుతూ మరలేవారు. 31) ఇంకా ఆ విశ్వాసులను చూసినప్పుడు వీరు మార్గభ్రష్టులు అనేవారు. 32) వాస్తవానికి వారు వీరిపై పర్యవేక్షకులు కారు 33) ఈనాడు విశ్వాసులు తిరస్కారులను చూసి నవ్వుతారు. 34) మరియు వైభవోపేతమైన పీఠాలపై కూర్చుని వుండి వారి పరిస్థితిని చూస్తూవుంటారు. (తిరస్కారులు నరకంలో మాడిపోతూ వుంటారు) 35) చివరికి తిరస్కారులకు వారి కర్మల ప్రతిఫలం పూర్తిగా లభించింది. 36)

**నోట్ :** పుణ్యాలు చేసిన వారు స్వర్గంలో చేరుకుంటారు. కొందరు జీవితంలో పాపాలు చేస్తూ తాముకూడా స్వర్గానికి పోతామని భావిస్తుంటారు. ఈ అభిప్రాయం తప్పు. వారు మోసంలో ఉన్నారు. స్వర్గంలో వెళ్ళాలన్న కోరిక వుంటే అల్లాహ్ హక్కును నెరవేర్చండి. నమాజ్ చేయండి అల్లాహ్ దాసుల హక్కులు చెల్లించండి. నిశ్చయంగా స్వర్గానికి పోతారు.

# సూరతుల్ ఇన్ షిఖాఖ్

సూరతుల్ ఇన్ షిఖాఖ్ మక్కాలో అవతరించబడింది. ఇందులో 25 ఆయతులు, ఒక రుకూ వున్నాయి.

ఈ సూరా మక్కాలో అవతరించబడింది. మక్కా జీవిత ఆరంభకాలంలో అవతరించబడింది. దైవప్రవక్త (సల్లం) మక్కావాసులకు ఖియామత్ వచ్చే వార్తను వినిపిస్తుండగా తిరస్కారులు దాన్ని కఠినంగా తిరస్కరించసాగారు. ఈ సూరాలోని చర్చనీయాంశం ఆఖిరత్ (పరలోకం) అది శిక్షా, బహుమానాలకోసం వస్తుంది. పాపం, పుణ్యంలో విచక్షణ కోసం వస్తుంది. ఈ ప్రపంచంలో పుణ్యాత్ములు, పాపాత్ములు అందరూ వున్నారు. కాని పరలోకంలో అలా జరుగదు. మంచి వారు, చెడ్డవారు వేర్వేరుగా వుంటారు.

మంచివారు స్వర్గంలో ప్రవేశిస్తే, చెడ్డవారు నరకంలో ప్రవేశిస్తారు. ఆయత్ 6 నుండి 19 వరకు మనిషి తన ప్రమేయం ఉన్నా లేక పోయినా తన ప్రభువు ఎదుట హాజరయ్యేగమ్యం వైపుకు తనకు యిష్టం వున్నా లేక పోయినా సాగిపోతున్నాడు అని తెలియజేయబడింది. మానవులు రెండు భాగాలుగా విడిపోతారు. కర్మల పత్రాలు కుడి చేతిలో ఇవ్వబడిన వారు సాఫల్యం చెందుతారు. స్వర్గంలో ప్రవేశిస్తారు. ఇంకా ఎడమచేతికి కర్మల పత్రాలు ఇవ్వబడిన వారు విఫలురవుతారు. నరకంలో ప్రవేశిస్తారు. ఎలాగయినా మరణం వస్తే బాగుండునని వారు తలపోస్తారు. కాని అది రాదు. దైవ ప్రవక్త (సల్లం) సెలవిచ్చారు. "నరకం కోరికలతో కప్పబడింది. స్వర్గం సహించలేని, ఇష్టంలేని వస్తువులతో కప్పబడింది.

ఈ నాటి మానవుడు కోర్కెల సాధనలో జీవితం గడుపుతున్నాడు. నరకానికి వెళ్ళే దారివైపు పోతున్నాడు. పరలోక చింతతో సత్కార్యాలు చేయడం స్వర్గం వైపుకు వెళ్ళే మార్గం.

అనంత కరుణామయుడు అపార కృపాశీలుడు అయిన అల్లాహ్ పేరుతో

سُوْرَةُ الْاِنْشِقَاقِ مَكِّيَّةٌ (٨٣) (٨٤)

بِسْمِ اللّٰهِ الرَّحْمٰنِ الرَّحِيْمِ

اِذَا السَّمَآءُ انْشَقَّتْ ۙ وَاَذِنَتْ لِرَبِّهَا وَحُقَّتْ ۙ وَاِذَا
الْاَرْضُ مُدَّتْ ۙ وَاَلْقَتْ مَا فِيْهَا وَتَخَلَّتْ ۙ وَاَذِنَتْ
لِرَبِّهَا وَحُقَّتْ ؕ يٰۤاَيُّهَا الْاِنْسَانُ اِنَّكَ كَادِحٌ اِلٰى رَبِّكَ
كَدْحًا فَمُلٰقِيْهِ ۚ فَاَمَّا مَنْ اُوْتِىَ كِتٰبَهٗ بِيَمِيْنِهٖ ۙ
فَسَوْفَ يُحَاسَبُ حِسَابًا يَّسِيْرًا ۙ وَّيَنْقَلِبُ اِلٰۤى اَهْلِهٖ
مَسْرُوْرًا ؕ وَاَمَّا مَنْ اُوْتِىَ كِتٰبَهٗ وَرَآءَ ظَهْرِهٖ ۙ فَسَوْفَ
يَدْعُوْا ثُبُوْرًا ۙ وَّيَصْلٰى سَعِيْرًا ؕ اِنَّهٗ كَانَ فِىْۤ اَهْلِهٖ
مَسْرُوْرًا ؕ اِنَّهٗ ظَنَّ اَنْ لَّنْ يَّحُوْرَ ۛۚ بَلٰۤى ۛۚ اِنَّ رَبَّهٗ كَانَ
بِهٖ بَصِيْرًا ؕ

**అనువాదం :** ఆకాశం బద్దలయినప్పుడు 1) మరియు అది తన ప్రభువు ఆజ్ఞను శిరసావహించినప్పుడు. ఇంకా తన ప్రభువు ఆజ్ఞకు తల ఒగ్గటం దానికి వాజిబ్ కూడా 2) ఇంకా భూమి చదునుగా చేయబడినప్పుడు 3) ఇంకా దానిలోపల ఉన్నదంతా బయటకు విసిరివేసి పూర్తిగా ఖాళీ అయిపోతుంది. 4) తన ప్రభువు ఆదేశాన్ని పాటిస్తుంది. తన ప్రభువు ఆదేశాన్ని పాటించడమే దానికి తగినది 5) ఓ మనిషీ! నీవు నీ ప్రభువు వైపుగా సాగిపోతున్నావు. ఇంకా ఆయనను ఒకానొకరోజు కలవనున్నావు. 6) ఇక కర్మల పత్రాలు కుడి చేతికి ఇవ్వబడిన వారు 7) వారితో సులభంగా లెక్క తీసుకోబడుతుంది. 8) ఇంకా అతడు తన యింటివారివైపు సంతోషంతో వస్తాడు. 9) ఇంకా కర్మల పత్రాలు వీపు వెనుక నుండి ఇవ్వబడినవారు అంటే ఎడమ చేతికి ఇవ్వబడిన వాడు 10) తన చావును పిలుస్తాడు 11) వాడు నరకంలో వేయబడతాడు. 12) ఇతడు తన ఇంటి వారితో సుఖభోగాలలో వున్నాడు 13) తాను ప్రభువు ఎదుటకు వెళ్ళవలసిన పనే లేదని భావించేవాడు. 14) వాస్తవానికి అతడి ప్రభువు అతడ్ని చూస్తూనే ఉన్నాడు. 15)

**వివరణ :** ఈ ఆయతులలో మానవుడు క్రమక్రమంగా తన ప్రభువు వైపుకు ప్రయాణిస్తున్నాడని తెలుపబడింది. బాల్యం, యవ్వనం, తర్వాత వృద్ధాప్యం తర్వాత మరణం. మరణం అంటే ప్రభువు దగ్గరకు వెళ్ళిపోవడం. తర్వాత అక్కడ దైవం లెక్క తీసుకుంటాడు. మానవులందరూ రెండు భాగాలుగా విభజించ బడతారు. సద్గుణాలు కలవారి కర్మల పత్రాలు కుడిచేతికి ఇవ్వబడతాయి. వారు సఫలురు అవుతారు. దుర్గుణాలు కలవారి కర్మల పత్రాలు ఎడమ చేతికి ఇవ్వబడతాయి. వారు విఫలురు అవుతారు.

فَلَاۤ اُقْسِمُ بِالشَّفَقِ ۙ وَالَّيْلِ وَمَا
وَسَقَ ۙ وَالْقَمَرِ اِذَا اتَّسَقَ ۙ لَتَرْكَبُنَّ طَبَقًا عَنْ طَبَقٍ ؕ
فَمَا لَهُمْ لَا يُؤْمِنُوْنَ ۙ وَاِذَا قُرِئَ عَلَيْهِمُ الْقُرْاٰنُ
لَا يَسْجُدُوْنَ ؕ

**అనువాదం :** లేదు, సాయంత్రపు ఎండసాక్షిగా 16) ఇంకా రాత్రి మరియు అది ప్రోగుచేసుకునే వస్తువుల సాక్షిగా 17) చంద్రుని సాక్షిగా పరిపూర్ణం అయినపుడు 18) మీరు తప్పక ఒక స్థానం నుండి మరొక స్థానానికి అంచెల వారీగా చేరుకుంటారు. 19) వారికేమయింది? వారెందుకు విశ్వసించరు? 20) వారి ఎదుట ఖుర్ఆన్ పఠించబడినప్పుడు సజ్దా చెయ్యరు. 21)

**వివరణ :** తిరస్కారులు, ముష్రికులు పరలోకం సంభవించేది లేదని, మాలెక్క తీసుకునే వారు ఎవరూలేరనీ కనుక శిక్షా

బహుమానాల ప్రసక్తే లేదని అనేవారు. జవాబుగా అల్లాహ్ సెలవిచ్చాడు:

తిరస్కారులారా! మీ ఈ అభిప్రాయం తప్పు. పరలోకం తప్పక వస్తుంది. పుణ్యశీలురు బహుమతికి అర్హులు, పాపులు శిక్షకు అర్హులు అవుతారు. పరలోకానికి రుజువులుగా సూర్యుడు అస్తమించిన తర్వాత ఆకాశంలో ఎర్రదనం వ్యాపించడం, రాత్రివేళకు మానవులు, పశువులు తమతమ స్థానాలకు చేరుకోవడం, చంద్రుడు తిరిగి నెలవంకగా మారి తిరిగి క్రమంగా పెరిగి పోవడం, రాత్రి తర్వాత పగలు రావడం. అదే విధంగా ప్రాపంచిక జీవితం తరువాత పరలోక జీవితం రావడమూ తప్పనిసరి. పరలోకం తప్పక వస్తుందని ఖుర్‌ఆన్ తెలియచేస్తోంది. ప్రజలు ఖుర్‌ఆన్ మాట సత్యమని తెలుసుకోవాలి. దాన్ని గౌరవించాలి. వారు గనక ఖుర్‌ఆన్ మాటపై శ్రద్ధ వహించకపోతే ఇహపరాలలో సర్వనాశనం అవుతారు.

بَلِ الَّذِينَ كَفَرُوا يُكَذِّبُونَ ۝ وَاللَّهُ أَعْلَمُ بِمَا يُوعُونَ ۝ فَبَشِّرْهُم بِعَذَابٍ أَلِيمٍ ۝ إِلَّا الَّذِينَ آمَنُوا وَعَمِلُوا الصَّالِحَاتِ لَهُمْ أَجْرٌ غَيْرُ مَمْنُونٍ ۝

అనువాదం : పైగా ఈ తిరస్కారులు అందుకు వ్యతిరేకంగా తిరస్కరిస్తున్నారు. 22) వీరు దాచేదంతా అల్లాహ్‌కు బాగా తెలుసు. 23) ఓ ముహమ్మద్! (సల్లం) మీరు వారికి బాధాకరమయిన శిక్షను గురించి తెలియచేయండి. 24) అయితే విశ్వసించి సత్కార్యాలు చేసిన వారికి ఎన్నటికీ తరగని ప్రతి ఫలం వుంది. 25)

వివరణ : ఖుర్‌ఆన్ పరలోకం గురించి తెలియచేస్తోంది. ఈ విషయాన్ని తిరస్కరించినవారు నరకానికి అర్హులు అవుతారు. ఇంకా ఖుర్‌ఆన్‌ను సత్యమైనదిగా విశ్వసించి సదాచరణ చేసిన వారు స్వర్గంలోకి వెళతారు.

# సూరతుల్ బురూజ్

మక్కాలో అవతరించబడింది.

22 ఆయతులు, 1 రుకూ వున్నాయి.

ఇది మక్కాలో అవతరించబడిన సూరా. ఈ సూరా అవతరించబడిన కాలంలో తిరస్కారులు ముసల్మానులను సతాయిస్తున్నారు. ఇబ్బందులు కలిగిస్తున్నారు. విశ్వాసం నుండి మరల్చడానికి తీవ్రంగా ప్రయత్నిస్తున్నారు. ఈ సూరాలోని చర్చనీయాంశం తిరస్కారులు ముసల్మానులపై చేస్తున్న హింసా దౌర్జన్యాల దుష్పరిణామం నుండి హెచ్చరించడం. ఇంకా విశ్వాసులను ఓదార్చడం. వారుగనక ఆ దౌర్జన్యానికి బదులుగా విశ్వాసంపై నిలకడగా వుంటే అందుకు అత్యుత్తమమయిన ప్రతిఫలం పుణ్యం లభిస్తాయి. అల్లాహ్ నిస్సందేహంగా దుర్మార్గులపై ప్రతీకారం తీర్చుకుంటాడు.

అస్‌హాబుల్ ఉఖ్‌దూద్ సంఘటన : పూర్వకాలంలో ఒక బాదుషా దగ్గర ఒక మాంత్రికుడు ఉండేవాడు. అతను ముసలివాడయిపోయి బాదుషాతో, నాకు ఒక చురుకయిన, తెలివి తేటలు గల కుర్రవాడ్నివ్వు, వాడికి నేను మంత్ర విద్య నేర్పుతాను అన్నాడు. బాదుషా సరేననీ ఒక తెలివిగల కుర్రాణ్ణి అతడికి అప్పగించాడు. ఆ కుర్రవాడు రోజూ మంత్ర విద్య నేర్చుకోవడానికి మాంత్రికుడి దగ్గరకు వెళుతూ వుండేవాడు. దారిలో ఒక క్రైస్తవ పండితుడి (సన్యాసి) ఇల్లువుంది. ఈ కుర్రాడు వస్తూపోతూ అతడి దగ్గరకూ వెళ్ళికూర్చునేవాడు. అతడి మాటలు వినేవాడు. అందులో తనకు నచ్చిన విషయాలను స్వీకరించేవాడు. ఇలా ఈ వ్యవహారం నడుస్తూవుంది. ఒక రోజు ఈ కుర్రవాడు వస్తుండగా దారిలో ఒక పెద్ద పులి అతడ్ని

అడ్డగించింది. కుర్రవాడు ఆలోచించాడు. మాంత్రికుడు సత్యవంతుడో, క్రైస్తవ సన్యాసి సత్యవంతుడో ఇవాళ తెలుసుకుంటాను. అతడు ఒక రాయి పులి మీద విసిరి ఇలా అన్నాడు, "ఓ అల్లాహ్! నీ దగ్గర క్రైస్తవ సన్యాసి వ్యవహారం, మాంత్రికుడి వ్యవహారం కన్నా ఉత్తమమూ, ఆమోదయోగ్యమూ అయితే ఈ జంతువుని చంపు. తద్వారా ప్రజలకోసం రాకపోకలు ఆరంభంకాగలవు. దారిలో ప్రయాణించడానికి ప్రజలకు ఎలాంటి ఇబ్బందీ కలుగదు" ఆ పులి చచ్చిపోయింది. కుర్రాడు వెళ్ళి క్రైస్తవ సన్యాసికి ఈ విషయం తెలిపాడు. అందుకు ఆ సన్యాసి ఇలా అన్నాడు. "నాయనా! ఇప్పుడు నీవు ప్రజ్ఞాశాలిగా అనుగ్రహించబడ్డావు. నీవు తప్పక పరీక్షించబడతావు. కాని ఆ సమయంలో నాపేరు వెల్లడించకు".

ఆ కుర్రవాడిని అల్లాహ్ మహిమలు గల వానిగా చేశాడు. ఇతడు ఎవరయినా గ్రుడ్డివానిపై చేయివేసి నిమిరితే అతడికి కంటి చూపు తిరిగి వచ్చేది. కుష్ఠు, బొల్లి మచ్చల వారిపై చేత్తో నిమిరితే వారు సంపూర్ణ ఆరోగ్యవంతులయ్యేవారు. ఈ కుర్రవాడు రోగులకు ఒక షరతు పెట్టేవాడు. వారు అల్లాహ్‌ను విశ్వసిస్తేనే వారికి చికిత్స చేసేవాడు. బాదుషా దర్బారులో ఒక అంధుడు వుండే వాడు. అతడు కూడ అల్లాహ్‌ను విశ్వసించిన మీదట చికిత్స చేయించుకున్నాడు. గ్రుడ్డి వానికి చూపు వచ్చింది. గ్రుడ్డివాడయిన అతడు రాచదర్బారులోకి వెళ్ళి అన్ని వస్తువులు చూడసాగాడు. బాదుషా అడిగాడు నీవు గ్రుడ్డివాడవు కదా, ఎలా చూడగలుగుతున్నావు? "దైవం నాకు చూపును ప్రసాదించాడు" అని అతడు జవాబిచ్చాడు. "నేను నీ దేవుడ్ని కదా?" అని బాదుషా అడిగాడు. అందుకు అతడు 'ఓ బాదుషా! నీవు నా దేవుడివి కావు. నీకూ నాకూ దైవం అల్లాహ్' బాదుషాకి తీవ్ర ఆగ్రహం కలిగి, "అల్లాహ్‌ను తిరస్కరించు నన్ను దేవుడ్నిగా చేసుకో" అన్నాడు. అందుకు అతడు అంగీకరించనందున అతడి తలను రంపంతో రెండు ముక్కలు చేశాడు.

ఇదే విధంగా బాదుషా క్రైస్తవ సన్యాసిని అడిగాడు. నీ దేవుడు ఎవరు? అని, సన్యాసి "అల్లాహ్" అని చెప్పాడు. "అల్లాహ్‌ని తిరస్కరించి నాదైవత్వాన్ని అంగీకరించు లేకుంటే నీ ప్రాణాలు తీస్తానన్నాడు బాదుషా. సన్యాసి ఒప్పుకోలేదు. బాదుషా అతడ్ని రంపంతో శిరస్సు నుండి క్రిందివరకు రెండు భాగాలుగా చీల్చాడు.

బాదుషా సిపాయిలను ఆ కుర్రవాడ్ని కొండ శిఖరం పైకి తీసుకు వెళ్ళండి. అల్లాహ్‌ని తిరస్కరించి నా దైవత్వాన్ని అంగీకరిస్తే వాపసు తీసుకురండి. ఒప్పుకోకపోతే పైనుండి త్రోసి చంపమని ఆజ్ఞాపించాడు. సిపాయిలు కుర్రవాడ్ని కొండ శిఖరంపైకి తీసుకువెళ్ళినప్పుడు, కుర్రవాడు వాళ్ళ మాటలకు ఒప్పుకోక పోయినందు వల్ల వాళ్ళు అతడ్ని పైనుండి క్రిందకు తోసేయాలని భావించారు. కాని ఆ కుర్రవాడు అల్లాహ్‌ను ప్రార్థించాడు. "అల్లాహ్ నాకు సహాయం చెయ్యి" అని. అల్లాహ్ అతడి ప్రార్ధన ఆలకించాడు. కొండ బలంగా వూగసాగింది. సిపాయిలందరూ కొండపైనుండి పడిపోయారు. కుర్రవాడు మాత్రం సురక్షితంగా బాదుషా దగ్గరకు వచ్చాడు. సిపాయిలేరి అని అడగ్గా అల్లాహ్ నాకు తోడ్పడ్డాడు. నీ సిపాయిలు కొండ పైనుండి జారిపడి హతమయ్యారు అని చెప్పాడు.

బాదుషా తిరిగి కొందరు సిపాయిలను ఆజ్ఞాపించాడు. నడిసముద్రంలోకి తీసుకువెళ్ళి అడగండి నీదేవుడు ఎవరు? అల్లాహ్? లేక బాదుషా? అని అడగండి. అల్లాహ్ అని గనక అంటే నడి సముద్రంలో ముంచెయ్యండి. లేక బాదుషా అని గనక ఒప్పుకుంటే వాపసు తీసుకురండి. కుర్రవాడు నా దైవం అల్లాహ్ అని అంటే సిపాయిలు అతడ్ని సముద్రంలోకి విసిరివేయడానికి తయారయ్యారు. కుర్రవాడు అల్లాహ్‌ను "ఓ అల్లాహ్ నాకు తోడ్పడు, దుష్టుల దౌర్జన్యం నుండి కాపాడు". అని ప్రార్ధించాడు. అల్లాహ్ వారి నావను తలక్రిందులు చేశాడు. సిపాయిలందరూ మునిగిపోయ్యారు. కుర్రవాడు దైవానుగ్రహం వల్ల క్షేమంగా బయటపడి తిరిగి బాదుషా దగ్గరకు వచ్చాడు. బాదుషా ఆశ్చర్యంగా, మళ్ళీ ఎలా బతికి బయటపడ్డావని ప్రశ్నించాడు. "అల్లాహ్ నన్ను కాపాడాడు" అని కుర్రవాడు బదులిచ్చాడు. తిరిగి కుర్రవాడే అన్నాడు.

"నీవు ఏ విధంగాను నన్ను చంపలేవు. నేను చెప్పినట్లు చేస్తే నన్ను చంపగలవు. నన్ను చంపే మార్గం ఏమంటే ఒక విశాల మైదానంలో ప్రజలందర్నీ ప్రోగుచేయ్యి, బిస్మిల్లాహి రబ్బుల్ గులామ్ (ఈ కుర్రవాడి దైవం పేరుతో) అంటూ నాపై బాణం వదులు" బాదుషా ఒక విశాల మైదానంలో అందర్నీ పిలిపించాడు. వేల సంఖ్యలో జనం వచ్చారు. కుర్రవాణ్ణి ఒక చెట్టుపై వ్రేలాడ దీశారు. బిస్మిల్లాహి రబ్బుల్‌గులాం (కుర్రవాడి దైవం అయిన అల్లాహ్ పేరుతో) అని పలికి బాదుషా కుర్రవాడిపై బాణం వేశాడు. బాణం కుర్రవాడి కణతకు తగిలింది. కుర్రవాడు తన చెయ్యి కణతపై వుంచుకున్నాడు. అలా అతడి ప్రాణం పోయింది. ఈ దృశ్యాన్ని, అల్లాహ్ పేరు పలకడంలోని శుభాన్ని చూసిన ప్రజలు "మేము కూడ కుర్రవాడి దైవాన్ని విశ్వసిస్తున్నాం" అని ప్రకటించారు. అంటే మాదైవం అల్లాహ్ మాత్రమే. బాదుషా కాదు. మైదానంలో వున్న వారంతా ముస్లింలయిపోయారు. అప్పుడు కొందరు చెప్పారు. "వీళ్ళునీ దైవత్వాన్ని తిరస్కరిస్తున్నారు". అప్పుడు బాదుషా సిపాయిలను ఆజ్ఞాపించాడు. "కూడళ్ళ దగ్గర పెద్ద పెద్ద గోతులు తవ్వి అందులో భగభగ మండే నిప్పులు వేయండి. నా దైవత్వాన్ని తిరస్కరించే వారిని అగ్నిలో సజీవంగా దహనం చెయ్యండి. అల్లాహ్‌ను విశ్వసించిన వారంతా రాసాగారు. ఒక్కొక్కరుగా అగ్నిలో పడి మాడసాగారు. చివరకు ఒక స్త్రీ వచ్చింది. ఆమె ఒడిలో పాలుత్రాగే పసివాడు వున్నాడు. ఆమె భయపడసాగితే ఒడిలో పిల్లవాడు ఆరునెలల పసివాడు మాట్లాడ సాగాడు. "అమ్మా! ఓర్పు వహించు. నీవు ధర్మంపై వున్నావు" ఆ విధంగా తల్లీ పిల్లవాడు అల్లాహ్‌కోసం అగ్నిగుండంలో దూకేశారు. (ముస్లిం)

అనంత కరుణామయుడు, అపార కృపాశీలుడు అయిన అల్లాహ్ పేరుతో

سُوْرَةُ الْبُرُوْجِ مَكِّيَّةٌ (٢٧) (٨٥)

بِسْمِ اللّٰهِ الرَّحْمٰنِ الرَّحِيْمِ

وَالسَّمَآءِ ذَاتِ الْبُرُوْجِ ۙ وَالْيَوْمِ الْمَوْعُوْدِ ۙ وَ شَاهِدٍ وَّمَشْهُوْدٍ ؕ قُتِلَ اَصْحٰبُ الْاُخْدُوْدِ ۙ النَّارِ ذَاتِ الْوَقُوْدِ ۙ اِذْ هُمْ عَلَيْهَا قُعُوْدٌ ۙ وَّهُمْ عَلٰى مَا يَفْعَلُوْنَ بِالْمُؤْمِنِيْنَ شُهُوْدٌ ؕ

అనువాదం : దృఢమయిన శక్తిగల ఆకాశం సాక్షిగా! 1) ఇంకా వాగ్దానం చెయ్యబడిన దినం సాక్షిగా 2) మరియు హాజరు అయ్యేవాడి మరియు హాజరు చేయబడే దాని సాక్షిగా 3) కందకం త్రవ్వేవారు సర్వనాశనం అయ్యారు. 4) అందులో భగభగ మండే ఇంధనం గల అగ్నివుంది 5) వారు వాటి అంచున కూర్చుని వున్నప్పుడు 6) విశ్వాసులపై జరుగుతున్న కఠిన చర్యను చూస్తూ వున్నాడు. 7)

వివరణ : అస్‌హాబ్ ఉఖ్‌దూద్ అంటే కందకం వాళ్ళు. యమన్‌కు చెందిన యూదు బాదుషా జూనవాస్ (990-హిజ్రి 525) నజ్‌రాన్ క్రైస్తవులను మత విభేదం కారణంగా హిజ్రి 523లో పెద్దపెద్ద గోతులు తవ్వించి అందులో పెట్రోలులా మండే వస్తువును వేసి మంట రగిలించాడు. అల్లాహ్‌యే మా ప్రభువు అన్న వారందర్నీ మంటలలో సజీవంగా కాల్చి వేశాడు. విశ్వాసులకు పరీక్షలు ఎదురవుతాయి. సహనం వహించి, నిలకడగా వుంటే ప్రపంచంలో విజయం సాధిస్తారు. పరలోకంలోనూ మోక్షం పొందుతారు.

وَمَا نَقَمُوْا مِنْهُمْ اِلَّاۤ اَنْ يُّؤْمِنُوْا بِاللّٰهِ الْعَزِيْزِ الْحَمِيْدِ ۙ الَّذِيْ لَهٗ مُلْكُ السَّمٰوٰتِ وَالْاَرْضِ ؕ وَاللّٰهُ عَلٰى كُلِّ شَيْءٍ شَهِيْدٌ ؕ

అనువాదం : విశ్వాసులు అత్యంత శక్తిశాలి, ప్రశంసనీయుడు అయిన అల్లాహ్‌ను విశ్వసించడం వారికి రుచించలేదు. 8) ఇంకా భూమ్యాకాశాలలో ఎవరి సార్వభౌమాధికారం అయితే వుందో. అన్ని విషయాలను తెలిసిన వాడో 9) విశ్వాసులైన స్త్రీ, పురుషులను కష్టాలపాలు చేశారు. అందుకు పశ్చాత్తాపం ప్రకటించ లేదు. కాబట్టి నిశ్చయంగా వారికి నరకంలో

إِنَّ الَّذِينَ فَتَنُوا الْمُؤْمِنِينَ
وَالْمُؤْمِنٰتِ ثُمَّ لَمْ يَتُوبُوا فَلَهُمْ عَذَابُ جَهَنَّمَ وَلَهُمْ عَذَابُ
الْحَرِيقِ۝إِنَّ الَّذِينَ آمَنُوا وَعَمِلُوا الصّٰلِحٰتِ لَهُمْ جَنّٰتٌ
تَجْرِي مِن تَحْتِهَا الْأَنْهٰرُ ۚ ذٰلِكَ الْفَوْزُ الْكَبِيرُ۝إِنَّ
بَطْشَ رَبِّكَ لَشَدِيدٌ۝إِنَّهُ هُوَ يُبْدِئُ وَيُعِيدُ۝وَهُوَ
الْغَفُورُ الْوَدُودُ۝ذُو الْعَرْشِ الْمَجِيدُ۝فَعَّالٌ لِّمَا
يُرِيدُ۝هَلْ أَتٰىكَ حَدِيثُ الْجُنُودِ۝فِرْعَوْنَ وَثَمُودَ۝

శిక్షవుంది. ఇంకా మంటల్లో కాల్చినందుకు కూడాను 10) నిశ్చయంగా పుణ్యకార్యాలు చేసిన వారికి ఆ తోటలు వున్నాయి. వాటిక్రింద కాలువలు ప్రవహిస్తున్నాయి. ఇదే గొప్ప విజయం 11) నిస్సందేహంగా నీ ప్రభువు పట్టు చాలా గట్టిది. 12) మొదటి సారి పుట్టించేదీ ఆయనే, తిరిగి మరోసారి పుట్టించేదీ ఆయనే 13) ఆయన గొప్ప క్షమాప్రదాత, అమితంగా ప్రేమించే వాడు 14) ఆయన దైవ పీఠానికి యజమాని, గొప్ప వైభవం కలవాడు 15) తాను కోరింది చేసివేస్తాడు. 16) మీకు సైన్యాల కబురు అందినదా? 17) ఫిరాన్ మరియు సమూద్ సైన్యాల కబురు 18)

వివరణ : మక్కావారు సమూద్, ఫిరౌన్ జాతుల చరిత్ర గుర్తుచేసుకోవాలి. వారు విశ్వాసులను ఏడ్పించారు. బాధలు పెట్టారు. చివరకు అల్లాహ్ వారిని సర్వనాశనం చేశాడు. విశ్వాసులు సహనం పాటించినందువల్ల అల్లాహ్ వారికి ఇహపరాలలో విజయం ప్రసాదించాడు.

بَلِ الَّذِينَ كَفَرُوا فِي تَكْذِيبٍ۝وَاللّٰهُ مِن وَرَائِهِم
مُّحِيطٌ۝بَلْ هُوَ قُرْآنٌ مَّجِيدٌ۝فِي لَوْحٍ مَّحْفُوظٍ۝

అనువాదం : కాని, తిరస్కారులు ధిక్కారం కొనసాగించారు. 19) అల్లాహ్ వారిని అన్ని వైపుల నుండి చుట్టుముట్టి వున్నాడు. 20) తిరస్కారులు ధిక్కరించినందువల్ల ఖుర్ఆన్‌కు ఏమీ నష్టంలేదు. అదొక ఘనత గల గ్రంథం 21) సురక్షితమైన చోట వ్రాయబడి వుంది. 22)

వివరణ : తిరస్కారులు, ముష్రికులపై విచారంకలుగుతుంది. వారు నిరంతరం, ఖుర్ఆన్‌ను దాని సందేశాన్ని తిరస్కరిస్తున్నారు. వాస్తవానికి ఖుర్ఆన్ దైవ గ్రంథం. దాని సందేశం సత్యసందేశం, ఖుర్ఆన్ కధాకాలక్షేపాల పుస్తకం కాదు. కవిత్వ గ్రంధమూ కాదు. అది హితబోధనిచ్చే గ్రంథం. దానితో ప్రయోజనం పొందాలి. దాని వచనానికి ప్రాముఖ్యత నివ్వాలి.

# సూరయె తారిఖ్

మక్కాలో అవతరించబడినది

17 ఆయతులు 1రుకూ వున్నాయి.

ఈ సూరా మక్కాలో అవతరించబడింది. దైవప్రవక్త (సల్లం) మక్కావారికి పరలోకం వస్తుందన్న వార్తను వినిపిస్తు లెక్క చెప్పవలసి వుంటుందన్న నమ్మకం కలిగిస్తున్నారు. ఆ సమయంలో ఈ సూరా అవతరించబడింది. తిరస్కారులు, ముష్రికులు ఈ సందేశాన్ని ఎగతాళి చేస్తూ పరలోకం ఎంతమాత్రం రాదు. లెక్కలు ఇవ్వవలసిన పనీలేదు అన్నారు. జవాబుగా అల్లాహ్ సెలవిచ్చాడు. పరలోకం (అంతిమ దినం) తప్పక వస్తుంది లెక్కలు తీసుకోవడమూ తప్పక జరుగుతుంది. అందుకు రుజువుగా అల్లాహ్ ఇలా అన్నాడు. "ఆకాశంలో మెరుస్తున్న నక్షత్రాల వంక చూడటం లేదా? ఈ నక్షత్రాలు కోట్లాదిగా వున్నాయి. అసలుకి ఇవి మనుష్యుల కర్మల వైపు చూస్తున్న కళ్ళు. ఇవి కాపలా దారులు, గూఢాచారులునూ. రాత్రి చీకటిలో మనిషి చీకట్లో తననెవ్వరూ చూడటం లేదని భావించి పాపంచేస్తాడు. అయితే అప్పుడు కోట్లాది నక్షత్రాలు అతడి వంక చూస్తువుంటాయి. అంతిమ దినాన దైవ దర్బారులో ఓ అల్లాహ్ ఈ వ్యక్తి రాత్రి పాపం చేస్తూ వుండగా మేము చూశామని సాక్ష్యమిస్తాయి.

లక్షలాది కోట్లాది సాక్షాలు న్యాయస్థానంలో ఓ అల్లాహ్! ఈ వ్యక్తి రాత్రి పాపం చేస్తుండగా చూశామని సాక్ష్యమిస్తాయి. ఒక న్యాయస్థానంలో లక్షలాది సత్యవంతులయిన సాక్షులు సాక్ష్యం పలికితే నేరస్తుడు శిక్షనుండి ఎలా తప్పించుకోగలడు? మరి రాత్రి వేళ ఇంతమంది కావలి వాళ్ళు గూడచారులు వుంటే, పగలు ఎంతమంది కావలివాళ్ళు వుంటారో అంచనా వెయ్యండి. ఇంకా కిరామన్, కాతిబీన్ లను ప్రతి మనిషి వెంట వుంచాడు అల్లాహ్. ఒక దూత పుణ్యాన్ని, మరొక దూత పాపాన్నీ వ్రాస్తున్నారు. ఇంకా మన కాళ్ళూ చేతులూ, కళ్ళూ చెవులు, అన్నీ సాక్ష్యమిస్తాయి. మనం చేసిందంతా వివరిస్తాయి. మరి మనం పాపం చేసి శిక్షనుండి ఎలా తప్పించుకోగలం? మనిషి వెనుక ఇంత మంది కావలివాళ్ళు గూఢాచారులూ నియమించబడటానికి గల కారణం, అంతిమ దినాన అతడి సత్కర్మలకు బహుమానం, దుష్కర్మలకు శిక్షా ఇవ్వబడాలి.

మరణించిన తర్వాత మనిషిని అల్లాహ్ తిరిగి పుట్టించగలడు. అల్పమైన ఒక నీటి బిందువుతో, నడిచే, తిరిగేవాడు ఆలోచించే, అర్థం చేసుకునే వాడు. కారు, రైలు, విమానం వంటి వస్తువులు తయారు చేసే మనిషిని దైవం పుట్టించగలిగినప్పుడు చనిపోయిన ఒక మనిషిని తిరిగి పుట్టించడం అతడికి సాధ్యం కాదా? దైవం మనిషిని మొదటి సారి పుట్టించినప్పుడు రెండవసారి పుట్టించడం ఎందుకు సాధ్యం కాదు? నిశ్చయంగా అల్లాహ్ మానవుడ్ని బ్రతికించగలడు. ఆయన గొప్ప శక్తిశాలి. అద్భుతాలను సృష్టించేవాడు. ఖుర్ఆన్ చెప్పిన విషయం నిర్ణయాత్మకమైనది. దైవం మానవుడ్ని తిరిగి బ్రతికిస్తాడు. లెక్క తీసుకుంటాడు. పుణ్యాశీలి అయితే అతడికి స్వర్గం, పాపి అయితే నరకం లభిస్తాయి. అందుకు రుజువు ఇలా వుం ది.ఏ విధంగానయితే సముద్రపు నీరు ఆవిరిగా మారి పైకి వెళ్ళిపోతుందో తిరిగి వర్షంగా భూమిపైకి తిరిగి వచ్చేస్తుందో ఇదే విధంగా మనిషి అల్లాహ్ వద్ద నుండి వచ్చాడు. తిరిగి ఒక నాడు అల్లాహ్ దగ్గరకు వెళ్ళిపోతాడు. ఏ విధంగా భూమి చీల్చబడినప్పుడు మొక్క బయటికి వస్తుందో, ఇంకా భూమి విచ్చుకున్నప్పుడు నీటి వూట వెలువడుతుందో అదే విధంగా ఒక రోజు వస్తుంది. భూమి చీల్చబడుతుంది. భూమిలో ప్రకంపనం జరిగినప్పుడు చనిపోయిన వారంతా బ్రతికించబడి భూమిలోనుండి బయటకు వస్తారు. అందుకోసమే భూమిని చీలిపొయ్యేదీ, చీలిక గలదీ అన్నారు.

ఖుర్‌ఆన్ అల్లాహ్ గ్రంథం. అది సురక్షితమైన ప్రదేశం నుండి అవతరించబడిన గొప్ప గ్రంథం. ఖుర్‌ఆన్ పేర్కొంటున్న లెక్కల దినం, అంతిమ దినం రావటం తథ్యం. సుస్పష్టం నిర్ణయాత్మకం అయిన విషయం. దానిని పరిహాసంగా తలచకండి. మామూలు విషయంగా భావించకండి. అంతిమ దినం ప్రాముఖ్యాన్ని గుర్తించండి. దాని పట్ల శ్రద్ధ వహించండి. అందుకు తయారీ చేయండి. అంతిమ దినాన్ని విశ్వసించండి. సదాచరణ చేయండి. దురాచరణ విడనాడండి. మీరు గనక ప్రపంచాన్ని గురించి మాత్రమే ఆలోచించి, అంతిమ దినాన్ని (పరలోకాన్ని) మరచిపోతే నిస్సందేహంగా సర్వనాశనం అవుతారు.

అనంత కరుణామయుడు, అపార కృపాశీలుడు అయిన అల్లాహ్ పేరుతో

(٨٦) سُوْرَةُ الطَّارِقِ مَكِّيَّةٌ (٣٦)

بِسۡمِ اللّٰهِ الرَّحۡمٰنِ الرَّحِيۡمِ

وَالسَّمَآءِ وَالطَّارِقِ ۙ وَمَآ اَدۡرٰكَ مَا الطَّارِقُ ۙ النَّجۡمُ
الثَّاقِبُ ۙ اِنۡ كُلُّ نَفۡسٍ لَّمَّا عَلَيۡهَا حَافِظٌ ؕ فَلۡيَنۡظُرِ
الۡاِنۡسَانُ مِمَّ خُلِقَ ؕ خُلِقَ مِنۡ مَّآءٍ دَافِقٍ ۙ يَّخۡرُجُ مِنۡۢ
بَيۡنِ الصُّلۡبِ وَالتَّرَآئِبِ ؕ اِنَّهٗ عَلٰى رَجۡعِهٖ لَقَادِرٌ ؕ
يَوۡمَ تُبۡلَى السَّرَآئِرُ ۙ فَمَا لَهٗ مِنۡ قُوَّةٍ وَّلَا نَاصِرٍ ؕ وَالسَّمَآءِ
ذَاتِ الرَّجۡعِ ۙ وَالۡاَرۡضِ ذَاتِ الصَّدۡعِ ۙ اِنَّهٗ لَقَوۡلٌ
فَصۡلٌ ۙ وَّمَا هُوَ بِالۡهَزۡلِ ؕ اِنَّهُمۡ يَكِيۡدُوۡنَ كَيۡدًا ۙ
وَّاَكِيۡدُ كَيۡدًا ۚ فَمَهِّلِ الۡكٰفِرِيۡنَ اَمۡهِلۡهُمۡ رُوَيۡدًا

**అనువాదం :** ఆకాశం సాక్షి! మరియు రాత్రిళ్ళు వచ్చే 1) రాత్రిళ్ళు వచ్చేవి ఏమిటో మీకు తెలుసా? 2) అవి మెరిసే నక్షత్రాలు 3) కావలివాడు ఎవరూ లేని మనిషి ఎవరూ లేరు అంటే ప్రతి ఒక్కరిపై ఒక కావలివాడు వున్నాడు. ఒక గూఢచారి వెన్నంటి వున్నాడు. 4) తాను ఏవస్తువుతో పుట్టించబడ్డాడో మనిషి ఆలోచించాలి 5) ఎగసిపడే నీటితో పుట్టించబడ్డాడు 6) అది వెన్నెముక మరియు ప్రక్కటెముకల మధ్య నుండి వస్తుంది 7) నిస్సందేహంగా అల్లాహ్ అతడ్ని తిరిగి పుట్టించే శక్తి గలవాడు 8) ఏ రోజు మనసులలోని మర్మాలు పరిశీలించబడతాయో 9) అప్పుడు అతని వద్ద ఎటువంటి శక్తీ వుండదు. సహాయం ఎవరూ చేయరు 10) మరియు వర్షాన్ని కురిపించే ఆకాశం సాక్షి! 11) మరియు చీలిపోయే భూమి సాక్షి! 12) ఇది నిర్ణయాత్మక విషయం 13) నవ్వులాట కాదు అంటే అంతిమ దినం రావడం నిర్ణీతం. ఇది ఇక వాస్తవం. వీరు అంటే తిరస్కారులు మాయోపాయం పన్నుతున్నారు. 15) నేనూ ఒక ఎత్తుగడ వేస్తున్నాను 16) ఓ ప్రవక్తా! తిరస్కారులకు నీవు కొన్ని దినాల వ్యవధినివ్వు 17)

# సూరతుల్ ఆలా

మక్కాలో అవతరించబడింది.

19 ఆయతులు ఒక రుకూ వున్నాయి.

ఈ సూరా మక్కాలో అవతరించబడినది. ప్రారంభ సూరాలలో ఒకటి. ఆయన ఖుర్‌ఆన్‌ను గ్రహించడంలో, ఎక్కడయినా ఏదయినా ఆయత్‌ను మరచిపోతానేమో అన్న సందిగ్ధంలో వున్నారు. అల్లాహ్ ఆయనకు ఖుర్‌ఆన్‌ను శ్రద్ధగా వినండి. మీకు కంఠస్తం చేయించడం, అర్థాన్ని వివరించడం అల్లాహ్ బాధ్యత. మీరు అందుకోసం ఆలోచించకండి అని ఓదార్చాడు. దీనిలోని అంశం పరలోక విజయం. ఖుర్‌ఆన్ రూపంలో ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం పై అవతరించబడిన హితబోధను స్వీకరించిన వారికి పరలోక విజయం లభిస్తుంది.

**విశిష్టత :** ముక్తసరిగానే వున్నప్పటికీ ఈ సూరాతౌహీద్ (ఏకత్వం), రిసాలత్ (దైవదౌత్యం), మరియు ఆఖిరత్ (పరలోకం) అనే అంశాలపై ఆధారపడివుంది. అందువల్ల ఈ సూరాను శుక్రవారం మరియు పండుగల సందర్భంగా పఠించడానికి తగినదిగా చెప్పబడింది. అందుచేత దైవ ప్రవక్త (సల్లం) శుక్రవారం మరియు పండుగ దినాలలో సబ్బిహిస్మ రబ్బికల్ ఆలా మరియు హల్అతాక హదీసుల్ గాషియ (అంటే సూరతుల్ ఆలా మరియు సూరహ్ గాషియా పఠించే వారని ఒక హదీసులో పేర్కొనబడింది. (ముస్లిం)

అనంత కరుణామయుడు, అపార కృపాశీలుడు అయిన అల్లాహ్ పేరుతో

سُورَةُ الْأَعْلَىٰ مَكِّيَّةٌ (٨٧) (٨)

بِسْمِ اللَّهِ الرَّحْمَٰنِ الرَّحِيمِ

سَبِّحِ اسْمَ رَبِّكَ الْأَعْلَى ۝ الَّذِي خَلَقَ فَسَوَّىٰ ۝ وَالَّذِي
قَدَّرَ فَهَدَىٰ ۝ وَالَّذِي أَخْرَجَ الْمَرْعَىٰ ۝ فَجَعَلَهُ غُثَاءً
أَحْوَىٰ ۝

**అనువాదం :** ఓ ప్రవక్తా! పరమోన్నతుడయిన నీ ప్రభువు పవిత్రతను వెల్లడించు. ఆయన ప్రతి దోషం నుండి పవిత్రుడు అని 1) ఎవరైతే పుట్టించాడో, తగినట్లుగా చేశాడో 2) ఎవరైతే ప్రణాళికారచన చేశాడో, మార్గ దర్శకం చేశాడో 3) ఎవరైతే వృక్షజాలాన్ని పండించాడో 4) ఇంకా వాటిని దట్టంగా సస్యశ్యామలం చేశాడో 5)

**వివరణ :** ఓ ప్రవక్తా! ఆందోళనపడకు అల్లాహ్ నీకు తప్పక సహాయం చేస్తాడు. నీ ప్రభువు మహిమగలవాడు. నేర్పుగలవాడు. సకల సృష్టికీ సార్వభౌముడు. ఎటువంటి దోషమూ లేనివాడు. లోపమూ లేనివాడు.

ఆయన నీకు సహాయం తప్పక చేస్తాడు. ఒక నాడు నీవు సఫలుడవు కాగలవు. ఏ విధంగా అల్లాహ్ మానవుడ్ని ఒక బిందువు నుండి క్రమంగా వృద్ధిపరచి ఒక మనిషిగా చేశాడో, ఏ విధంగా భూమిలోని మొలక మామూలుగా బలహీనంగా వుండి దైవ సహాయం వల్ల క్రమంగా పెరిగి పచ్చని ఆకులతో మహావృక్షం అయిపోతుందో, అదే విధంగా ఇస్లాం దైవ కృపవల్ల క్రమంగా వృద్ధి చెందుతుంది. నలువైపులా ఇస్లాం వాణి ప్రతిధ్వనిస్తుంది. ఈ సూరాలోనూ దీని తర్వాత వచ్చిన సూరాలలో దాదాపు పది సూరాలలో అల్లాహ్‌చే ఇస్లాం వృద్ధి చెందే సఫలమయ్యే శుభవార్త ఇవ్వబడింది.

سَنُقْرِئُكَ فَلَا تَنسَىٰ ۝ إِلَّا مَا شَاءَ اللَّهُ ۚ إِنَّهُ
يَعْلَمُ الْجَهْرَ وَمَا يَخْفَىٰ ۝ وَنُيَسِّرُكَ لِلْيُسْرَىٰ ۝ فَذَكِّرْ
إِن نَّفَعَتِ الذِّكْرَىٰ ۝ سَيَذَّكَّرُ مَن يَخْشَىٰ ۝ وَ
يَتَجَنَّبُهَا الْأَشْقَى ۝ الَّذِي يَصْلَى النَّارَ الْكُبْرَىٰ ۝ ثُمَّ
لَا يَمُوتُ فِيهَا وَلَا يَحْيَىٰ ۝

**అనువాదం :** ఓ ప్రవక్తా! (సల్లం) మేము నిన్ను చదివింప చేస్తాము. ఆ తర్వాత నీవు మరచిపోవు. 6) కాని అల్లాహ్ కోరినది, ఆయన బహిరంగ విషయాన్ని, గోప్యమయిన విషయాన్ని ఎరుగు. 7) మేము నీకు సులభ విధానాన్ని (అవలంబించే) సద్బుద్ధి నిస్తాము 8) కాబట్టి నీవు హితబోధ చెయ్యి, హితబోధ చెయ్యడం గనక మేలయితే 9) భయపడేవాడు హితబోధను స్వీకరిస్తాడు. 10) భయపడని దౌర్భాగ్యుడు మొగం తిప్పుకుంటాడు. 11) నరకంలోని పెద్ద అగ్ని గుండంలో ప్రవేశిస్తాడు. 12) ఇక అక్కడ చావనూ చావడు, బ్రతకనూ బ్రతకడు 13)

**వివరణ :** ఓ ముహమ్మద్ (సల్లం)! సత్యవిరోధులు, మంకు పట్టు పట్టేవారు, అయినవారి పట్ల అంతగా శ్రద్ధ వహించకండి. ఇటువంటి వారు సత్యాన్ని స్వీకరించరు. వారు ముస్లింలు కారు. పైగా దైవ శిక్షకు భయపడేవారు, పరలోకచింత కలవారు సత్యాన్ని స్వీకరిస్తారు. ముస్లింలమయిన మనకూ ఇందులో గుణపాఠం వుంది. మనమూ అల్లాహ్‌కు భయపడటంలేదు. పరలోకచింత మనకు లేకపోయింది. ఫజర్, జొహర్, అసర్ మగిరిబ్ ఇషా నమాజులు చదవడం లేదు. అల్లాహ్‌కు భయపడక

పోతే పరలోకంలో మన పరిస్థితి ఏమిటి? భయపడి జీవితం గడిపేవారికి ఆయన్ని ఆరాధించే వారికి మాత్రమే సాఫల్యం లభిస్తుంది. దైవ భయం లేని హృదయం, మృతహృదయం. ఎవరి జీవితంలోనయితే దైవభయం, భీతి ఉండదో అది కాఫిర్ జీవితం మాత్రమే కాని ఒక ముస్లిం జీవితం కాజాలదు. మనం ఎటువంటి జీవితం గడుపుతున్నామో మనమే ఆలోచించుకోవాలి.

قَدْ اَفْلَحَ مَنْ تَزَكّٰى ۙ وَ
ذَكَرَاسْمَ رَبِّهٖ فَصَلّٰى ۙ بَلْ تُؤْثِرُوْنَ الْحَيٰوةَ الدُّنْيَا ۙ
وَالْاٰخِرَةُ خَيْرٌ وَّاَبْقٰى ۙ اِنَّ هٰذَا لَفِى الصُّحُفِ الْاُوْلٰى ۙ
صُحُفِ اِبْرٰهِيْمَ وَمُوْسٰى

అనువాదం : నిస్సందేహంగా పవిత్రతను అవలంబించిన వాడు సఫలుడయ్యాడు. అంటే షిర్క్, బిద్అత్‌ల నుండి, అజ్ఞానం, అలసత్వాల నుండి తప్పించుకున్నవాడు 14) తన ప్రభువును స్మరిస్తూవుండే వాడు, నమాజ్ చేసినవాడు 15) కాని మీరు ప్రాపంచిక జీవితానికే ప్రాముఖ్యత నిస్తున్నారు 16) వాస్తవానికి పరలోకం, ఉత్తమమైనది మరియు మిగిలి వుండేది. 17) ఈ విషయం మునుపటి సహీఫాలలో కూడ ప్రస్తావించబడింది 18) ఇబ్రాహీం, మూసా అలై సహీఫాలలో కూడా. 19)

**వివరణ :** పవిత్రతను అవలంబించిన వారు అంటే సత్యాన్ని స్వీకరించి, దాని ప్రకారం ఆచరించినవారు, అల్లాహ్‌కు భయపడుతూ జీవితం గడపిన వారు, అంతిమ దినానికి సన్నాహాలలో సదాచారణ చేస్తుండిన వారు. ఇటువంటి వారికే సఫలవంతమయిన జీవితం. తిరస్కారులు బహుదైవారాధకులు అపవిత్రులు ఎందుకంటే వారు ప్రాపంచిక వ్యామోహం, కోరికల వ్యామోహం, ధన వ్యామోహం, భూములు, జాగీర్ల వ్యామోహంలో చిక్కుకున్నారు. ప్రపంచమూ, ప్రాపంచిక జీవితం పట్ల వ్యామోహం తప్ప, అల్లాహ్ పట్ల, పరలోకం పట్ల ఎటువంటి ఆసక్తి, అభిరుచీ ఏమాత్రమూ లేవు. అల్లాహ్ కన్న మిన్నగా ఇతరుల పట్ల కోరిక కలిగి వుండటం మలినం. పరలోకం కన్నా ప్రాపంచికతకు ప్రాముఖ్యతనివ్వడం మలినం దైవప్రవక్త సల్లం విధానాన్ని విడనాడి మరో విధానాన్ని ఇష్టపడటం మలినం. అల్లాహ్ ఆదేశానికి భిన్నంగా కోరికల ప్రకారం నడుచుకోవటం మలినం. కాబట్టి తనను తాను మలినం నుండి పవిత్రం చేసుకున్నవాడే సఫలుడయిన మానవుడు. తనను తాను పవిత్రవంతం చేసుకోని వాడు ప్రపంచంలోనూ పరలోకంలోనూ విఫలుడవుతాడు.

# సూరతుల్ గాషియ

మక్కాలో అవతరించబడింది.

26 ఆయతులు, ఒక రుకూ వున్నాయి.

గాషియ అంటే ఒక భయంకరమైన అందరిపై ఆవహించే ఉపద్రవం. అంతిమ దినపు సర్వతోముఖమయిన ఉపద్రవానికి గాషియ అనే పదం వాడబడింది.

ఈ సూరా మక్కా జీవితపు ఆరంభ కాలంలో అవతరించబడింది. సూరతుల్ ఆలాలో స్వర్గం, నరకాల ప్రస్తావన ముక్తసరిగా వుంది. కాని ఈ సూరాలో వివరంగా వుంది. చర్చనీయాంశం శిక్షాబహుమానాలు. సద్వర్తనులు సఫలురయి స్వర్గంలో ప్రవేశిస్తారు. దుర్వర్తనులు నరకంలో ప్రవేశిస్తారు. ఈ అంశాన్ని అర్థంచేసుకోవడానికి, దృష్టిలో వుంచుకోవలసిన విషయం ఏమంటే, ఆరంభ కాలంలో దైవప్రవక్త (సల్లం) ప్రచారం ముఖ్యంగా రెండు విషయాల గురించి చేశారు. ఒకటి తౌహీద్, రెండు ఆఖిరత్. మక్కావాసులు ఈ రెండు విషయాలనూ తిరస్కరించసాగారు. ఈ నేపథ్యాన్ని అర్థంచేసుకున్న తర్వాత ఈ సూరాలోని అంశాన్ని, వివరణాశైలినీ గమనించండి. ఇందులో ఏమరుపాటులో పడిపోయినవారిని

హెచ్చరించడానికి వారికి అకస్మాత్తుగా ఒక ప్రశ్న వేయబడింది. మీకు ఆ సమయం గురించి ఏమయినా తెలుసా? ప్రజలందరినీ చుట్టుముట్టే ఆపద వచ్చిపడుతుంది. ఆ వెంటనే అప్పుడు మానవులందరూ రెండు సమూహాలుగా విభజించబడతారు. సద్వర్తనులు ఒక వైపు దుర్వర్తనులు మరోవైపు. సద్వర్తనులు స్వర్గంలో ప్రవేశించి సుఖసంతోషాలతో వుంటారు. దుర్వర్తనులు నరకంలో ప్రవేశించి బాధాకరమైన శిక్షలో ఏడ్చుతూ పెడబొబ్బలు పెడుతూ ఉంటారు.

అనంత కరుణామయుడు, అపార కృపాశీలుడు అయిన అల్లాహ్ పేరుతో

(٨٨) سُوْرَةُ الْغَاشِيَةِ مَكِّيَّةٌ (٦٨) — اٰيَاتُهَا ٢٦ — رُكُوْعُهَا ١

بِسْمِ اللّٰهِ الرَّحْمٰنِ الرَّحِيْمِ

هَلْ اَتٰىكَ حَدِيْثُ الْغَاشِيَةِ ۝١ وُجُوْهٌ يَّوْمَئِذٍ خَاشِعَةٌ ۝٢
عَامِلَةٌ نَّاصِبَةٌ ۝٣ تَصْلٰى نَارًا حَامِيَةً ۝٤ تُسْقٰى مِنْ
عَيْنٍ اٰنِيَةٍ ۝٥ لَيْسَ لَهُمْ طَعَامٌ اِلَّا مِنْ ضَرِيْعٍ ۝٦ لَّا يُسْمِنُ
وَلَا يُغْنِيْ مِنْ جُوْعٍ ۝٧

**అనువాదం :** చుట్టుముట్టే ఆపద గురించిన వార్త మీకు చేరిందా? 1) ఆ రోజున కొన్ని ముఖాలు చెదిరిపోయి వుంటాయి. 2) వాడిపోయి అలసిసొలసి వుంటాయి. 3) భగ భగ మండే అగ్నిలో ప్రవేశిస్తాయి. 4) సలసల కాగే వూటలనీరు వారికి త్రాపించబడుతుంది 5) తినడానికి చెట్ల ముళ్ళు వుంటాయి. 6) అవి బలాన్నీ కలిగించవు, ఆకలినీ తీర్చవు. 7)

**వివరణ :** ప్రజలకు ప్రవక్త (సల్లం) ఎంతో నచ్చ చెప్పారు. అంతిమ దినం రానుంది. అందుకు సన్నాహాలు చేసుకోండి. సన్నాహం అంటే మనిషి సత్కర్మలు చేయాలి. దుష్కర్మలు విడనాడాలి.

وُجُوْهٌ يَّوْمَئِذٍ نَّاعِمَةٌ ۝٨
لِّسَعْيِهَا رَاضِيَةٌ ۝٩ فِيْ جَنَّةٍ عَالِيَةٍ ۝١٠ لَّا تَسْمَعُ فِيْهَا
لَاغِيَةً ۝١١ فِيْهَا عَيْنٌ جَارِيَةٌ ۝١٢ فِيْهَا سُرُرٌ مَّرْفُوْعَةٌ ۝١٣
وَّاَكْوَابٌ مَّوْضُوْعَةٌ ۝١٤ وَّنَمَارِقُ مَصْفُوْفَةٌ ۝١٥ وَّزَرَابِيُّ
مَبْثُوْثَةٌ ۝١٦

**అనువాదం :** కొన్నిముఖాలు ఆ రోజున సంతోషంతో వెలిగిపోతూ వుంటాయి. 8) తమ కర్మల ప్రతిఫలం పట్ల సంతోషంతో వుంటారు. 9) వైభవోపేతమైన స్వర్గంలో వుంటారు. 10) అక్కడ వారు వ్యర్థమైన మాట ఏదీ వినరు 11) అందులో సెలయేళ్ళు ప్రవహిస్తూ వుంటాయి 12) అందులో ఎత్తయిన ఆసనాలు వుంటాయి. 13)మరియు పాత్రలు క్రమ పద్ధతిలో పెట్టబడి వుంటాయి. 14) దిండ్లు వరుసలుగా పేర్చబడి వుంటాయి. 15) తివాసీలు పరచబడి వుంటాయి. 16)

**వివరణ :** ప్రవక్త మాటను విని ప్రపంచంలో సత్కర్మలు చేస్తూవున్న వారు స్వర్గంలో ప్రవేశించి సుఖసంతోషాలతో జీవితం గడుపుతారు.

اَفَلَا يَنْظُرُوْنَ اِلَى الْاِبِلِ كَيْفَ خُلِقَتْ ۝١٧ وَ
اِلَى السَّمَآءِ كَيْفَ رُفِعَتْ ۝١٨ وَاِلَى الْجِبَالِ كَيْفَ
نُصِبَتْ ۝١٩ وَاِلَى الْاَرْضِ كَيْفَ سُطِحَتْ ۝٢٠

**అనువాదం :** వీరు ఒంటెలను చూడరా? అవి ఎంత చిత్రంగా పుట్టించ బడ్డాయో 17) మరియు ఆకాశం వైపు అది ఎంత ఎత్తుగా చేయబడిందో 18) ఇంకా పర్వతాలను, అవి ఏ విధంగా నిలబెట్టబడ్డాయో 19) ఇంకా భూమివైపు ఏవిధంగా పరచబడిందో 20)

**వివరణ :** మక్కా తిరస్కారులను ప్రశ్నించడం జరిగింది. మీరు తౌహీద్‌ను తిరస్కరిస్తున్నారు. ఆఖిరత్‌ను తిరస్కరిస్తున్నారు. మీరు ఒంటెవైపు చూడలేదా, దాని గురించి ఆలోచించ లేదా? అది ఎప్పుడూ మీ వెంట వుంటుంది మీకు సేవ చేస్తుంది. ప్రయాణంలో మీకు తోడ్పడుతుంది. మీ బరువులు మోస్తుంది. ఒంటెపాలు మీరు త్రాగుతారు. దాని మాంసాన్ని మీరు తింటారు. దాని వెంట్రుకలతో మీ వస్త్రాలు చేస్తారు. దాని చర్మంతో మీరు యిల్లు నిర్మించుకుంటారు. అది ఎనిమిదేసి రోజులు తినకుండా వుంటుంది. అంత పెద్దదీ, బలం కలదీ అయినప్పటికీ మీకు బానిసగా, విధేయత కలదిగా చేయబడింది. కాస్త ఆలోచించండి, ఒంటెను ఇన్ని ప్రత్యేకతలు గలదిగా ఇంత విశ్వాస పాత్రమైనదిగా మీకు విధేయత కలదిగా చేసింది ఎవరు? అల్లాహ్‌యే కదా! మరి అల్లాహ్‌కు కృతజ్ఞత చూపరెందుకు?

ఇంకా అల్లాహ్ సెలవిచ్చాడు, "మీరు ఆకాశం వైపు ఎందుకు చూడరు? ఇంత విశాలంగా, కోట్లాది మైళ్ళ మేరకు విస్తరించి, ఎటువంటి స్తంభాలు, గోడలు లేకుండా, ఎంతో ఎత్తుగా కోట్లాది మైళ్ళ హద్దు దాటి పోయింది. ఇంకా ఆకాశంలో సూర్యచంద్రులు నక్షత్రాలు సృష్టించాడు. ఇంకా ఆకాశం నుండి వర్షం కురిపిస్తాడు. ఇంత ఎత్తైన, పెద్ద ఆకాశాన్ని సృష్టించిన వాడు అయిదడుగుల మనిషిని తిరిగి బ్రతికించలేడా? ఆయన శక్తి, ఆయన నేర్పరితనాలను పరిశీలించి నిర్ణయించండి. అల్లాహ్ తిరిగి బ్రతికించగలడని లెక్కతీసుకోగలడని మీ మనస్సాక్షి చెబితే ఇక జాగ్రత్తగా జీవితం గడపండి. పాపాలను విడనాడి, సదాచరణ చెయ్యండి. తద్వారా అల్లాహ్ మీ పట్ల అంగీకరించగలడు. ఇదే విధంగా మనం పర్వతాల వైపు, భూమివైపు అవి ఎలా సృష్టించబడ్డాయో మనకు ఏ విధంగా ప్రయోజనం చేకూరుస్తున్నాయో చూడాలి. కాని మనం వాటిని చూసి గుణపాఠం నేర్చుకోవడం లేదు. ఎంత విచారకర విషయం?

فَذَكِّرْ إِنَّمَآ
أَنتَ مُذَكِّرٌ ﴿٢١﴾ لَّسْتَ عَلَيْهِم بِمُصَيْطِرٍ ﴿٢٢﴾ إِلَّا مَن
تَوَلَّىٰ وَكَفَرَ ﴿٢٣﴾ فَيُعَذِّبُهُ ٱللَّهُ ٱلْعَذَابَ ٱلْأَكْبَرَ ﴿٢٤﴾ إِنَّ
إِلَيْنَآ إِيَابَهُمْ ﴿٢٥﴾ ثُمَّ إِنَّ عَلَيْنَا حِسَابَهُم ﴿٢٦﴾

**అనువాదం :** ఓ ప్రవక్తా! నీ పని హితబోధ చెయ్యడమే. 21) వారిపై బలవంతం చేయడం కాదు. 22) అయితే మీ మాటకు మొహంచాటేసే మీ మాట వినని వాడికి 23) అల్లాహ్ బాధాకరమైన శిక్ష విధిస్తాడు 24) నిశ్చయంగా వారు మా వద్దకు మరలి రావలసి వుంది 25) ఇక వారి లెక్క తీసుకోవలిసిన బాధ్యత మాపైనే వుంది. అంటే మేము వారి లెక్క తీసుకుంటాము. 26)

**వివరణ :** ఇప్పుడు అల్లాహ్ తన ప్రవక్తతో అంటున్నాడు. తిరస్కారులు, ముష్రికులు తౌహీద్, ఆఖిరత్‌లను అంగీకరించక పోతే అది వారి యిష్టం. నీవు వారిపై బలవంతం చేసే వానిగా పంపబడలేదు, బలవంతంగా ఒప్పించటానికి.

ఓ ముహమ్మద్ (సల్లం)! హితబోధ చెయ్యడమే నీ పని. నీవు హిత బోధ చేస్తూపో. ఆఖరికి తిరస్కారులు మా వద్దకే రావలసి వుంది. అప్పుడు మేము వారి లెక్క పూర్తిగా తీసుకుంటాము. తిరస్కారులకు కఠినాతి కఠిన శిక్ష విధిస్తాము.

# సూరతుల్ ఫజ్ర్

మక్కాలో అవతరించబడింది. 30 ఆయతులు ఒక రుకూ వున్నాయి.

దైవ ప్రవక్త (సల్లం) మక్కాలో తౌహీద్, ఆఖిరత్‌ల సందేశం ఇస్తూ వున్న కాలంలో ఈ సూరా అవతరించింది. ఇంకా అంతిమ దినం తప్పక వస్తుందని, దుష్కర్మలు చేస్తే పరలోకంలో కఠిన శిక్ష లభిస్తుందని ఆయన బోధిస్తూ వున్నారు. తిరస్కారులు దాన్ని కఠినంగా తిరస్కరించసాగారు. అంతిమ దినమూ లేదు, శిక్షా బహుమానాలు వుండవు అని, అల్లాహ్ ఈ సూరాలో ఆఖిరత్‌కు రుజువులు పేర్కొన్నాడు.

1. రాత్రి అంతం అయి ఉదయం వచ్చినట్లే ఈ ప్రపంచం అంతం అయి ఆఖిరత్ వచ్చేస్తుంది.

2. చంద్రుడు క్రమంగా వృద్ధి చెందుతాడు. తర్వాత క్రమంగా చంద్రుని క్షీణత ఆరంభమవుతుంది. తల్లి కడుపులోని పిండం క్రమంగా పెరిగి తొమ్మిది లేక పది మాసాలలో ప్రసవం అవుతుంది. శిశు జననం అవుతుంది. చంద్రునికి ఒక వ్యవధి ప్రసవానికి ఒక వ్యవధి ఏవిధంగా ఉన్నాయో అదే విధంగా ఈ ప్రపంచానికీ ఒక వ్యవధి వుంది. గడువు తీరగానే అంతిమ దినం (ఆఖిరత్) ఆరంభమవుతుంది. ఈ విధంగా ప్రతి దానికీ ఒక జంటవుంది. భూమికి జంట ఆకాశం, మగ,ఆడ, స్త్రీ, పురుషుడు ఒక జంట. ఇదే విధంగా ప్రపంచానికి జంట పరలోకం. కాబట్టి అంతిమ దినం తప్పక రానున్నది.

పై తెలిపిన రుజువుల వెలుగులో బుద్ధిశాలి అయిన మనిషి ఆఖిరత్ విషయాన్ని అది తప్పక వస్తుందని ఆఖిరత్ రానుండగా దానిపట్ల ఏమరి ఉన్నవారు, అందుకు సన్నాహాలు చెయ్యని వారు తప్పక నాశనం అవుతారని గ్రహించగలడు. ఆఖిరత్‌ను అంగీకరించి సత్కర్మలు చేసి మానవుల పట్ల మంచిగా వ్యవహరించేవాడే బుద్ధిశాలి.

అనంత కరుణామయుడు, అపార కృపాశీలుడు అయిన అల్లాహ్ పేరుతో




అనువాదం : ఉదయం సాక్షి 1) మరియు పది రాత్రులు 2) మరియు సరి, బేసి 3) ఇంకా రాత్రి, అది వెళ్ళిపో సాగినపుడు 4) ఒక బుద్ధిశాలికి ఈ రుజువులు చాలవా? నిస్సందేహంగా ఆఖిరత్‌ను గ్రహించడానికి ఈ రుజువులు చాలు 5) నీ ప్రభువు ఆద్ జాతితో ఎలా వ్యవహరించాడో నీవు చూడలేదా? 6) ఎత్తయిన కట్టడాలుగల ఇరమ్‌తో 7) దాని వంటి జాతి ఏదీ ప్రపంచంలో పుట్టించబడలేదు. 8) ఇంకా సమూద్ జాతితో అల్లాహ్ ఎలా వ్యవహరించాడో, వారు లోయలో రాతిబండలను చెక్కేవారు. అంటే రాతి బండలను చెక్కి ఇళ్ళు నిర్మించేవారు. 9) ఇంకా గుడారాలు వేసి మేకులు పాతే ఫిరౌన్‌తో ఎలా వ్యవహరించాడో 10) ప్రపంచంలో తలబిరుసుగా ప్రవర్తించిన వారు వీరే. 11) ఇంకా అందులో కల్లోలాన్ని వ్యాపింపచేశారు. 12) చివరకు నీ ప్రభువు వారిపై శిక్ష అనే కొరడా ఝుళిపించాడు. 13) నిజంగా నీ ప్రభువు మాటువేసి వుంటాడు. అంటే అల్లాహ్ ఈ ప్రపంచాన్ని పర్యవేక్షిస్తున్నాడు. హద్దుమీరిన పాపాలు చేసే వారిని శిక్షించి అంతం చేస్తాడు. 14)

వివరణ : ఈ ఆయతులలో తిరస్కారులు, బహుదైవారాధకులకు వార్నింగ్ ఇవ్వబడింది. ఆద్, సమూద్ మరియు ఫిరౌన్ జాతులు హింసా దౌర్జన్యాలకు పాల్పడిన కారణంగా దైవ శిక్షకు ఏ విధంగా గురి అయ్యారో అదే విధంగా మీరు అంతం చెయ్యబడతారు. విశ్వాసులను పీడించడం, వారిపై హింసా దౌర్జన్యాలు చేయడం, విడిచిపెట్టండి. ఇది మీకు ఉత్తమం, గుర్తుంచుకోండి అంతిమ దినం రానున్నది. లెక్క తీసుకోవడం జరగనున్నది. హింసా దౌర్జన్యాలు చేసేవారు, హత్యలు ఖూనీలు చేసేవారు, కల్లోలం, ఉపద్రవాలను రేకెత్తించే వారికి పరలోకంలో బాధాకరమయిన శిక్ష వుంది.

فاما الانسان اذا
ما ابتله ربه فاكرمه ونعمه فيقول ربي اكرمن ۝
واما اذا ما ابتله فقدر عليه رزقه فيقول ربي
اهانن ۝ كلا بل لا تكرمون اليتيم ۝ ولا تحضون
على طعام المسكين ۝ وتاكلون التراث اكلا لما ۝
وتحبون المال حبا جما ۝

**అనువాదం :** కాని, ఈ మానవుడు భలే వింత ప్రాణి. అతని ప్రభువు అతడ్ని పరీక్షించడానికి అతడికి గౌరవం కల్పించి, వరాలతో అనుగ్రహిస్తే నా ప్రభువు నాకు గౌరవం ప్రసాదించాడు అంటాడు. 15) ఇంకా మరో విధంగా పరీక్షించాలని అతడి ఉపాధిని తగ్గించివేస్తే నా ప్రభువు నన్ను అవమానం పాలుచేశాడు అని అంటాడు. 16) ఎంత మాత్రం కాదు. మీరు అనాధను గౌరవించరు. 17) ఇంకా నిరుపేదలకు భోజనం పెట్టేందుకు ఒకరినొకరు ప్రోత్సహించుకోరు. 18) మరియు వారసత్వపు ఆస్తి మొత్తం స్వాహా చేస్తారు. 19) సిరిసంపదల వ్యామోహంలో చిక్కుకుని వున్నారు. 20)

**వివరణ :** ఐశ్వర్యం, సుసంపన్నత అదేవిధంగా పేదరికం, దారిద్ర్యం ఇవి పరీక్షకోసం మాత్రమే. సంపద కారణంగా అల్లాహ్ ఎవరివల్లా సంతోషించడు. దారిద్ర్యం వల్ల అల్లాహ్ ఎవరినీ అయిష్టపడడు. ఇవి పరీక్ష కోసమే. సంపదనిచ్చి అల్లాహ్ పరీక్షిస్తాడు. మనిషి సంపద కలిగి వుండి అల్లాహ్‌కు కృతజ్ఞత చూపుతాడా? కృతఘ్నత చూపుతాడా అని ఇంకా సంపద కలిగి పేదలు, అనాధలు. అగత్యపరుల హక్కు చెల్లిస్తాడా లేక సిరిసంపదల వ్యామోహంలో చిక్కుకొని పిసినారిగా మారిపోతాడా? అని పరీక్షిస్తాడు.

సంపద గలిగిన మనిషి అనాధలు, పేదలకు తోడ్పడాలి. దైవప్రవక్త (సల్లం) సెలవిచ్చారు. "ముస్లింల ఇళ్ళలో ఎవరి ఇంటిలోనయితే అనాధపట్ల సద్వ్యవహరణ జరుగుతుందో ఆ యిల్లు ఉత్తమమయిన యిల్లు. ఏ ఇంటిలోనయితే అనాధ ఉండి, ఆ అనాధ పట్ల దుర్వ్యవహరణ జరుగుతుంటుందో ఆ యిల్లు పరమ దౌర్భాగ్యకరమయిన యిల్లు." (తఫ్సీర్ ఇబ్నెకసీర్) దైవ ప్రవక్త (సల్లం) సెలవిచ్చారు." నేనూ, అనాధను సంరక్షించే వాడు స్వర్గంలో ఇలా ఉంటాం. అంటూ రెండు వ్రేళ్ళను చూపుడువేలు, దాని ప్రక్కవేలితో సైగ చేశారు. (అబూదావూద్)

రెండు వ్రేళ్ళూ కలుసుకొని ఒక దాని దగ్గరగా మరొకటి ఎలా ఉంటాయో అదే విధంగా అనాధను సంరక్షించేవారు ప్రవక్త పొరుగున, దైవప్రవక్త (సల్లం) కు సమీపంలో వుంటారు. అదే విధంగా పేదరికం, దారిద్ర్యం ఇచ్చి నా దాసుడు పేదరికంలో ఓర్పు వహిస్తాడా? లేదా ఈ స్థితిలో కూడ తనను స్మరిస్తాడా లేదా అని అల్లాహ్ పరీక్షిస్తాడు. కొన్ని గంటలపాటు రాత్రి వుండి, ఆ తర్వాత అది వెళ్ళిపోయినట్లే, దు:ఖం, విచారం, పేదరికం దారిద్ర్యం కూడ కొన్నాళ్ళవరకే. మనిషి గనక ఇటువంటి రోజులలో ఓర్పుతో వుంటే అతి త్వరలోనే అల్లాహ్ కష్టాలను దూరం చేస్తాడు. తిరిగి జీవితంలో సుఖసంతోషాలను తెస్తాడు.

كلا اذا دكت الارض دكا
دكا ۝ وجاء ربك والملك صفا صفا ۝ وجاىء يومئذ
بجهنم ۚ يومئذ يتذكر الانسان وانى له الذكرى ۝
يقول يليتني قدمت لحياتي ۝ فيومئذ لا يعذب
عذابه احد ۝ ولا يوثق وثاقه احد ۝ يايتها

**అనువాదం :** ఎంత మాత్రం కాదు. భూమి నలగ్గొట్టబడి చదునుగా చేయబడినప్పుడు 21) నీ ప్రభువు కొలువు తీరి వుండగా దూతలు బారులు దీరి నిలబడి వుంటారు. 22) నరకం ఆరోజున హాజరు పర్చబడుతుంది. ఆ రోజున మనిషికి అర్థమవుతుంది. ఆ రోజున అర్థం అయినందు వల్ల ప్రయోజనం వుండదు. 23) అయ్యో! నేను పరలోక జీవితం కోసం ముందునుండే కొన్ని పుణ్యాలు చేసి వుండవలసింది అని అంటాడు. 24) తర్వాత ఆ రోజు అల్లాహ్ విధించే శిక్ష, అలాంటి

శిక్ష విధించే వాడు ఎవరూ లేరు 25) అలా పట్టుకోనే వాడు ఎవరూ లేరు. 26) అల్లాహ్ అంటాడు. సంతృప్తి చెందిన మనసా 27) నీ ప్రభువు వైపుకు పద నీవు ఆయన ఇష్టపడ్డావు. ఆయన నిన్ను ఇష్టపడ్డాడు 28) నీవును నా పుణ్యాత్ములయిన దాసులలో చేరిపో 29) నా స్వర్గంలో చేరిపో 30)

النَّفْسُ الْمُطْمَئِنَّةُ ۝ ارْجِعِيْٓ اِلٰى رَبِّكِ رَاضِيَةً مَّرْضِيَّةً ۝
فَادْخُلِيْ فِيْ عِبٰدِيْ ۝ وَادْخُلِيْ جَنَّتِيْ ۝

# సూరతుల్ బలద్

మక్కాలో అవతరించబడింది. 20 ఆయతులు, ఒక రుకూ వున్నాయి.

ఈ సూరా మక్కాలో అవతరించబడింది. తిరస్కారులు ఆయన సల్లంకు విరోధులయిపోయారు. ఆయన సల్లంకు వ్యతిరేకంగా అన్ని రకాల దౌర్జన్యం చేయసాగారు. ఆ సమయంలో మక్కాలో ఈ సూరా అవతరించబడింది. హింసా దౌర్జన్యాల పర్యవసానం చెడుగా వుంటుందని, మానవుల పట్ల ప్రేమానురాగాలతో మెలగాలని అల్లాహ్ హితవు పలికాడు.

ఈ సూరాలో మనిషి శ్రమపడటానికి పుట్టించబడ్డాడు. మానవుడు తల్లి గర్భంనుండి జన్మించేటప్పుడు బాధతో యాతనతో పుట్టాడు. అందువల్ల ఏడుస్తూ పుడతాడు. నడవడానికి యోగ్యుడయినప్పుడు పడుతూ లేస్తూ నడవగలిగాడు. పెద్దవాడయ్యాక గురువు గారి దెబ్బలు మరో వైపు తల్లిదండ్రుల గద్దింపులు, పెళ్ళయ్యాక భార్యా బిడ్డల బాధ్యతల భారం ఇలా జీవితం అంతా శ్రమ కష్టపడి కొనసాగించడంలోనే గడిచిపోతుంది. పరలోక విజయ మార్గం కూడ శ్రమ యాతనతో కూడిన మార్గమే. అది కేవలం నోటితో ఒప్పుకోవడం మాత్రమేకాక ఆచరణామార్గం. స్వర్గం ఒక కష్టతర మార్గం దాటిన తర్వాత లభిస్తుంది. మనకూ స్వర్గానికీ మధ్య ఒక ఇరుకయిన పర్వతమార్గం వుంది మనం గనక ఆ ఇరుకయిన పర్వత మార్గాన్ని దాటగలిగితే స్వర్గానికి చేరుకోగలం. మనం గనక ఆ మార్గాన్ని దాటకపోతే, కష్టాలు, ఇబ్బందుల కారణంగా మానుకుంటే స్వర్గంలో ఎంతమాత్రం ప్రవేశించలేము. స్వర్గంలో చేరడానికి కష్టాల మార్గం దాటడం అవసరం. ఆ కష్టతర మార్గం ఇరుకయిన పర్వతమార్గం, వాస్తవానికి పేదమానవులకు సహాయం చేయడం. అనాధలు, దిక్కులేని వారిపై కనికరం చూపడం. అల్లాహ్ మనకు సంపదనిస్తే మనమూ తినాలి. పేదలూ అనాధలకూ సహాయం చెయ్యాలి. ప్రత్యేకించి కరువు కాటకాల కాలంలో దుర్భర దారిద్ర్య కాలంలో మన దగ్గర ఒకే ఒక రొట్టె వుంటే, అది మనకే చాలనప్పటికీ మన తిండిలో తగ్గించుకుని అనాధలు, దిక్కులేని వారికి అగత్య పరులకు సహాయం చెయ్యాలి. ఇది ఒక కష్టమయిన పని. మన మనస్సు సహాయం చెయ్యడానికి సిద్ధంగా లేదు. కాని మన విశ్వాసం మనల్ని ఒత్తిడి చేస్తుంది. స్వర్గంలోకి వెళ్ళడానికి, పంచి తినడం పేదలు, అనాధలకు సహాయం చెయ్యాలి ఇది ఎంతో అవసరం.

అనంత కరుణామయుడు అపార కృపాశీలుడు అయిన అల్లాహ్ పేరుతో

سُوْرَةُ الْبَلَدِ مَكِّيَّةٌ (۹۰) (۳۵) اٰيَاتُهَا ۲۰ رُكُوْعُهَا ۱

بِسْمِ اللّٰهِ الرَّحْمٰنِ الرَّحِيْمِ

لَآ اُقْسِمُ بِهٰذَا الْبَلَدِ ۝ وَاَنْتَ حِلٌّۢ بِهٰذَا الْبَلَدِ ۝ وَ
وَالِدٍ وَّمَا وَلَدَ ۝ لَقَدْ خَلَقْنَا الْاِنْسَانَ فِيْ كَبَدٍ ۝

**అనువాదం :** లేదు. ఈ నగరం మక్కాపై ప్రమాణం చేస్తుంది. 1) ఇంకా ఓ ముహమ్మద్ (సల్లం) నీవు ఈ నగరం లాంటి వాడవు. 2) ఇంకా తండ్రి మరియు అతడి సంతానం సాక్షి 3) మేము మానవుడిని గొప్ప యాతనలో పుట్టించాము. (అంటే మానవ జీవితం శ్రమ యాతనలతో కూడి ఉంది) 4)

ఈ చిన్నసూరాలో చిన్నచిన్న వాక్యాలలో ఒక పెద్ద అంశాన్ని ఎంతో ప్రభావ పూరితంగా వివరించడం జరిగింది. దీని చర్చలు ప్రపంచంలో మనిషి మరియు మనిషి కోసం ప్రపంచంలో నిజమయిన స్థాయిని వివరించడం, ఇంకా దైవం

మానవుడికి విజయం, అపజయాల రెండు మార్గాలు చూపాడని తెలపడం వాటిని చూడటానికి, వాటిపై నడవడానికి ఏర్పాట్లు కూడా చేయబడ్డాయి. ఇక ఇది మానవుడి స్వీయ ప్రయత్నం శ్రమ పై ఆధారపడివుంది. అతడు పుణ్యామార్గంలో నడిచి, అతని పర్యవసానం మంచిదయ్యేలా చేసుకుంటాడా లేక పాప మార్గం అవలంబించి దుష్పరిణామానికి అర్హుడవుతాడా? అనేది అతడే ఆలోచించుకోవాలి.

మొట్ట మొదట మక్కానగరం, అందులో ముహమ్మద్ (సల్లం)పై జరుగుతున్న కష్టాలు ఇంకా పూర్తి ఆదంసంతతి పరిస్థితిని, ఈ వాస్తవానికి సాక్షిగా పేర్కొనడం జరిగింది. ఈ ప్రపంచం మనిషికి విశ్రాంతి నిలయం కాదని అందులో అతడు సుఖాలు అనుభవించడానికి పుట్టించబడలేదు. పైగా అతడి పుట్టుకే ఇక్కడ శ్రమ పడుతున్న స్థితిలో జరిగింది. ఆయత్ 4 లో మనిషి శ్రమ, యాతనలతో పుట్టించబడిన దాని అర్థం. మనిషి ఈ ప్రపంచంలో భోగభాగ్యాలు అనుభవించడానికోసం పుట్టించబడలేదు. పైగా ఈ ప్రపంచం మనిషికి కష్టాలు ఎదుర్కొనే కఠిన పరిశ్రమ చేయవలసిన స్థలం. ఏ మనిషి అయినా ఈ దశను దాటకుండా ఉండలేదు. ఈ మక్కానగరం సాక్షిగా వుంది. ఇక్కడ హజ్రత్ ఇబ్రాహీం, హజ్రత్ ఇస్మాయిల్ ఎటువంటి కఠోర శ్రమ చేశారు. ఇంకా హజ్రత్ ముహమ్మద్ (సల్లం) మక్కానగరాన్ని షిర్క్ మరియు పాపాల నుండి పవిత్రవంతం చెయ్యడానికి ఎటువంటి కఠోర శ్రమ పడుతున్నారో అందుకు ఈ నగరమే సాక్షి!

أيحسب أن لن يقدر عليه أحد ۝ يقول أهلكت مالا
لبدا ۝ أيحسب أن لم يره أحد ۝ ألم نجعل له
عينين ۝ ولسانا وشفتين ۝ وهديناه النجدين ۝
فلا اقتحم العقبة ۝ وما أدراك ما العقبة ۝
فك رقبة ۝ أو إطعام في يوم ذي مسغبة ۝ يتيما
ذا مقربة ۝ أو مسكينا ذا متربة ۝ ثم كان من
الذين آمنوا وتواصوا بالصبر وتواصوا بالمرحمة ۝
أولئك أصحاب الميمنة ۝ والذين كفروا بآياتنا
هم أصحاب المشأمة ۝ عليهم نار مؤصدة ۝

అనువాదం : అతడిపై ఎవరి ఆధిపత్యమూ చెల్లదని అతడు భావిస్తున్నాడా? 5) ఎంతో ధనాన్ని విచ్చలవిడిగా ఖర్చుచేశాను అని అంటున్నాడు. 6) అతడిని ఎవరూ చూడలేదని అతడు భావిస్తున్నాడా? 7) అతనికి మేము రెండు కళ్ళను ఇవ్వలేదా? 8) ఇంకా నాలుకా, పెదవులు 9) మేమతనికి రెండు మార్గాలను చూపలేదా (పాపం, పుణ్యాల మార్గం). 10) కాని అతడు కనుమను దాటలేదు. 11) ఆ కనుమ అంటే నీవు ఏమని అనుకున్నావు? 12) బానిసను విముక్తుణ్ణి చేయడం 13) లేక పస్తువున్న రోజున భోజనం పెట్టడం. 14) బంధువు లేక అనాధకు 15) నిరాశ్రయుడు లేక దిక్కులేని వానికి 16) మరి విశ్వసించి, ఒకరి నొకరు సహనం వహించమని, అభిమానం చూపమని ప్రోత్సహించే, తాకీదు చేస్తూవుండే వారిలో చేరిపోయే వారు. 17) వీరే కుడిచేయి వారు 18) ఇంకా మా ఆయతులను తిరస్కరించినవారు దౌర్భాగ్యులు 19) వారి పై నరకాగ్ని వ్యాపించి వుంటుంది. 20)

వివరణ : ఈ ఆయతులలో అల్లాహ్ సెలవిస్తున్నాడు. మేము మానవుడికి విజ్ఞాన మార్గాలు, ఆలోచించే, అర్థం చేసుకునే యోగ్యతలు ఇచ్చి, అతడి ఎదుట మేలు, కీడు రెండింటి మార్గాన్ని విడమరచి వుంచాము. ఒక మార్గం నైతిక పతన దశలవైపు పోతుంది. ఈ మార్గం సులభమయినది. ఈ మార్గంపై నడవడంలో ఎటువంటి కష్టమూ వుండదు. పైగా మనసుకు (స్వయానికి) అమిత మాధుర్యం కలుగుతుంది.

రెండో మార్గం నైతికత యొక్క ఔన్నత్యంవైపు వెళుతుంది. అది దాటడానికి కష్టతరమైన కనుమ లాంటిది.

దానిపై నడవాలంటే మనిషికి తన స్వయాన్ని అణచి దానిపై బలవంతం చేయవలసి వుంటుంది. తన కోరికల్ని విడిచిపెట్టవలసి వస్తుంది.

ఈ మానవుడి బలహీనత ఏమంటే అతడు ఈ కనుమను ఎక్కిపోవడం కన్నా, గోతిలో పడటానికి ఎక్కువ ఇష్టపడతాడు. తర్వాత దానిపైకి ఎక్కి మనిషి ఎత్తులకు పోగలగటానికి పనికివచ్చే ఆ కనుమ ఏదో అల్లాహ్ చూపించాడు. ఆ మార్గం, మనిషి ప్రదర్శన కోసం, అహంకారం, గర్వం కోసం ఖర్చుచేసే బదులు తన సొమ్మును అనాథలు దిక్కులేని వారి సహాయం కోసం ఖర్చు చేయడం. విశ్వాసులతో కలిసి, పరస్పరం సహనం వహించడం ధర్మ పరాయణత కోరే కోరికలను పూర్తి చేయటం. దైవ దాసులపై కనికరం చూపే వాడవ్వాలి. ఈ మార్గాన నడిచేవారి పర్యవసానం, మనిషి దైవ కారుణ్యాలకు అర్హుడు కాగలగడం. దైవప్రవక్త సల్లం సెలవిచ్చారు. "దైవ దాసులపై కనికరం చూపేవారిపై దైవం కనికరం చూపుతాడు. మీరు భూవాసులపై కరుణ చూపండి, ఆకాశం లోనివాడు మీపై కరుణిస్తాడు" (తఫ్సీర్ ఇబ్నె కసీర్) దైవప్రవక్త సల్లం సెలవిచ్చారు. "చిన్నవారిపై కరుణించని వాడు, పెద్దల హక్కును చెల్లించని వాడు మాలోని వాడు కాదు" అంటే అతడు మా విధానంపై లేడు. ఇంకా పుణ్యం, అభిమానం మానవత్వ సంక్షేమ మార్గాన్ని వదలి పాపమార్గాన్ని అవలంబించే వారికి నరకాగ్ని వుంది దాని నుండి బయటకి వచ్చే మార్గాలన్నీ మూసుకుపోయాయి.

ఖుదా రహం కర్తా నహీ ఉస్ బషర్ పర్
నహో దర్దకీ చోట్ జిస్‌కే జిగర్ పర్
కరో మెహర్బానీ తుం అహలె జమీన్ పర్
ఖుదా మెహర్బాన్ హోగా అర్షెబరీ పర్.

# సూరతుష్షమ్స్

మక్కాలో అవతరించబడింది. 15 ఆయతులు 1రుకూ వున్నాయి.

ఈ సూరా మక్కాలో, ప్రారంభకాలంలో అవతరించబడింది. మక్కాలో దైవ ప్రవక్త (సల్లం) పై వ్యతిరేకత తీవ్ర స్థాయిలో వున్న కాలంలో అవతరించింది.

పాపం, పుణ్యాల తేడాను వివరించడం, ఈ తేడాను గ్రహించడానికి తిరస్కరించి పాపమార్గాన నడవగోరుతున్న వారికి జరిగే చెడు పర్యవసానాన్నుండి భయపెట్టడం ఈ సూరాలోని అంశం. ఈ సూరాలో అల్లాహ్ అనంత విశ్వం అంటే సృష్టిని ఉదాహరణగా పేర్కొన్నాడు. ఇందులో సూర్య చంద్రులు, రాత్రీ పగలు, భూమి ఆకాశం ప్రతి దాని రూపు రేఖలు వేర్వేరు, ఆకారాలు వేర్వేరు ప్రతి దాని ప్రభావం వేర్వేరుగా వున్నాయి. లక్షలాది కోట్లాది నక్షత్రాలు తమతమ కక్ష్యల్లో పరిభ్రమిస్తున్నాయి. ఏదీ మరొకదానితో ఢీకొనదు. అదే విధంగా సూర్యుడు, చంద్రుడు తమతమ కక్ష్యల్లో తిరుగుతున్నారు చంద్రుడు సూర్యున్ని అడ్డగించడం గానీ, సూర్యుడు చంద్రుని గుద్దుకోవడం గానీ జరగదు. అదే విధంగా రాత్రి తన సమయానికి వస్తుంది. మరియు పగలు తన సమయానికి వస్తుంది. పగలు రాత్రిని రానీయకుండా ఆపడంగానీ, రాత్రి పగలును రానీయకుండా ఆపడం కానీ జరగదు. అందువల్ల సృష్టిలోని కోట్లాది ప్రాణులు ఇదే విధంగా వుండటం వల్ల సృష్టిలో సుఖశాంతులు నెలకొని వున్నాయి. అదే విధంగా అల్లాహ్ మానవులతో అంటున్నాడు. మీరు మీమీ హద్దులలో వుండండి. ఒకరిపై మరొకరు జులుం చేసుకోకండి. తలబిరుసుగా వ్యవహరించకండి. మీరు గనక తలబిరుసుగా మెలిగితే ఈ సృష్టి యజమాని తలబిరుసుతనాన్ని సహించడు. ఆయన తలబిరుసు గల వారిని శిక్షిస్తాడు. సమూద్ జాతిపై ఏ

విధంగా శిక్ష విధించాడో అదే విధంగా. ఓ మక్కావాసులారా! మీరు ముహమ్మద్ సల్లం పైన, విశ్వాసులపైన దౌర్జన్యం చేస్తున్నారు. కాబా దైవగృహం. దైవ గృహంలో దైవారాధన చేయనీయడం లేదు. ఆయన పేరును ఉన్నతం చేయడాన్నుండి నిరోధిస్తున్నారు. అల్లాహ్ స్తోత్రం చేయడాన్ని ఆపుతున్నారు. దేవుని ఏకత్వాన్ని ప్రచారం చేయనీయడం లేదు. ఓ మక్కావాసులారా! తలబిరుసుతనాన్ని మానండి. తల బిరుసుతనం చూపడం భూమిపై కల్లోలం, ఉపద్రవాలను వ్యాపింపచేయడమే. ప్రపంచ శాంతిని కబళించడమే. కనుక మక్కావాసులారా! మీరు ఇదే విధంగా తలబిరుసుగా వ్యవహరిస్తుంటే మీపై శిక్ష విరుచుకు పడగలదు.

అనంత కరుణామయుడు అపార కృపాశీలుడు అయిన అల్లాహ్ పేరుతో

(٩١) سُوْرَةُ الشَّمْسِ مَكِّيَّةٌ (٢٦)

بِسْمِ اللّٰهِ الرَّحْمٰنِ الرَّحِيْمِ

وَالشَّمْسِ وَضُحٰىهَا ۞ وَالْقَمَرِ اِذَا تَلٰىهَا ۞ وَالنَّهَارِ اِذَا جَلّٰىهَا ۞ وَالَّيْلِ اِذَا يَغْشٰىهَا ۞ وَالسَّمَآءِ وَمَا بَنٰىهَا ۞ وَالْاَرْضِ وَمَا طَحٰىهَا ۞ وَنَفْسٍ وَّمَا سَوّٰىهَا ۞ فَاَلْهَمَهَا فُجُوْرَهَا وَتَقْوٰىهَا ۞ قَدْ اَفْلَحَ مَنْ زَكّٰىهَا ۞ وَقَدْ خَابَ مَنْ دَسّٰىهَا

**అనువాదం :** సూర్యుని సాక్షిగా మరియు సూర్యకాంతి సాక్షిగా 1) చంద్రుని సాక్షి, అతడు సూర్యుని వెనక ఉదయించినప్పుడు 2) పగలు సాక్షిగా అది సూర్యుని కాంతివంతం చేసినప్పుడు 3) రాత్రిసాక్షిగా అది సూర్యుడ్ని కప్పివేసినప్పుడు 4) ఆకాశం సాక్షిగా ఇంకా దాన్ని చేసినవాని సాక్షిగా 5) ఇంకా భూమి సాక్షిగా మరియు దాన్ని పరచిన వాని సాక్షిగా 6) ఇంకా ఆత్మసాక్షిగా మరియు దానిని సక్రమం చేసిన వాని సాక్షిగా 7) ఇంకా అతడ్ని పాపం నుండి తప్పించుకునే మరియు పుణ్యం చేసే జ్ఞానం ఇచ్చాడు. 8) దాన్ని (ఆత్మను) పవిత్ర వంతం చేసిన వాడు సఫలుడయ్యాడు. 9) దాన్ని నాశనం చేసిన వాడు విఫలుడయ్యాడు. 10)

**వివరణ :** ఈ ఆయతులలో సూర్యచంద్రులు, రాత్రింబగళ్ళు, భూమి ఆకాశాలు పరస్పరం వేర్వేరు లక్షణాలు ఫలితాలు భిన్నంగా ఉన్నాయో అదే విధంగా పాపం, పుణ్యం కూడ పరస్పరం భిన్నమయినవి. ఇంకా లక్షణాలు, ఫలితాలు, పర్యవసానం బట్టి వేర్వేరుగా వున్నాయి. కాబట్టి పుణ్యం చేసే వారు, పాపం చేసేవారు సమానులు కాలేరు. ఇద్దరిదీ ఒకే పర్యవసానం కాజాలదు. పుణ్యం చేసినవారు స్వర్గానికి పోతారు. పాపం చేసిన వారు నరకానికి పోతారు. అని వివరించబడింది.

రెండో విషయం, అల్లాహ్ ప్రతి మనిషి మనో మస్తిష్కాలలో మంచి ఏదో చెడు ఏదో తెలుసుకునే జ్ఞానం ఇచ్చాడు. దొంగతనం, వ్యభిచారం, మోసం చేయడం, నమ్మక ద్రోహం, తూకాలు కొలతలలో తక్కువ చేయడం, పాపకార్యాలే అని ప్రతి మనిషికీ తెలుసు. అయినా పాపం చేస్తున్నాడు. దౌర్జన్యం చేయడం, ఒకరిని బాధించడం చెడ్డపనులని ప్రతి మనిషీ ఎరుగును. అయినప్పటికీ మనిషి దౌర్జన్యం చేస్తున్నాడు. ఇతరుల్ని బాధిస్తున్నాడు. కనుక తమ ఆత్మల్ని పాపంనుండి పవిత్రంగా వుంచుకొనేవారు, పుణ్యకార్యాలలో పాలు పంచుకునే వారు సాఫల్యం చెందుతారు.

كَذَّبَتْ ثَمُوْدُ بِطَغْوٰىهَا ۞ اِذِ انْبَعَثَ اَشْقٰىهَا ۞ فَقَالَ لَهُمْ رَسُوْلُ اللّٰهِ نَاقَةَ اللّٰهِ وَسُقْيٰهَا ۞ فَكَذَّبُوْهُ فَعَقَرُوْهَا ۞ فَدَمْدَمَ عَلَيْهِمْ رَبُّهُمْ بِذَنْۢبِهِمْ فَسَوّٰىهَا ۞ وَلَا يَخَافُ عُقْبٰىهَا ۞

**అనువాదం :** సమూద్ జాతి తలబిరుసుతనం కారణంగా ప్రవక్తను ధిక్కరించింది. 11) వారిలో నుండి ఒక పరమ దౌర్భాగ్యుడు తయారయ్యాడు. 12) దైవ ప్రవక్త హజ్రత్ సాలిహ్ (అలై) అన్నారు. "జాగ్రత్త! అల్లాహ్ ఒంటెను నీరు త్రాగడానికి తన వంతు వచ్చినప్పుడు ఆపవద్దు. 13) కాని వారు ప్రవక్తను ధిక్కరించారు. ఒంటెను వధించారు. అందుకు దైవం వారి పాపాల కారణంగా,

వారి తలబిరుసుతనం కారణంగా వారిపై శిక్షను విధించి అందర్నీ నాశనం చేసి అంతం చేసేశాడు. 14) ఆయనకు వారు బదులు తీర్చుకుంటారన్న భయం ఏమాత్రం లేదు. అంటే అల్లాహ్‌కు వ్యతిరేకంగా వారితరపున పోరాడే వారు లేరు. 15)

**వివరణ** : సమూద్ జాతి వారు హజ్రత్ సాలిహ్‌ను మీరు నిజంగానే దైవ ప్రవక్త అయినట్లయితే ఏదయినా నిదర్శనం చూపినట్లయితే మేము విశ్వసిస్తాము అని కోరారు. వారి కోరికపై వారు చూస్తుండగానే ఒక రాతినుండి ఒక ఈనమోసిన ఒంటె వెలువడింది. అది మామూలు ఒంటెల కన్నా మూడు నాలుగు రెట్లు పెద్దది. అయినా ఆ జాతి వారు విశ్వాసం ప్రకటించలేదు. హజ్రత్ సాలిహ్ ఆజాతి వారితో అన్నారు. "ఇది అల్లాహ్ ఒంటె. చెరువు నీరు ఒక రోజు ఇది త్రాగుతుంది. మరొక రోజు మీరు, మీ జంతువులు నీరు త్రాగండి". ఒప్పందం కుదిరింది. అందులో శుభం వుంది కాని ఆ జాతి తలబిరుసుతనం గలజాతి. వారి హృదయాలలో ఏ మాత్రం దైవభీతి లేదు. తలబిరుసుతనం గలవారు ఒక నియమానికి కట్టుబడేవారు కాదు. అందుచేత అందరూ కలిసి ఒక దౌర్భాగ్యుడ్ని రెచ్చగొట్టి వాడిని ఒంటెను చంపమని ప్రోత్సహించారు. వాడు ఆ ఒంటెను వధించాడు. ఇక వారు తాము అల్లాహ్ ఒంటెను చంపినా అల్లాహ్ తమకు ఏమీ అపకారం చేయలేదని సంబరపడ్డారు. ప్రవక్త వారిని పశ్చాత్తాప పడి దైవాన్ని క్షమాపణ వేడుకోమని చెప్పగా ఆ తలబిరుసు జనం హితబోధను పెడ చెవిన పెట్టారు.

దైవ శిక్ష వచ్చి అందరినీ అంతం చేసింది. సమూద్ జాతి వృత్తాంతం ఇక్కడ పేర్కొనడానికి కారణం మక్కాలో కూడ ఇటువంటి పరిస్థితులేవున్నాయి. ఇది మక్కా ప్రజలకు హెచ్చరిక. మీరు గనక ధిక్కారవైఖరి మానకపోతే సమూద్ జాతికి పట్టిన గతే మీకు పడుతుందనీ వార్నింగ్.

# సూరతుల్‌లైల్

మక్కాలో అవతరించబడింది.

21 ఆయతులు 1రుకూ వున్నాయి.

సూరతుల్‌లైల్‌సూరతుష్షమ్స్ రెండింటి శీర్షిక ఒక్కటే. సూరతుష్షమ్స్‌లో మానవ ఆత్మ పరిశుద్ధతలో మానవ శ్రేయం చూపబడింది. మానవ ఆత్మను అపవిత్ర పర్చడంలో వారి వినాశం చూపబడింది. (అష్షమ్స్ 9, 10)

ఇప్పుడు సూరతుల్‌లైల్లో మానవ ఆత్మను పరిశుద్ధ పరచే వస్తువు లేవి? అపవిత్ర పరచేవి ఏవి? మానవుడ్ని సఫలుడు చేసేవి ఏవి? అన్నది స్పష్టం చేయబడింది. అవి

1. దైవ మార్గంలో సొమ్ము ఖర్చు చేయడం 2) దైవానికి భయపడుతూ జీవితం గడపడం. 3) సత్కార్యానికి ప్రతిఫలం నిస్సందేహంగా పుణ్యప్రదమని తలచడం. అదే విధంగా మనిషిని విఫలుడు చేసే పనులు.

1. మంచి పనులలో ధనం ఖర్చు చేయకపోవడం అంటే పిసినారితనం చూపడం.
2. దైవానికి భయపడక పోవడం. అంటే దైవ అవిధేయతకు పాల్పడుతూ వుండటం.
3. ప్రతిఫలం, బహుమానాన్ని తిరస్కరించడం, మంచి పనికి మంచి ప్రతి ఫలం ఏదీ లేనప్పుడు, మంచి పని చేయాలన్న ఆసక్తి వుండదు. ఆ విధంగా మనిషి రాత్రింబగళ్ళు కీడు చేస్తూనే వుంటాడు.

అనంత కరుణామయుడు, అపార కృపాశీలుడు అయిన అల్లాహ్ పేరుతో

## (٩٢) سُوْرَةُ الَّيْلِ مَكِّيَّةٌ (٩)

بِسْمِ اللّٰهِ الرَّحْمٰنِ الرَّحِيْمِ

وَالَّيْلِ اِذَا يَغْشٰى ۝١ وَالنَّهَارِ اِذَا تَجَلّٰى ۝٢ وَمَا خَلَقَ الذَّكَرَ وَالْاُنْثٰٓى ۝٣ اِنَّ سَعْيَكُمْ لَشَتّٰى ۝٤

**అనువాదం :** రాత్రి సాక్షిగా, అది వ్యాపించినప్పుడు 1) పగలు సాక్షిగా, అది ప్రకాశవంతం అయినప్పుడు 2) మరియు మగ, ఆడలను పుట్టించిన ఆయన సాక్షిగా 3) నిస్సందేహంగా మీ ప్రయత్నాలు భిన్నమయినవి 4)

**వివరణ :** రాత్రి పగలు వేరువేరయినట్లుగానే రెండింటిలో పెద్దవ్యత్యాసం వున్నట్లే, పురుషుడు, స్త్రీ కూడా వేర్వేరుగా వుంటారు. ఇద్దరిలో గొప్ప తేడా వుంది.

ఇదే విధంగా మానవుల కర్మలు కూడ వేర్వేరు. ఒకరు మంచి చేస్తుంటే మరొకరు చెడు చేస్తున్నారు. కనుక ఇద్దరి పర్యవసానమూ ఒక్కటి కాదు. మంచి పనులు చేస్తున్న మనిషి నిశ్చయంగా స్వర్గంలోకి పోతాడు. చెడు పనులు చేస్తున్నవాడు నిశ్చయంగా నరకానికి **పోతాడు. అల్లాహ్‌కు** వ్యతిరేకంగా, ప్రవక్తకు వ్యతిరేకంగా, ధర్మానికి వ్యతిరేకంగా తయారయి, ధర్మాన్ని అంతం చేయగోరే వారు తప్పక నాశనం అవుతారు. ధర్మాన్ని స్వీకరించిన వారు, ప్రవక్తకు సహకరించిన వారు నిశ్చయంగా ఇహ పరాలలో సఫలురవుతారు.

فَاَمَّا مَنْ اَعْطٰى وَاتَّقٰى ۝٥ وَصَدَّقَ بِالْحُسْنٰى ۝٦ فَسَنُيَسِّرُهٗ لِلْيُسْرٰى ۝٧

**అనువాదం :** ఇంకా దైవ మార్గంలో ధనం ఖర్చుచేసిన వాడు, దైవ అవిధేయతకు భయపడిన వాడు 5) సత్కార్యానికి ప్రతిఫలాన్ని నమ్మిన వాడు. 6) అతనికి మేము సులభ మార్గాన్ని సరళం చేస్తాము. 7) నేను చేస్తున్న మంచి పనికి మంచి ప్రతిఫలం తప్పక లభిస్తుందని మనిషి నమ్మకం, విశ్వాసం కలిగి వుండాలి. మంచి పనికి పర్యవసానం తప్పక మంచిదవుతుంది. ఇటువంటి మనిషి ఇహపరాలలో తప్పక సఫలుడవుతాడు. దైవ ప్రవక్త (సల్లం) సెలవిచ్చారు. ప్రతి రోజు ఉదయం ఇద్దరు దూతలు దిగివస్తారు. ఒక దూత ఇలా ప్రార్థిస్తాడు. "అల్లాహ్! నీవు దాత మరియు ధనం ఖర్చుచేసే వాని సంపదలో వృద్ధిని కలిగించు." రెండవ దూత ఇలా ప్రార్థిస్తాడు. "ఇవ్వని వాడయిన పిసినారి, లోభి సంపదను తగ్గించి వేయి. అతడ్ని నాశనం చెయ్యి." (బుఖారీ ముస్లిం)

وَاَمَّا مَنْۢ بَخِلَ وَاسْتَغْنٰى ۝٨ وَكَذَّبَ بِالْحُسْنٰى ۝٩ فَسَنُيَسِّرُهٗ لِلْعُسْرٰى ۝١٠

**అనువాదం :** మరియు పిసినారితనం చూపిన వాడు, దైవం పట్ల నిర్లక్ష్యం చూపాడు. 8) ఇంకా పుణ్యానికి ప్రతి ఫలాన్ని తిరస్కరించాడు. (అంటే పుణ్యానికి మంచి ప్రతిఫలం ఏదీలేదు. పరలోకమూ లేదు. నరకమూ లేదు) 9) అతనికి మేము కఠినమార్గపు సౌకర్యం కలిగిస్తాము. (అంటే నరక మార్గంలో నడవడం అతనికి సులభం చేస్తాము). 10)

**వివరణ :** మనిషికి పరలోకంపై నమ్మకం లేనప్పుడు. మరియు శిక్షాబహుమానాలను తిరస్కరించేవాడు అయితే సదాచరణ చేయని వాడు అయితే అతనికి పాపాలు చేయడమూ సులభమే, నరక మార్గాన నడవడమూ సులభమే.

وَمَا يُغْنِي عَنْهُ مَالُهُ إِذَا تَرَدَّىٰ ۝
إِنَّ عَلَيْنَا لَلْهُدَىٰ ۝ وَإِنَّ لَنَا لَلْآخِرَةَ وَالْأُولَىٰ ۝
فَأَنذَرْتُكُمْ نَارًا تَلَظَّىٰ ۝

**అనువాదం :** ఇంకా నరకపు గోతిలో పడినప్పుడు అతని సొమ్ము అతనికి ఏ మాత్రం ప్రయోజనం చేకూర్చదు. 11) మా పని అయితే సన్మార్గం చూపడమే. 12) మరియు ఇహపరాల యజమానులం మేమే. 13) కాబట్టి నేను మిమ్మల్ని భగభగా మండే అగ్ని నుండి హెచ్చరించాను. 14)

**వివరణ :** అల్లాహ్ ఈ ఆయతులలో మక్కావారిని హెచ్చరిస్తున్నాడు. సన్మార్గం చూపడమే నాపని. మార్గంపై నడవడమూ, నడవక పోవడమూ మీ ఇష్టం. సన్మార్గంపై నడిస్తే సఫలురవుతారు సన్మార్గాన్ని విడిచిపెట్టినట్లయితే పరాజితులు, విఫలురు అవుతారు.

لَا يَصْلَاهَا إِلَّا الْأَشْقَى ۝
الَّذِي كَذَّبَ وَتَوَلَّىٰ ۝ وَسَيُجَنَّبُهَا الْأَتْقَى ۝ الَّذِي
يُؤْتِي مَالَهُ يَتَزَكَّىٰ ۝ وَمَا لِأَحَدٍ عِندَهُ مِن
نِّعْمَةٍ تُجْزَىٰ ۝ إِلَّا ابْتِغَاءَ وَجْهِ رَبِّهِ الْأَعْلَىٰ ۝
وَلَسَوْفَ يَرْضَىٰ ۝

**అనువాదం :** పరమ దౌర్భాగ్యుడే నరకంలో పోతాడు. 15) ధిక్కరించి, మొహం త్రిప్పుకున్న వాడు 16) మరియు దైవ భీతిపరుడు, పాపపుణ్యాల విచక్షణ పాటించేవాడు మాత్రమే నరకం నుండి కాపాడబడతాడు 17) పవిత్రతను పొందడానికి తన సొమ్మును ఇచ్చేవాడు 18) అతనిపై ఒకరి ఉపకారం ఉన్న కారణంగా ఇచ్చి ప్రతిఫలం తీర్చుకోవడానికి ఇవ్వడు. 19) అందుకోసం కాకుండా తన ప్రభువు అనుగ్రహం పొందటానికి ఇస్తాడు. 20) నిశ్చయంగా ఆయన (అల్లాహ్) కూడా అతి త్వరలో అనుగ్రహిస్తాడు. 21)

**వివరణ :** దైవప్రవక్త (సల్లం) సెలవిచ్చారు. నరకంలో షఖీ అయిన వాడే ప్రవేశిస్తాడు. "సహబా క్రామ్ (రజి) అంటున్నారు ప్రవక్తా! షఖీ అయిన వాడు ఎవరు?" ఆయన (సల్లం) సెలవిచ్చారు, "ఆయన (సల్లం) ఆజ్ఞను స్వీకరించని వాడు, దైవ అవిధేయతకు పాల్పడేవాడు" (ముస్నద్ అహ్మద్)

దైవ ప్రవక్త (సల్లం) సెలవిచ్చారు. "నా ఉమ్మత్ (అనుచర సమాజం) యావత్తూ స్వర్గంలో ప్రవేశిస్తారు, నన్ను వ్యతిరేకించిన వాడు తప్ప. సహబా (రజి) అడిగారు, దైవప్రవక్తా! మిమల్ని ఎవరు వ్యతిరేకిస్తారు? మీ ఉమ్మతీ అయిన వ్యక్తి మిమ్మల్ని ఎలా వ్యతిరేకిస్తాడు? అందుకు దైవ ప్రవక్త (సల్లం) జవాబిచ్చారు." నాకు విధేయుడయిన వాడు, నా ఆజ్ఞను పాటించిన వాడు స్వర్గంలో ప్రవేశిస్తాడు. నాకు అవిధేయుడు, నా ఆజ్ఞను పాటించని వాడు నన్ను వ్యతిరేకించిన వాడవుతాడు. (బుఖారీ, అహ్మద్)

# సూరతుజ్జుహా

మక్కాలో అవతరించబడింది. 11 ఆయతులు, 1రుకూ వున్నాయి

## పరిచయం

ఈ సూరా మక్కాలో అవతరించబడింది. ఆ సమయంలో దైవ ప్రవక్త (సల్లం) తిరస్కారుల హింసాదౌర్జన్యాల కఠిన పరీక్షలను ఎదుర్కొంటున్నారు. విజయం పొందే సూచనలు ఏవీ కానరావడం లేదు. అటువంటి పరిస్థితులలో అల్లాహ్ సూరతుజ్జుహాను అవతరింపచేశాడు. ఇందులో దైవప్రవక్త సల్లంను ఓదార్చడం జరిగింది. దైవప్రవక్తా! రాత్రి తర్వాత పగలు వచ్చినట్లే బాధల తర్వాత విజయం లభిస్తుంది. రాత్రి కొద్దికాలం వుంటుంది. ఆ తర్వాత పగలు తప్పక వస్తుంది. అదే విధంగా జీవితంలో కష్టాలు కూడా కొన్ని దినాల వరకే. ఆ తరువాత విజయవంతమైన కాలం తప్పక రాగలదు.

అనంత కరుణామయుడు అపార కృపాశీలుడు అయిన అల్లాహ్ పేరుతో


(٩٣) سُورَةُ الضُّحَىٰ مَكِّيَّةٌ (١١)
بِسْمِ اللَّهِ الرَّحْمَٰنِ الرَّحِيمِ
وَالضُّحَىٰ ① وَاللَّيْلِ إِذَا سَجَىٰ ② مَا وَدَّعَكَ رَبُّكَ وَمَا قَلَىٰ ③ وَلَلْآخِرَةُ خَيْرٌ لَّكَ مِنَ الْأُولَىٰ ④ وَلَسَوْفَ يُعْطِيكَ رَبُّكَ فَتَرْضَىٰ ⑤ أَلَمْ يَجِدْكَ يَتِيمًا فَآوَىٰ ⑥ وَوَجَدَكَ ضَالًّا فَهَدَىٰ ⑦ وَوَجَدَكَ عَائِلًا فَأَغْنَىٰ ⑧ فَأَمَّا الْيَتِيمَ فَلَا تَقْهَرْ ⑨ وَأَمَّا السَّائِلَ فَلَا تَنْهَرْ ⑩ وَأَمَّا بِنِعْمَةِ رَبِّكَ فَحَدِّثْ ⑪

**అనువాదం :** ఉజ్వల వంతమయిన పగలు సాక్షి! 1) మరియు రాత్రి సమయంలోని చీకటి సాక్షిగా అది వ్యాపించినప్పుడు 2) ఓ ముహమ్మద్! (సల్లం) నీ ప్రభువు నిన్ను విడిచిపెట్టనూ లేదు నీ పట్ల అయిష్టపడటమూ లేదు. 3) నిశ్చయంగా నీకు తర్వాతి కాలం పూర్వపుకాలం కన్నా ఉత్తమంగా వుంటుంది. 4) అతి త్వరలో నీ ప్రభువు నీకు పరమానందం కలిగే విధంగా అనుగ్రహిస్తాడు 5) ఆయన నిన్ను అనాథగా చూసి తోడ్పడలేదా? (నిశ్చయంగా ఆశ్రయం కల్పించాడు) 6) నీవు సత్యాన్వేషణలో విచారంగా వుండటం చూసి సన్మార్గం చూపాడు. (వహీని అవతరింపచేసి) 7) నిన్ను పేదరికంలో చూసి ధనవంతుడ్ని చేశాడు 8) కాబట్టి నీవు అనాథపై కాఠిన్యం చూపకు 9) అడిగే (యాచించే) వానిని కసురుకోవద్దు. 10) నీ ప్రభువు వరాలను చాటుతూ వుండు 11)

**వివరణ :** ఈ ఆయతులలో అల్లాహ్, ప్రవక్తకు ఉపశమనం కలిగిస్తూ అంటున్నాడు. ఓ ముహమ్మద్! (సల్లం) మేము నిన్ను విడిచి పెట్టామన్న నీ పట్ల అయిష్టపడ్డామన్న కలత ఎందుకు కలిగింది? మేము నీపై నిరంతరం మెహర్బానీ చేస్తూ వచ్చాము. నీవు అనాథగా ఉన్నప్పుడు నీ పోషణకు చక్కని ఏర్పాట్లు చేశాము. నీకు ధర్మం, విశ్వాసం తెలియకపోయినప్పుడు వహీ ద్వారా విశ్వాస మార్గాన్ని చూపాము. నీవు పేదవాడిగా వుంటే నిన్ను ధనవంతుడ్ని చేశాము. నీవు మా అనుగ్రహ పూరిత దృష్టిలో వున్నావని మాకు అప్పుడవని, ప్రియమయిన వాడవని భవిష్యత్తులో కూడ మా దయ, కారుణ్యం నీపై కురుస్తూ వుండగలదు. అని ఈ మాటల ద్వారా తెలుస్తోంది. నీవు ఎంతమాత్రం విచారపడవద్దు. కష్టాలు కొద్దికాలం వరకే అవి అతి త్వరగా దూరం కాగలవు.

చివరలో నీపై వ్యవహారణగా మంచిగా జరుగుతున్నట్లుగానే నీవు కూడ మా దాసుల పట్ల, ప్రత్యేకించి అనాథలు, నిరుపేదల పట్ల సద్ వ్యవహారణ చెయ్యి.

# సూరహ్ అలమ్ నష్రహ్

మక్కాలో అవతరించబడింది. 8 ఆయతులు 1రుకూ వున్నాయి.

## పరిచయం

ఈ సూరా మక్కాలో అవతరించబడింది. దైవ ప్రవక్తకు అడ్డంకులూ, అవాంతరాలే గాని, పరిస్థితి చక్కబడటం గాని, విజయం లభించే అవకాశాలు గాని కనుచూపు మేరలో కనబడని పరిస్థితులలో ఈ సూరా అవతరించింది. దైవ ప్రవక్త సల్లం కడు విచారంలో ఉండగా అల్లాహ్ ఈ సూరాలో విజయం లభించనున్నదన్న శుభవార్తను విజయ సూచనలను అందిస్తున్నాడు.

అనంత కరుణామయుడు అపార కృపాశీలుడు అయిన అల్లాహ్ పేరుతో




**అనువాదం :** ఓ ముహమ్మద్! మేము నీ హృదయకుహరాన్ని తెరువలేదా? (తప్పకుండా తెరిచాము) 1) మరియు నీ పైనుండి భారాన్ని దింపివేయలేదా? 2) అది నీ వీపును విరిచింది. 3) నీ ప్రస్తుతిని ఉన్నతం చేశాము. 4) అవును నిశ్చయంగా కష్టం తర్వాత సౌలభ్యం కూడా వుంది. 5) నిశ్చయంగా కష్టం తర్వాత సౌలభ్యం కూడా ఉంది. 6) కనుక నీవు పని చేశాక తీరిక దొరికినప్పుడు 7) ఆరాధనలో నిమగ్నుడవు అయిపో, నీ ప్రభువు వైపు సావధానుడవు అవ్వు. 8)

**వివరణ :** హజ్రత్ ముహమ్మద్ (సల్లం) ప్రవక్త కాక పూర్వం మక్కాలో తన కుటుంబంలో గొప్ప గౌరవం వుండేది. అందరూ ఆయన్ని సాదిఖ్ (సత్యవంతుడు) అనీ, అమీన్(అమానతు దారు) అనీ బిరుదులతో గుర్తింపునిచ్చారు. ఆయన (సల్లం) ప్రవక్తగా ప్రకటించుకున్న తర్వాత, ఖుర్ఆన్ను దైవవాణిగా పేర్కొన సాగినప్పుడు అందరూ ఆయనకు శత్రువులయ్యారు. ఆయన్ని కలుసుకోవడానికే సిద్ధంగా లేరు. ఆయన మాట వినడానికి సిద్ధంగా లేరు. అందరూ ఆయన్ని అయిష్ట పడేవారు. అందరూ ఆయనకు ప్రాణ శత్రువులయ్యారు. ఇటువంటి పరిస్థితులలో దైవప్రవక్త (సల్లం) తీవ్ర ఇబ్బందికి లోనయ్యారు. అల్లాహ్ ఆయనకు స్థైర్యం కలిగించాడు. "మీరు వ్యాకులపడ వద్దు అతి త్వరలోనే పరిస్థితులు మీకు అనుకూలంగా మారిపోగలవు. విజయం మీ పాదాక్రాంతమవుతుంది. జయం, సహాయం మీ వెంటవుంటాయి. కష్టాల ఈ యుగం బహుదీర్ఘమయినది కాదు. పైగా కష్టంతోపాటే సఫలతతో కూడిన కాలం కూడ వస్తుంది అని అల్లాహ్ వాగ్దానం చేస్తున్నాడు.

చివరలో అల్లాహ్ చెబుతున్నాడు. "ఓ ముహమ్మద్? (సల్లం) కష్టాలనెదుర్కొవడానికి శక్తికావాలి. ఆ శక్తి ఆరాధన వల్ల లభిస్తుంది. మీరు పనులు పూర్తిచేసుకుని తీరిక అయినప్పుడల్లా అల్లాహ్ ఆరాధనలో నిమగ్నులు అయిపోండి. అన్ని విషయాల నుండి నిరపేక్షులయిపోయి మీ ప్రభువుపై మనసు లగ్నం చేసి, మీ ప్రభువు వైపు మరలండి.

# సూరతుల్ తీన్

మక్కాలో అవతరించబడింది. 8 ఆయతులు 1 రుకూ వున్నాయి.

## పరిచయం

ఈ సూరా మక్కాలో అవతరించబడింది. ఈ సూరాలో వివరించబడిన విషయం, శిక్షా బహుమానాలు లభించడం సత్యం. ఎటువంటి కర్మ చేస్తే అటువంటి ప్రతిఫలాన్నే పొందవచ్చు. సదాచరణ చేసిన వారికి ఇహలోకంలోనూ, పరలోకంలోనూ సాఫల్యం వుంది. విద్యారంగంలో ఇతరుల కన్నా ముందు వున్న జాతిలాగా, ఐక్యతారంగంలో ఇతరుల కన్నా అగ్రగామి అయిన జాతిలాగా, ఆచరణ, నైతికతారంగంలో ఇతరులను మించిపోయిన జాతి ఇహపరాలలో తప్పక సాఫల్యం పొందుతుంది. ఇంకా దుష్కార్యాలు చేసిన జాతి ఇహ పరాలలో అందుకు శిక్ష అనుభవిస్తుంది. అజ్ఞానం, ఆచరణా శూన్యత, విభేదాలు, దుర్నీతి గలదయితే ఆ జాతి తప్పక నాశనమవుతుంది. అభివృద్ధి, సాఫల్యాల మార్గం, విశ్వాసం, ఆచరణల మార్గం కఠిన శ్రమతో కూడిన మార్గం.త్యాగాల మార్గం. ఏమనిషి ఏ జాతి అందుకోసం ధైర్యంగా నడుంబిగిస్తే, అల్లాహ్ తన కారుణ్యంతో సౌలభ్యం కలిగిస్తాడు. ఆ జాతి చూస్తుండగానే కొన్ని సంవత్సరాలలో అభివృద్ధి, సాఫల్యాల గమ్యాన్ని చేరుకుంటుంది. ఇంకా విశ్వాసం, ఆచరణల మార్గాన్ని విడిచిపెట్టిన జాతి, కఠిన శ్రమతో కూడిన మార్గాన్ని విడిచి పెట్టిన జాతికి వినాశకర మార్గం సులభమవుతుంది. విశ్వాసం, సదాచరణల మార్గాన్ని విడిచిపెట్టినందు వల్ల కొన్ని సంవత్సరాలలోనే సర్వనాశనం అయిపోతుంది. నేడు మన జాతిలో కోట్లాది అజ్ఞానులు వున్నారు. అందుకు జాతికి శిక్షలభిస్తోంది. ఈనాడు మనలో విభేదాలు చాలా వున్నాయి. జాతికి అందుకోసం కూడ శిక్ష లభిస్తోంది. ఈనాడు మనలో ఆచరణా రాహిత్యం కూడా అమితంగా వుంది. అఖరికి ఫర్జ్ కూడ నియమం తప్పక చేయడం లేదు. మనకు దాని శిక్ష కూడా లభిస్తోంది. నేడు మనలో నైతికత కూడ బాగా కొరవడింది. అందుకు నష్టాన్ని కూడ మనం అనుభవిస్తున్నాం. కనుక శిక్షా బహుమానాలు లభించడం సత్యం అని నిరూపించబడింది.

అనంత కరుణామయుడు అపార కృపాశీలుడు అయిన అల్లాహ్ పేరుతో

**అనువాదం :** అంజీర్ (అత్తి), జైతూన్ సాక్షిగా 1) సీనా పర్వతం సాక్షిగా 2) ఇంకా ఈ ప్రశాంత నగరం మక్కా సాక్షిగా 3) మేము మానవుణ్ని ఉత్తమ రూపంలో పుట్టించాము. రూపు రేఖల పరంగానూ, బుద్ధీ జ్ఞానాల పరంగానూ 4) తిరిగి అతడ్ని నీచాతి నీచుడుగా మార్చి వేశాము (అతడి బద్ధకం, అలసత్వం ఆచరణా రాహిత్యం వలన పరాభవం పాలు చేశాము. 5) కాని విశ్వసించినవారు, సదాచరణ చేసిన వారికోసం ఎన్నటికీ తరగని పుణ్యం, ప్రతిఫలం వున్నాయి. 6) కనుక ఓ ప్రవక్తా! ఇక మీదట ఎవరు నిన్ను శిక్షా బహుమానాల విషయంలో ధిక్కరించగలరు? 7) వారి అల్లాహ్ పాలకులందరి కన్నా ఉత్తమ పాలకుడు కదా? నిస్సందేహంగా అల్లాహ్ అందరు పాలకులకన్నా ఉత్తమ పాలకుడు, న్యాయం చేసే పాలకుడు. 8)

(٩٥) سُورَةُ التِّينِ مَكِّيَّةٌ (٢٨)

بِسْمِ اللّٰهِ الرَّحْمٰنِ الرَّحِيْمِ

وَالتِّيْنِ وَالزَّيْتُوْنِ ۙ وَطُوْرِ سِيْنِيْنَ ۙ وَهٰذَا الْبَلَدِ الْاَمِيْنِ ۙ لَقَدْ خَلَقْنَا الْاِنْسَانَ فِیْٓ اَحْسَنِ تَقْوِيْمٍ ۫ ثُمَّ رَدَدْنٰهُ اَسْفَلَ سٰفِلِيْنَ ۙ اِلَّا الَّذِيْنَ اٰمَنُوْا وَعَمِلُوا الصّٰلِحٰتِ فَلَهُمْ اَجْرٌ غَيْرُ مَمْنُوْنٍ ۭ فَمَا يُكَذِّبُكَ بَعْدُ بِالدِّيْنِ ۭ اَلَيْسَ اللّٰهُ بِاَحْكَمِ الْحٰكِمِيْنَ ۧ

వివరణ : శిక్షా బహుమానాల విషయం పూర్తిగా పక్కా వ్యవహారం అని ఈ సూరాలో తెలుపబడుతోంది. ఎవరు ఎటువంటి కర్మలు చేస్తే, అటువంటి ఫలితాన్నే పొందగలరు. వేప విత్తనాన్ని నాటి, అందులో నుంచి మామిడి చెట్టు మొలుస్తుందని భావిస్తే అతడి అభిప్రాయం శుద్ధతప్పు. ఇదే విధంగా దురాచరణ చేసి ఎవరైనా స్వర్గానికి పోతామని ఆలోచిస్తే అతడి ఈ ఆలోచన శుద్ధతప్పు. ఈ సూరాలో శిక్షాబహుమానాలు తప్పక లభిస్తాయనడానికి నాలుగు రుజువులు ఇవ్వబడ్డాయి.

1) మొదటి రుజువు అంజీర్ (అత్తి) పండుది. అది జూదీ కొండ ప్రాంతం. అక్కడ అత్తిచెట్లు విస్తారంగా వున్నాయి. ఈ ప్రాంతంలోనే హజ్రత్ నూహ్(అలై) నావ ఆగినది. ఈ ప్రాంతం హజ్రత్ నూహ్ (అలై) జాతికి ఇవ్వబడిన శిక్షాబహుమానాలను గుర్తుకు తెస్తుంది. విశ్వసించిన వారు, సదాచరణ చేసినవారు శిక్షనుండి తప్పించుకున్నారు. విశ్వసించని వారు, దుష్కర్మలు చేస్తూ వుండిన వారు శిక్షతో నాశనమయ్యారు. చివరికి ప్రవక్త భార్యపై, కుమారునిపై కూడా శిక్ష వచ్చి పడింది. ఇదే విధంగా ఆదం, హవ్వాల వలన తప్పు జరిగినప్పుడు ఇద్దరూ దిగంబరులయ్యారు. అప్పుడు అత్తి చెట్ల ఆకులతో తమ మర్మాంగాలను కప్పుకున్నారు. అత్తి చెట్లు, వాటి ఆకులు ప్రపంచంలో ఇంకా వున్నాయి. అవి శిక్షాబహుమానాల వ్యవహారం తప్పక జరుగుతుందన్న సంఘటనలను గుర్తుకు తెస్తాయి. కాబట్టి సదాచరణ చెయ్యండి. తద్వారా స్వర్గానికి అర్హులు కాగలరు.

శిక్షాబహుమానాలను రుజువు చేసే రెండవ రుజువు వస్తువు జైతూన్. ఈ ప్రాంతంలో జైతూన్ చెట్లు ఎక్కువగా వున్నాయి. అంటే బైతుల్ మఖ్దిస్. ఇక్కడ ఈసా(అ) జన్మించారు. అక్కడ ఆయన ఆరాధన చేసేవారు, హితబోధ చేసే వారు, ఆ రోజులలో యూదులు ఉత్తమ అనుచర సమాజం. ఈసా (అలై) కూడ యూద వంశంలోనే పుట్టారు. అల్లాహ్ యూదులను ధార్మిక నాయకత్వం నుండి తప్పించి మరొక జాతికి నాయకత్వం అప్పగించ దలచినట్లు తెలిసినప్పుడు, అల్లాహ్‌ను యూదులను నాయకత్వం నుండి తప్పించ వద్దని దుఆ చేశారు. అదే సమయంలో యూదులు ఈసా (అలై)ను హత్య చేయడానికి వస్తూ ఉన్నారు. అల్లాహ్ ఈసా (అలై)ను సజీవంగా ఆకాశంలోకి ఎత్తుకున్నాడు. అల్లాహ్ ఈసా (అలై)దుఆను అంగీకరించ లేదు. యూదులు విశ్వాసం కోల్పోయారు. పరమ దుర్మార్గులు అయ్యారు. ఇటువంటి స్థితిలో వారికి నాయకత్వం ఇవ్వబడదు. కనుక అల్లాహ్ ముసల్మానులను ఉత్తమ సమాజంగా చేశాడు. ఇక ముస్లింలే ధార్మిక నాయకులు, ప్రతినిధులు.

శిక్షా బహుమానాలను రుజువు చేసే మూడవ రుజువు సీనాయి పర్వతం. అంటే తూర్ కొండ. ఇక్కడే హజ్రత్ మూసా (అలై)కు ప్రవక్త పదవి లభించింది. ఈ ప్రదేశం ఇప్పటికీ ఉనికిలో వుంది. ఇక్కడ మూసా(అలై)కు ప్రవక్త పదవి లభించిందని రుజువు చేస్తోంది. ఆయన ఫిరౌన్ మరియు అతడి జాతిని విశ్వాసం, సదాచరణల వైపు ఆహ్వానించారు. ఫిరౌన్, అతడి జాతి దాన్ని తిరస్కరించారు. ధిక్కరించారు హింసా దౌర్జన్యాలకు పాల్పడ్డారు. అందువలన దైవశిక్ష అవతరించింది. ఫిరౌన్‌ను అతడి జాతితో సహా, అల్లాహ్ నైలునదిలో ముంచి వేశాడు.

శిక్షా బహుమానాలను రుజువు చేసే నాలుగో సాక్ష్యం, మక్కానగరం. మక్కానగరం ప్రస్తుతం ఉనికిలో వుంది శిక్షాబహుమానాల వ్యవహారం మిక్కిలి సత్యమైనదని ఈ నగరం సాక్ష్యమిస్తోంది. ఒకానొకప్పుడు అబ్రహారాజు దుర్బుద్ధితో కాబా కట్టడాన్ని నేలకూల్చాలని అక్కడి పౌరులపై హింసా దౌర్జన్యాలు చేయాలని 60 వేల సైన్యంతో వచ్చాడు. అల్లాహ్ అబాబీల్ (పక్షులు) ద్వారా వారిపై కంకర రాళ్ళు విసిరాడు. దానితో సైన్యం మొత్తం హతమయిపోయారు. అందరూ దైవ శిక్షకు గురి అయ్యారు. ఏదేశానికైనా మంచి బాదుషా, మంచి పాలకుడు అయినవాడు, మంచి వారికి బహుమానం, నేరస్తులు, గుండాలు హంతకులకు శిక్ష విధించాలి. అల్లాహ్ అందరికన్నా మంచి బాదుషా ఆయన దగ్గర న్యాయం వుంది. ఆయన మంచివారికోసం స్వర్గం నిర్మించాడు. చెడ్డవారికోసం నరకం నిర్మించాడు. ఈ సాక్ష్యాలు వివరణల తర్వాత శిక్షా

బహుమానాలను ఎవరు తిరస్కరించగలరు? అంటే శిక్షాబహుమానాలను తిరస్కరించేవారు బుద్ధిలేని వారు, పిచ్చివాళ్ళు మాత్రమే కాగలరు.

# సూరతుల్ అలఖ్

మక్కాలో అవతరించబడింది. 19 ఆయతులు 1రుకూ వున్నాయి.

అనంత కరుణామయుడు, అపార కృపాశీలుడు అయిన అల్లాహ్ పేరుతో

(٩٦) سُورَةُ الْعَلَقِ مَكِّيَّةٌ (١)

بِسْمِ اللَّهِ الرَّحْمَٰنِ الرَّحِيمِ

اقْرَأْ بِاسْمِ رَبِّكَ الَّذِي خَلَقَ ۝ خَلَقَ الْإِنسَانَ مِنْ عَلَقٍ ۝ اقْرَأْ وَرَبُّكَ الْأَكْرَمُ ۝ الَّذِي عَلَّمَ بِالْقَلَمِ ۝ عَلَّمَ الْإِنسَانَ مَا لَمْ يَعْلَمْ ۝

**అనువాదం :** ఓ ముహమ్మద్ నిన్ను పుట్టించిన నీ ప్రభువు పేరుతో పఠించు 1) పేరుకుపోయిన రక్తపు ముద్దతో మనిషిని పుట్టించాడు. 2) చదువు నీ ప్రభువు గొప్పగా కరుణించేవాడు. 3) ఆయన కలము ద్వారా జ్ఞానాన్ని నేర్పాడు. 4) మనుష్యునికి అతడు ఎరుగని విషయాలను నేర్పించాడు. 5)

**వివరణ :** హజ్రత్ ఆయిషా (రజి) తెలియచేస్తున్నారు. దైవప్రవక్త (సల్లం) కు నిజమయ్యే మంచి స్వప్నాల రూపంలో వహీ (దైవ సందేశం) రావడం ప్రారంభమయింది. ఆయన కలలో చూసింది నిజమయి తీరేది. తరువాత ఆయన ఒంటరితనాన్ని ఇష్టపడసాగారు. కొన్ని రోజులపాటు హిరా కొండగుహలో వుండిపోయి ఆరాధనలో లీనమయ్యేవారు. ఆయన భోజన పానీయాలు ఇంటి నుండి తీసుకు వెళ్ళి అక్కడ కొన్ని రోజులు గడిపి, తిరిగి హజ్రత్ ఖదీజా (రజి) దగ్గరకు వచ్చే వారు. ఆమె తిరిగి కొన్ని రోజుల కోసం భోజన సామాగ్రి యిచ్చేవారు. ఆయన (సల్లం) మరల హిరా కొండ గుహకు వెళ్ళే వారు.

ఒక రోజు ఆయన (సల్లం) హిరా కొండ గుహలో వుండగా అకస్మాత్తుగా ఆయనపై వహీ అవతరించింది. దైవదూత హజ్రత్ జిబ్రియీల్ (అలై) వచ్చి ఆయనతో "ఓ ముహమ్మద్! (సల్లం) చదవండి". ఆయన సల్లం బదులిచ్చారు. "నేను చదువుకున్న వాణ్ణి కాదు" అప్పుడు హజ్రత్ జిబ్రియీల్ హజ్రత్ ముహమ్మద్ సల్లం ను తన గుండెలకేసి గట్టిగా అదుముకున్నారు. ఈ విధంగా ఆదూత మూడుసార్లు తన గుండెలకేసి గట్టిగా అదుముకున్నారు. నాలుగోసారి అన్నారు. ఇఖ్రా బిఇస్మికల్లజీ ఖలఖ్ 1) ఖలఖల్ ఇన్సాన మిన్ అలఖ్ 2) ఇఖ్రా వరబ్బుకల్ అక్రమ్ 3) అల్ల జీ అల్లమబిల్ ఖలమ్ 4) అల్లమల్ ఇన్సాన మాలమ్ యలమ్. 5)

హజ్రత్ ఆయిషా (రజి) సెలవిస్తున్నారు. ఈ సంఘటన తర్వాత గడగడ వణుకుతూ, కంపించిపోతూ అక్కడ నుండి మరలారు. హజ్రత్ ఖదీజా వద్దకు చేరి "నాకు కంబళి కప్పు, నాకు కంబళి కప్పు" అన్నారు. ఆయనపై కంబళి కప్పబడింది. కొంతసేపటికి భయం తగ్గాక అన్నారు. "ఖదీజా(రజి) నాకేమయింది. నేనీ సంఘటన చూశాను. నాకు ప్రాణ భయం కలుగుతోంది." ఖదీజా(రజి) ఆ సంఘటన అంతా విని చెప్పారు. "ఓ ముహమ్మద్ (సల్లం) మిమ్మల్ని అల్లాహ్ ఎంతమాత్రం అవమానపర్చడు. మీరు బంధువుల పట్ల మంచిగా వ్యవహరిస్తున్నారు. సత్యం పలుకుతున్నారు. పేదలకు సహాయం చేస్తున్నారు. అతిథులను ఆదరిస్తున్నారు. ధర్మాన్ని బలపరుస్తున్నారు. ధర్మానికి తోడ్పడుతున్నారు.

తరువాత ఖదీజా (రజి) ఆయన (సల్లం)ను వెంటబెట్టుకుని వర్ఖా బిన్ నౌఫిల్ వద్దకు వెళ్ళారు. అతడు ఆమెకు బాబాయి కుమారుడు. క్రైస్తవుడు అయ్యారు. అరబీ, హిబ్రూ భాషలలో బైబిల్ వ్రాసేవారు. కడు వృద్ధులు, కంటి చూపు కోల్పోయారు. హజ్రత్ ఖదీజా (రజి) ఆయనతో, సోదరా! కాస్త మీ దౌహిత్రుని గాథ వినండి అన్నారు. హజ్రత్ వర్ఖా,

హజ్రత్ ముహమ్మద్ (సల్లం)తో, "మీరు చూసిందంతా వివరించండి" అన్నారు. హజ్రత్ ముహమ్మద్ సల్లం తాను చూసిందంతా వివరించారు. హజ్రత్ వర్ఖా అన్నారు. "ఈ దూతయే హజ్రత్ మూసా (అలై) వద్దకు వచ్చాడు. మీరు దేవుని ప్రవక్త. నేను మీ ప్రవక్త పదవీకాలంలో యువకుడిగా బలం కలవాడ్నిగా ఉండి వుంటే బాగుండేది. మీ జాతి వారు మిమ్మల్ని దేశం నుండి వెళ్ళగొట్టేస్తారు. అప్పటి వరకూ నేను బ్రతికి వుంటే బాగుంటుంది." దైవ ప్రవక్త (సల్లం) అన్నారు, "వీళ్ళు నన్ను దేశం నుండి వెళ్ళగొడ్తారా?" వరఖా జవాబిచ్చారు. "జాతి ప్రతి ప్రవక్తతోనూ శత్రుత్వం వహించింది. ఆ కాలంలో నేను గనక ఉండి ఉంటే మీకు సంపూర్ణ సహకారం అందిస్తాను." కాని త్వరలోనే వరఖా పరమపదించారు. (బుఖారీ ముస్లిం)

ఈ హదీసు ద్వారా తెలిసే విషయం, హజ్రత్ జిబ్రియీల్ ముందుగా దైవ ప్రవక్తతో అన్నది, "ఇఖ్రా" అని ఇఖ్రా అంటే 'చదువు' అని మొట్టమొదటగా చదివే విషయం చెప్పారు. మొట్టమొదట అవతరించిన వహీ చదవడం వ్రాయడానికి సంబంధించినది. కాని మనం చదవడం, వ్రాయడంలో అందరికన్నా వెనకబడి వున్నాం. దైవ ప్రవక్త సల్లం సెలవిచ్చారు. "అల్లాహ్ మొట్టమొదట కలాన్ని సృష్టించాడు. దానితో అన్నాడు "వ్రాయి" కలం అడిగింది, "ఏమి వ్రాయను?" అని. ప్రభువు అన్నాడు "ఉపన్యాసం వ్రాయి. ఖియామత్ (అంతిమ దినం) వరకూ జరగనున్నదంతా వ్రాయి."

దైవ ప్రవక్త (సల్లం) సెలవిచ్చారు, "విద్యనార్జించడం ప్రతి ముస్లింపై విధిగావున్నది."

ఫర్జ్ అంటే విధిగా చేయవలసిన పని. నమాజ్ చేయడం వలె. అంటే నమాజ్ చదవడం అవసరం. నమాజ్ చేయని వాడు తప్పు చేసినట్లే, అతడు ఫర్జ్‌ను విడిచిపెట్టాడు. అదే విధంగా ప్రతి ముస్లింపై విద్యార్జన ఫర్జ్‌గా వుంది. విద్యార్జన చేయని ముస్లిం నేరస్తుడు. అతడు ఫర్జ్‌ను విడిచిపెట్టాడు గనుక. ఈ నాడు కోట్లాదిగా ముస్లింలు అజ్ఞానులుగా ఉన్నారు. వారికి ధార్మిక విద్యగానీ ప్రాపంచిక విద్యగానీ ఏదీ రాదు. విద్యలేకుంటే ఏ జాతీ అభివృద్ధి చెందజాలదు. విద్య లేకుండా ఏజాతీ సాఫల్యం చెందజాలదు. జీవితం కోసం భోజనం నీరు ఎలా అవసరమో సాఫల్యం కోసం, అభివృద్ధి కోసం విద్య కూడా అంతే అవసరం. జాతి పెద్దలకు, సంఘ నాయకులకు మస్జిద్ ముతవల్లీలకు, చదువుకున్న ప్రతి వారూ విద్యార్జన విధి అనీ, జాతిని విద్యార్జన వైపు పురిగొల్పాలి ఈ విషయంలో ప్రయత్నించడం అవసరం. ఈ దిశగా అందరూ ఆలోచించవలసిన విషయం ఇది. ఈ విధంగా ప్రతి మొహల్లాలో మస్జిద్‌లో బైతుల్‌మాల్ (కోశాగారం) ఏర్పాటు చేసి విధవలు, అనాధలు, పేదలకు సహాయంతో పాటు జాతిలోని పేదలకు విద్యాసౌకర్యం కలిగించాలి. వాడలోని ఏ ముస్లిం బాలుడు లేక బాలిక నిరక్షరాస్యులుగా వుండకూడదు. దైవ ప్రవక్త (సల్లం) ప్రతి ముస్లింపై విద్యార్జన విధిగా చేయబడిందని సెలవిచ్చి ఉన్నారు. ధనికులకూ విద్య అవసరం. అంతే విధంగా పేదలకూ విద్య అవసరమే, మస్జిద్‌లో ధార్మిక విద్య, పాఠశాలలో ప్రాపంచిక విద్య ఈ విధంగా ధార్మిక, ప్రాపంచిక విద్య రెండూ అవసరమే. ప్రతివాడలోని ముస్లింలు గనక ఈ విధంగా చేస్తే ఇన్షాఅల్లాహ్ 20 లేక 25 ఏళ్ళలో ముస్లిం జాతి బ్రహ్మాండంగా అభివృద్ధి చెందగలదు. ఉన్నతస్థానాలకు చేరుకోగలదు.

كَلَّآ إِنَّ الْإِنسَانَ لَيَطْغَىٰٓ ۙ
أَن رَّآهُ اسْتَغْنَىٰ ۗ إِنَّ إِلَىٰ رَبِّكَ الرُّجْعَىٰ ۗ أَرَءَيْتَ الَّذِي
يَنْهَىٰ ۙ عَبْدًا إِذَا صَلَّىٰ ۗ أَرَءَيْتَ إِن كَانَ عَلَى
الْهُدَىٰٓ ۙ أَوْ أَمَرَ بِالتَّقْوَىٰ ۗ أَرَءَيْتَ إِن كَذَّبَ وَتَوَلَّىٰ ۗ
أَلَمْ يَعْلَم بِأَنَّ اللَّهَ يَرَىٰ ۗ كَلَّا لَئِن لَّمْ يَنتَهِ ۙ لَنَسْفَعًا
بِالنَّاصِيَةِ ۙ نَاصِيَةٍ كَاذِبَةٍ خَاطِئَةٍ ۚ فَلْيَدْعُ نَادِيَهُ ۙ
سَنَدْعُ الزَّبَانِيَةَ ۙ كَلَّا لَا تُطِعْهُ وَاسْجُدْ وَاقْتَرِب ۩

**అనువాదం :** కాని, మానవుడు పొగరెక్కి ప్రవర్తిస్తున్నాడు. 6) తనను తాను ధనికుడిగా చూసుకొని 7) నిశ్చయంగా అతడు నీ ప్రభువు వైపుకే మరలిపోవలసి వుంది. 8) దాసుడిని అడ్డగించే వ్యక్తిని చూశావానువ్వు. 9) ఒక దాసుడని అతడు నమాజ్ చేయసాగినపుడు. 10) చూడండి అతడు సన్మార్గంపై ఉన్నాడా. 11) లేక భయభక్తుల వైఖరి పాటించమని ఆదేశిస్తే ఎందుకు వారించాలి? 12) అతడు గనక సత్య ధర్మాన్ని ధిక్కరిస్తే, దాని నుండి మొహం తిప్పుకుంటే ఏమయిందో చూడండి. 13) దైవం చూస్తున్నాడని అతనికి తెలియదా? 14) అతడు దారికి రాకపోతే మేము అతడి నుదురు పట్టుకొని ఈడుస్తాము చూడండి. 15) ఆ అబద్ధాలకోరు, దోషి నుదుటిపై వెంట్రుకలు 16) అతడు తన సహాయకుల సమూహాన్ని పిలుచుకోమనండి. 17) మేము కూడ యాతన కలిగించే దూతలను పిలుచుకుంటాము. 18) చూడండి! వాడి మాటలు వినకండి. సజ్దాచెయ్యండి మరియు దైవసాన్నిధ్యం పొందుతూ ఉండాలి. 19)

దైవ ప్రవక్త (సల్లం) కాబా గృహంలో నమాజ్ చేయనారంభించినప్పుడు ఈ రెండవ భాగం అవతరించబడింది. దైవ ప్రవక్త సల్లం మఖామె ఇబ్రహీం వద్ద నమాజ్ చేస్తుండగా అబూజహల్ అటుగా వచ్చాడు. "ఓ ముహమ్మద్! నిన్ను నమాజ్ చేయవద్దని చెప్పాను కాదా" అంటూ ఆయనను హెచ్చరించ సాగాడు. దైవ ప్రవక్త సల్లం వాడిని కఠినంగా కసిరి కొట్టారు. అందుకు వాడు, "ఓ ముహమ్మద్! ఏం చూసుకొని ఎవరి సాయంతో నన్ను కసురుకొంటున్నావు? మక్కాలో నన్ను బలపరచే వారు చాలా మంది వున్నారు. ముస్లింలు కొద్ది మందే ఉన్నారు" (నిసాయి, అహ్మద్, తిర్మిజీ) అందుకు జవాబుగా అల్లాహ్ ఈ సూరాను అవతరింపచేశాడు. "ఓ ముహమ్మద్! జబానియా అంటే శిక్షను అమలు పరచే దూతలను పిలుచుకుంటాము అని వాడికి చెప్పు" అన్నాడు. వారు కోట్లాది మంది వున్నారు. జబానియా దూతలు ధర్మానికి సహాయంగా ఆకాశాన్నుండి దిగి వస్తారు. బదరు యుద్ధంలో ధర్మానికి సహాయపడేందుకు వచ్చారు. ముస్లింలు గనక ధర్మంపై ఉంటే తక్కువ సంఖ్యలో వున్నామని చింతించ వలసిన పనిలేదు. వారికి సాయపడేందుకు జబానియా దూతలు వస్తారు. హజ్రత్ ముహమ్మద్ (సల్లం తన అనుచరులను సన్మార్గంపై నడిపింపచేస్తున్నారు. సన్మార్గంలోని మేలు ఏమంటే అందులో ఇహలోక సాఫల్యం, పరలోక మోక్షం ఇమిడి వున్నాయి.

ఈ సూరాలో అబూజహల్‌కు వార్నింగ్ వుంది. ధర్మ వ్యతిరేకతను మానుకోవాలి. మేము వాడిని ఇహలోకంలో పరాభవం పాలు చేస్తాము. పరలోకంలో బాధాకర శిక్షను ఇస్తాము. మరల అబూజహల్‌కు వార్నింగ్ ఇవ్వబడింది. వాడు తన సహాయకులను పిలుచుకో వచ్చు. దైవ ప్రవక్త (సల్లం)కు సహాయంగా జబానియా దూతలు వస్తారు. ఇక పోటీ జరిగితే ధర్మపరులు విజయం సాధిస్తారు. ఎంత నమ్మకంతో, దీక్షతో అబూజహల్‌కు వార్నింగ్ ఇవ్వబడిందంటే, ఈ పని దైవం మాత్రమే చేయగలడు. అతడే ఈ పని చేయగలడు. భవిష్యత్ పరిస్థితులు ఆయనకే తెలుసు. కనుక నిస్సందేహంగా ఖుర్‌ఆన్ దైవగ్రంథం. ఆయన చూపిన మార్గమే సాఫల్య మార్గం.

# సూరతుల్ ఖ్రద్ర్

మక్కాలో అవతరించబడింది. 5 ఆయతులు 1రుకూ వున్నాయి.

## పరిచయం

ఇది మక్కాలో అవతరించబడిన సూరా. ఈ సూరాను అవతరింపచేయడంలోని ఉద్దేశ్యం, ప్రజలకు ఖుర్ఆన్ పట్ల విలువా గౌరవాలు, మరియు ప్రాముఖ్యతను తెలియపర్చడమే. ఖుర్ఆన్‌లోని వరుసక్రమంలో సూరయె అలఖ్ తర్వాత ఈ సూరాను వుంచడం ద్వారా తెలిసే విషయం. ఏ పవిత్ర గ్రంథం అవతరణ అయితే అలఖ్ సూరాలోని మొదటి 5 ఆయతులతో ప్రారంభమయ్యిందో, దాని గురించే ఈ సూరాలో అది ఎటువంటి విలువయిన రాత్రి అదృష్టాన్ని తీర్చిదిద్దే రాత్రిలో అవతరించ బడిందో ఎటువంటి ఉన్నత గౌరవం గల గ్రంథమో ప్రజలకు తెలియచేయబడింది.

**అల్లాహ్ సెలవిచ్చాడు, మేము ఖుర్ఆన్‌ను అవతరింపచేశాము.** అంటే ఇది ఏ మానవుడి చేతనో వ్రాయబడిన గ్రంథం కాదు. దైవం చేత అవతరింప చేయబడిన గ్రంథం. మరో విషయం ఇది లయ్‌లతుల్ ఖ్రద్ అంటే విలువయిన రాత్రిలో అవతరింపచేయబడింది. (షబెఖ్రద్) అంటే జాతకాలు మారే రాత్రి, శుభాలతో కూడిన రాత్రి. ఖుర్ఆన్ అవతరించిన రాత్రి అంటే అది మామూలు రాత్రి కాదు. అది అదృష్టాలను మార్చివేసే రాత్రి. ఈ రాత్రిన ఖుర్ఆన్ అవతరించడం అంటే కేవలం ఒక గ్రంథం అవతరించడం కాదు. పైగా అది కేవలం, ఖురైష్‌లను మాత్రమో, కేవలం అరబ్బులను మాత్రమే కాక ప్రపంచ జాతకాన్నే మార్చి పారేస్తుంది. ఈ విషయమే సూరా దుఖాన్‌లో చెప్పబడింది.

ఆ వివరమైన గ్రంథం సాక్షి! నిస్సందేహంగా మేము దీన్ని శుభాలతో కూడిన రాత్రిలో అవతరింపచేశాము. నిస్సందేహంగా మేము హెచ్చరించే వారము. ఈ రాత్రిలోనే ప్రతి దృఢమైన పని గురించి నిర్ణయించబడుతుంది. ఇక్కడే అదృష్టాల నిర్ణయం జరుగుతుంది. ఇక్కడే, నష్టం, లాభం, ఆరోగ్యం, పేదరికం సంపన్నతల నిర్ణయాల తీర్పులు ఈ రాత్రినే జరుగుతాయి. మా ఆజ్ఞతోనే ఈ తీర్పులు జరుగుతాయి. మేమే ప్రవక్తలనుగా చేసి, దూతలను పంపిస్తాము. ఖుర్ఆన్ నీ ప్రభువు ద్వారా పంపబడిన కారుణ్యం. వినేవాడు, ఎరిగిన వాడు ఆయనే. (సూరయె దుఖాన్ 1-6)

అనంత కరుణామయుడు, అపార కృపాశీలుడు అయిన అల్లాహ్ పేరుతో

آیاتها ٥ (٩٧) سُورَةُ الْقَدْرِ مَكِّيَّةٌ (٢٥) رکوعها ١

بِسْمِ اللّٰهِ الرَّحْمٰنِ الرَّحِيْمِ

إِنَّآ أَنزَلْنٰهُ فِى لَيْلَةِ الْقَدْرِ ۝ وَمَآ أَدْرٰىكَ مَا لَيْلَةُ الْقَدْرِ ۝ لَيْلَةُ الْقَدْرِ خَيْرٌ مِّنْ أَلْفِ شَهْرٍ ۝ تَنَزَّلُ الْمَلٰٓئِكَةُ وَالرُّوحُ فِيهَا بِإِذْنِ رَبِّهِم مِّن كُلِّ أَمْرٍ ۝ سَلٰمٌ هِىَ حَتّٰى مَطْلَعِ الْفَجْرِ ۝

అనువాదం : మేము ఖుర్ఆన్‌ను ఘనమైన రాత్రిలో అవతరింపచేశాము. 1) ఆ ఘనమైన రాత్రి ఏదో నీకు తెలుసా 2) ఘనమైన రాత్రి వెయ్యినెలలకంటే ఉత్తమమయింది. 3) ఇందులో జిబ్రియీల్ మరియు దూతలు తమ ప్రభువు అనుమతితో తఖ్‌దీర్ (అదృష్టం) నిర్ణయాలు తీసుకొని దిగివస్తారు. 4) ఈ వ్యవధి ఉదయం వరకు శుభకరమైనది 5)

వివరణ : లయ్‌లతుల్ ఖ్రద్ రమజాన్ మాసంలో ఆఖరి దశకంలోని బేసి రాత్రులలో ఏదో ఒక బేసి రాత్రి అని ప్రామాణిక హదీసుల ద్వారా రుజువు చెయ్యబడింది. దీన్ని గోప్యంగా ఉంచడంలో మర్మం, ప్రజలు ఐదుబేసి రాత్రులలో ఆరాధన చేసి లయ్‌లతుల్ ఖ్రద్‌ని అన్వేషించాలి అన్నదే.

లయలతుల్ ఖ్ద్ర్ విశిష్టత ఏమంటే లయ్‌లతుల్ ఖ్ద్ర్ ఒక్కరాత్రి చేసిన ఆరాధన వెయ్యి నెలలలో చేసిన ఆరాధన కంటే ఉత్తమమయింది. ఎవరైనా వెయ్యి మాసాలపాటు రాత్రిళ్ళు ఆరాధన, పగలు ఉపవాసంలో పాల్గొనడం వల్ల లభించే పుణ్యంకన్నా ఎక్కువ పుణ్యం, కేవలం ఒక్క రాత్రి అంటే లయ్‌లతుల్ ఖ్ద్ర్ రాత్రిని పొందితే లభిస్తుంది. వెయ్యి మాసాలు అంటే 83 సంవత్సరాల 4 నెలలు. ఉమ్మతె ముహమ్మదియా (ముహమ్మద్ (సల్లం) అనుచార సమాజం)పై అల్లాహ్ చేసిన మహోపకారం. ఐదు బేసి రాత్రులలో ఆరాధన చేసినట్లయితే 83 సంవత్సరాల 4 నెలల ఆరాధన యొక్క పుణ్యం లభిస్తుంది.

లయ్‌లతుల్ ఖ్ద్ర్‌లో జిబ్రియీల్ (అలై) దూతలతో భూప్రపంచానికి వస్తారు. ఒక సంవత్సరం కాలం కోసం అల్లాహ్ నిర్ణయించిన పనులు నిర్వర్తించడానికి వస్తారు. విశ్వాసులు ఆ రాత్రి షైతాను కీడునుండి సురక్షితంగా వుంటారు. లేక దైవ దూతలు విశ్వాసులకు సలామ్ చేస్తారు లేక దూతలే పరస్పరం సలామ్ చేసుకుంటారు. షబెఖ్ద్ర్ కోసం మహాప్రవక్త ముహమ్మద్ (సల్లం) ప్రత్యేకించి ఈ దుఆ నేర్పారు. "అల్లాహుమ్మ ఇన్నక అఫువన్ తుహిబ్బుల్ అఫ్వ ఫఅఫ్ అన్నీ" (సునన్ తిర్మిజీ, ఇబ్ను మాజ) అందువలన షబెఖ్ద్ర్‌లో ఈ దుఆ విరివిగా చేయాలి.

ఖుర్‌ఆన్ అల్లాహ్ గ్రంథం. ఖుర్‌ఆన్ అల్లాహ్ కారుణ్యం. ఖుర్‌ఆన్ అదృష్టాన్ని మార్చివేసే గ్రంథం. ఒక జాతి ఖుర్‌ఆన్ చూపిన సూత్రాలను అనుసరిస్తే ఆజాతి అదృష్టం మారిపోతుంది. అది బలహీనంగా ఉంటే, శక్తివంతంగా, అది పరాభవం పాలు అయినదయితే గౌరవం కలదయిపోతుంది. అజ్ఞానంలో వుంటే, విజ్ఞాన వంతం అయిపోతుంది. అది పేదరికంలో వుండి వుంటే సంపన్నవంతం అయిపోతుంది. దారితప్పినదయితే అది హితబోధను పొందగలుగుతుంది. ఖుర్‌ఆన్ బహు గొప్ప గ్రంథం. అది అవతరించిన రాత్రి లయ్‌లతుల్ ఖ్ద్ర్ అయింది. ఏనెలలో అది అవతరించబడితే ఆనెల పవిత్ర రమజాన్ మాసం అయిపోతుంది. ఏ ప్రవక్తపై అవతరించబడిందో ఆయన ప్రవక్తలందరికీ నాయకుడయ్యారు. ఏ ఉమ్మత్‌పై అవతరించబడిందో అది అత్యుత్తమ ఉమ్మత్ అయింది. ఖుర్ ఆన్ దైవ కారుణ్యాల ఖజానా. విశ్వాసం, హితబోధల సాగరం. మనిషి ఎప్పుడు ఖుర్‌ఆన్‌ను పఠించినా అవూజు బిల్లాహి మినష్షయ్‌తా నిర్ర జీమ్ పఠిస్తాడు. దానివల్ల షైతాను దూరంగా పారిపోతాడు.

ఇప్పుడు మనం వున్నాం. ఖుర్‌ఆన్ వుంది. ఈ ఖజానా నుండి, రత్నాలు, మాణిక్యాలు, వెండీ బంగారాలు ఎవరికెంత కావాలో తీసుకోవచ్చు. అడ్డగించే వారేలేరు. వ్యతిరేకి ఎవరూ లేరు. శత్రువు ఎవరూ లేరు. ఈనాడు ప్రజలు హితబోధకు దూరంగా వున్నారు అంటే ఖుర్‌ఆన్‌కు దూరంగా ఉండటం వల్లనే. ఖుర్‌ఆన్‌ను వినరు అర్థం చేసుకోరు. ఖుర్‌ఆన్ చదవరు. ఖుర్‌ఆన్ హితబోధల సాగరం. ఎలాగయినా ఇక్కడ మీరు హితబోధ లభిస్తుంది. ఖుర్‌ఆన్ తప్ప ఇతర గ్రంధాల విషయం అలాకాదు.

# సూరతుల్ బయ్యిన

మదీనాలో అవతరించబడింది. 8 ఆయతులు 1 రుకూ వున్నాయి.

## పరిచయం

ఇది మదీనాలో అవతరించబడిన సూరా. గ్రంథంకలవారు బహుదైవారాధకులకు హజ్రత్ ముహమ్మద్ (సల్లం) దైవ ప్రవక్త అన్న విషయం స్పష్టంగా తెలిసినప్పుడు ఈ సూరా అవతరించింది. అయినప్పటికీ వారు ఆయనను తిరస్కరించారు. ప్రజలను కుఫ్ర్ (తిరస్కార) స్థితి నుండి వెలికి తీయడానికి, ప్రజల భేదాభిప్రాయలను పరిష్కరించడానికి

గ్రంథంతో పాటు, ప్రజల ఎదుట ధర్మాన్ని విశదపరచడానికి, తన వాక్కు, కర్మల ద్వారా స్పష్టం చేయడం కోసం ఒక ప్రవక్త అవసరం అన్న ఉద్దేశ్యం వెల్లడించబడింది. అందుకోసమే అల్లాహ్ హజ్రత్ ముహమ్మద్ సల్లంను తన ప్రవక్తగా ప్రజల మార్గదర్శనం కోసం పంపాడు. ప్రజలు ప్రవక్తపై విశ్వాసం, ఆయన తెచ్చిన గ్రంథంపై విశ్వాసం ఉంచి ప్రవక్తకు విధేయత చూపడంలోనే ప్రజల సాఫల్యం ఇమిడి వుంది.

శ్రేష్టత : ఒక హదీసులో వుంది. దైవప్రవక్త సల్లం హజ్రత్ అబీ ఇబ్నె కాబ్ (రజి)తో "నీకు 'లమ్‌యకునిల్లజీన కఫరూ' వినిపించమని అల్లాహ్ నన్ను ఆజ్ఞాపించాడు." హజ్రత్ అబీ ఇబ్నె కాబ్ (రజి) అడిగారు. "ఏమిటి! అల్లాహ్ నాపేరు పలికి ఈ ఆదేశమిచ్చాడా?" ఆయన సల్లం సెలవిచ్చారు 'అవును' అని. ఇది విని అబీఇబ్నె కాబ్(రజి) ఆనంద బాష్పాలు కార్చారు. (బుఖారీ)

హజ్రత్ అబీ ఇబ్నె కాబ్ (రజి) గ్రంథం కలవారిలోని వారు. దైవ ప్రవక్త సల్లమ్‌పై విశ్వాసం ప్రకటించారు. ఈ సూరాలో విశ్వాసులకు శుభవార్త వుంది. అందుచేత అల్లాహ్ ఆయనపై గౌరవంతో ఈ సూరా ఆయనకు వినిపించమని తన ప్రవక్తను ఆదేశించాడు. అల్లాహ్ తరపునుండి ఈ గౌరవాన్ని చూసి ఆయన కంపించిపోయారు. ఇది విశ్వాసానికి ప్రబల నిదర్శనం.

అనంత కరుణామయుడు, అపార కృపాశీలుడు అయిన అల్లాహ్ పేరుతో

آياتها ٨ (٩٨) سُورَةُ الْبَيِّنَةِ مَدَنِيَّةٌ (١٠٠) ركوعها ١

بِسْمِ اللَّهِ الرَّحْمَٰنِ الرَّحِيمِ

لَمْ يَكُنِ الَّذِينَ كَفَرُوا مِنْ أَهْلِ الْكِتَابِ وَالْمُشْرِكِينَ مُنفَكِّينَ حَتَّىٰ تَأْتِيَهُمُ الْبَيِّنَةُ ۝ رَسُولٌ مِّنَ اللَّهِ يَتْلُو صُحُفًا مُّطَهَّرَةً ۝ فِيهَا كُتُبٌ قَيِّمَةٌ ۝

అనువాదం : వారి వద్దకు స్పష్టమయిన నిదర్శనం ఏదీ రానంత వరకు, గ్రంథం కలవారిలో ముష్రికులలో తిరస్కారులయిన వారు తమ తిరస్కార ధోరణిని మానుకోని వారు. 1) అల్లాహ్ తరపున, ప్రవక్త చదివి వినిపించిన పవిత్ర పుటలను 2) అందులో సత్యమైన సూటి అయిన ఆదేశాలు వ్రాయబడి వున్నాయి. 3)

వివరణ : పవిత్ర ఖుర్‌ఆన్ వరుసక్రమంలో సూరా అలఖ్, మరియు సూరా ఖద్ర్ తరువాత ఈ సూరా వచ్చింది. సూరా అలఖ్‌లో అది అన్నింటికన్నా మొదటి వహీ అని తెలుపబడింది. ఖద్ర్ సూరాలో అది లయ్‌లతుల్ ఖద్ర్‌లో అవతరింపచేయబడిందని, తెలుపబడింది. బయ్యిన సూరాలో ఖుర్‌ఆన్‌తో పాటు ఒక ప్రవక్తను పంపడం ఎందుకు అవసరమో తెలుపబడుతోంది.

మొట్టమొదట ప్రవక్తను పంపవలసిన అవసరం వివరించబడింది. ప్రపంచంలోని ప్రజలు, గ్రంథంకల వారిలోని వారయినా, ముష్రికులయినా, వారు మునిగి వున్న కుఫ్ర్ స్థితి నుండి వారు బయట పడటం అన్నది సత్యవంతుడు, అమానతుదారు అయినవాడు. సుగుణాలలో ఉత్తమ స్థాయికి చెందిన వాడు, వెనుకటి ఆకాశగ్రంథాలలో అధర్మంగా చేయబడిన మార్పులూ చేర్పులు లేకుండా పరిశుద్ధ పరచబడి, సత్యమయిన సక్రమమయిన బోధనలపై ఆధారపడిన దైవ గ్రంథాన్ని, సత్యమయిన దాని అసలు రూపంలో ప్రజల ఎదుట సమర్పించే వాడు అయిన ఒక ప్రవక్త లేకుండా సాధ్యంకాదు.

وَمَا تَفَرَّقَ الَّذِينَ أُوتُوا الْكِتَابَ
إِلَّا مِنْ بَعْدِ مَا جَاءَتْهُمُ الْبَيِّنَةُ ۝ وَمَا أُمِرُوا إِلَّا
لِيَعْبُدُوا اللَّهَ مُخْلِصِينَ لَهُ الدِّينَ حُنَفَاءَ وَيُقِيمُوا
الصَّلَاةَ وَيُؤْتُوا الزَّكَاةَ وَذَٰلِكَ دِينُ الْقَيِّمَةِ ۝ إِنَّ الَّذِينَ
كَفَرُوا مِنْ أَهْلِ الْكِتَابِ وَالْمُشْرِكِينَ فِي نَارِ جَهَنَّمَ خَالِدِينَ
فِيهَا أُولَٰئِكَ هُمْ شَرُّ الْبَرِيَّةِ ۝ إِنَّ الَّذِينَ آمَنُوا وَعَمِلُوا
الصَّالِحَاتِ أُولَٰئِكَ هُمْ خَيْرُ الْبَرِيَّةِ ۝ جَزَاؤُهُمْ عِنْدَ رَبِّهِمْ
جَنَّاتُ عَدْنٍ تَجْرِي مِنْ تَحْتِهَا الْأَنْهَارُ خَالِدِينَ فِيهَا أَبَدًا
رَضِيَ اللَّهُ عَنْهُمْ وَرَضُوا عَنْهُ ذَٰلِكَ لِمَنْ خَشِيَ رَبَّهُ ۝

**అనువాదం :** గ్రంథం ఇవ్వబడినవారు. స్పష్టమైన బోధనలు వచ్చిన తర్వాత విభేదాలు, విభజనలలో పడిపోయారు. 4) వారికి ఆదేశమైతే ఇదే అయింది. చిత్తశుద్ధితో కూడిన ఆచరణతో దైవారాధన చేయండి. ఏకాగ్రతతో నమాజ్ చేయండి, జకాత్ ఇవ్వండి ఇదే సత్యధర్మం 5) గ్రంథం కలవారు, ముష్రికులలో కుఫ్రుకు పాల్పడ్డవారు నిశ్చయంగా నరకాగ్నిలో ప్రవేశిస్తారు. హీనాతిహీనమైన ప్రాణులు వీరే. 6) విశ్వసించినవారు, సత్కర్మలు చేసినవారు నిస్సందేహంగా ఉత్తమ ప్రాణులు. 7) వారి ప్రతిఫలం, వారి ప్రభువు వద్ద స్వర్గంలో ఉన్నత స్థానం వుంది. ఆ స్వర్గం క్రింద కాలువలు ప్రవహిస్తూ వుంటాయి. అందులో వారు శాశ్వతంగా వుంటారు. అల్లాహ్ వారిని అంగీకరించాడు. వారూ అల్లాహ్‌ను అంగీకరించారు. ఈ బహుమానం తన ప్రభువుకు భయపడేవానికే. అంటే అల్లాహ్‌కు భయపడుతూ జీవితం గడిపేవానికే. 8)

**వివరణ :** ప్రవక్తలందరూ కేవలం అల్లాహ్‌ను ఆరాధించమని, ఆయనతో ఎవరినీ చేర్చవద్దనీ, నమాజ్ చేయమనీ, జకాత్ చెల్లించమని ఆజ్ఞాపించారు. యూదులు ఉజైర్‌ను అల్లాహ్ కుమారుడు అన్నారు. క్రైస్తవులు ఈసా(అలై)ను అల్లాహ్ కుమారుడు అన్నారు. మక్కా వాసులు ఇబ్రాహీం(అలై) విధానాన్ని విడిచి ఆరాధించారు. గ్రంథంకలవారు, ముష్రికులు ఏకేశ్వరోపాసనను వదలి బహుదైవారాధన చేయసాగారు. వారికి హితబోధ మరియు సంస్కరణ కోసం అల్లాహ్ హజ్రత్ ముహమ్మద్ (సల్లం)ను ప్రవక్తగా చేసి పంపాడు. ఖుర్‌ఆన్ అవతరింపచేశాడు. అందులో సత్యమయిన, శుద్ధమయిన ఇస్లాంను సమర్పించడం జరిగింది. ఇక గ్రంథంకలవారు, ముష్రికులు ఈ ప్రవక్తను, ఖుర్‌ఆన్‌ను తెలుసుకోవడానికి తిరస్కరిస్తారు. వారు హీనాతి హీనులయిన ప్రాణులు. వారికి శిక్ష నరకం అవుతుంది. అందులో వారు శాశ్వతంగా వుంటారు. ఇంకా ప్రవక్తను విశ్వసించిన వారు, ప్రపంచంలోనూ బాగా ఉంటారు. పరలోకంలోనూ స్వర్గానికి అర్హులు అవుతారు. అక్కడ వారు సుఖ భోగాలతో జీవితం గడుపుతారు.

# సూరతుల్ జిల్‌జాల్

మదీనాలో అవతరించబడింది. ఇందులో 8 ఆయతులు ఒక రుకూ వున్నాయి.

ఈ సూరా మదీనాలో అవతరించబడింది. ఖియామత్ తప్పక వస్తుందని, లెక్క తీసుకోవడం తథ్యం అని రవ్వంత పుణ్యం చేసిన వారికి కూడా బదులుగా బహుమతి లభిస్తుందని, రవ్వంత అయినా పాపం చేసిన వానికి ప్రతి ఫలంగా శిక్ష విధించబడుతుందని ఈ సూరాలో అల్లాహ్ స్పష్టం చేస్తున్నాడు. నమాజ్ చేయకపోవటం తల్లి దండ్రుల పట్ల అవిధేయత చూపటం పెద్ద పాపాలు. పెద్దపెద్దపాపాలు చేస్తున్నవారి పర్యవసానం ఏమవుతుందో బాగా ఆలోచించ వలసిన విషయం. మామూలు పాపాలకు శిక్షవుండగా, పెద్ద పాపాలకు శిక్ష ఎందుకు వుండదు? దైవ దర్బారులో భూమి సాక్ష్యమిస్తుంది. ఈ మనిషి ఫలానాచోట, ఫలానా సమయంలో ఈ పాపం చేశాడు. ఈ నేరం చేశాడు అంటుంది. ఒక న్యాయస్థానంలో నేరస్తుడని, నమ్మక ద్రోహి అనీ దుష్టుడని రుజువు అయినప్పుడు, శిక్ష నుండి ఎలా తప్పించుకోగలడు.

అనంత కరుణామయుడు, అపార కృపాశీలుడు అయిన అల్లాహ్ పేరుతో

آياتها ٨ (٩٩) سُورَةُ الزِّلْزَالِ مَدَنِيَّةٌ (٩٣) ركوعها ١

بِسْمِ اللّٰهِ الرَّحْمٰنِ الرَّحِيْمِ

اِذَا زُلْزِلَتِ الْاَرْضُ زِلْزَالَهَا ﴿۱﴾ وَاَخْرَجَتِ الْاَرْضُ
اَثْقَالَهَا ﴿۲﴾ وَقَالَ الْاِنْسَانُ مَا لَهَا ﴿۳﴾ يَوْمَئِذٍ تُحَدِّثُ
اَخْبَارَهَا ﴿۴﴾ بِاَنَّ رَبَّكَ اَوْحٰى لَهَا ﴿۵﴾ يَوْمَئِذٍ يَّصْدُرُ النَّاسُ
اَشْتَاتًا ۙ لِّيُرَوْا اَعْمَالَهُمْ ﴿۶﴾ فَمَنْ يَّعْمَلْ مِثْقَالَ ذَرَّةٍ
خَيْرًا يَّرَهٗ ﴿۷﴾ وَمَنْ يَّعْمَلْ مِثْقَالَ ذَرَّةٍ شَرًّا يَّرَهٗ ﴿۸﴾

**అనువాదం :** భూమి పూర్తి తీవ్రతతో కదిలించివేయబడినప్పుడు. (అంటే భూమిలో తీవ్ర భూకంపం వస్తుంది) 1) మరియు భూమి తనలోని భారాన్నంతటినీ బయటకు విసరి వేస్తుంది. 2) మనిషి అంటాడు, దీనికేమీ అయిపోయింది. 3) ఆ రోజు అది తన సంగతులను వినిపిస్తుంది. (మనిషి భూమిపై ఎటువంటి కర్మలు చేస్తూ వున్నాడో) 4) ఎందుకంటే దాని ప్రభువు దానికి ఇలా చేయాలని ఆజ్ఞాపించి వుండవచ్చు. 5) ఆ రోజు ప్రజలు (సమాధుల నుండి లేచి) వివిధ వర్గాలలో చేరిపోతారు. (అంటే ఏకేశ్వరోపాసన చేసేవారు, షిర్క్‌చేసే వారు, బిద్‌అత్ చేసేవారు వగైరా) వారికి వారి కర్మలను చూపెట్టబడాలని 6) కనుక ఏకాస్త పుణ్యం చేసుకున్నా అతడు దాన్ని చూసుకుంటాడు. 7) ఇంకా ఏకాస్త పాపం చేసుకున్న వాడయినా దాన్ని అతడు చూసుకుంటాడు. 8)

వివరణ : ఖియామత్‌నాడు మనిషి కర్మలకు భూమి సాక్ష్యం ఇస్తుంది. హదీసులో ఇలా వుంది. దైవ ప్రవక్త సల్లం ఈ ఆయత్ పఠించి అడిగారు, భూమి సంగతులు ఏవో మీకు తెలుసా?

సహాబా విన్నవించుకున్నారు, "దైవం మరియు దైవ ప్రవక్తకే బాగా తెలుసు." ఆయన సల్లం సెలవిచ్చారు. "దాని సంగతులు ఇవి. ఫలానా దాసుడు లేక ఫలానా దాసురాలు భూమిపై చేసిన దాన్నంతా భూమి సాక్ష్యం ఇస్తుంది. ఫలానా ఫలానా వ్యక్తి ఫలానా ఫలానా కర్మలు, ఫలానా ఫలానా రోజుచేశాడు అంటుంది.

(తిర్మిజి, అస్‌హాబు సుఫ్ఫతుల్ ఖియామ, మస్నద్ అహ్మద్. 2వ భాగం, 374 వ పేజి)

# సూరతుల్ ఆదియాత్

మక్కాలో అవతరించబడింది. 11 ఆయతులు ఒక రుకూ ఉన్నాయి.

## పరిచయం

ఇది మక్కాలో అవతరించబడిన సూరా. ఇందులో గుర్రాలను ఉదాహరణగా అల్లాహ్ సెలవిస్తున్నాడు. గుర్రాలు ఏవిధంగా విశ్వాసపాత్రంగా విధేయతను తమ యజమాని పట్ల కలిగి వుంటాయో, మనిషి అల్లాహ్ పట్ల అంత మాత్రం విశ్వాస పాత్రత, కృతజ్ఞత చూపడం లేదు. అంటే మనిషి జంతువుకన్నా హీనమయిపోయాడు. అతని విధేయత పాటించని, విశ్వాసం చూపని గుర్రానికి అతడి వద్ద ఎటువంటి విలువా గౌరవం లేవని కూడా మనిషికి తెలుసు. అదే విధంగా మనిషి అల్లాహ్‌కు కృతజ్ఞత చూపకపోతే అతడ్ని ఆరాధించకపోతే అల్లాహ్ వద్ద అతనికి ఎటువంటి విలువా గౌరవం వుండవని అతడు గ్రహించడేమిటి? గుర్రాలు తమ యజమానికి ఎలా విశ్వాసపాత్రమవుతాయో మనిషి కూడా తన ప్రభువుకు విశ్వాస పాత్రుడవుతే అందులోనే అతడికి సాఫల్యం వుంది.

అనంత కరుణామయుడు అపార కృపాశీలుడు అయిన అల్లాహ్ పేరుతో

آياتها ١١ — (١٠٠) سُورَةُ الْعٰدِيٰتِ مَكِّيَّةٌ (١٤) — ركوعها ١

بِسْمِ اللّٰهِ الرَّحْمٰنِ الرَّحِيْمِ

وَالْعٰدِيٰتِ ضَبْحًا (١) فَالْمُوْرِيٰتِ قَدْحًا (٢) فَالْمُغِيْرٰتِ
صُبْحًا (٣) فَاَثَرْنَ بِهٖ نَقْعًا (٤) فَوَسَطْنَ بِهٖ جَمْعًا (٥)
اِنَّ الْاِنْسَانَ لِرَبِّهٖ لَكَنُوْدٌ (٦) وَاِنَّهٗ عَلٰى
ذٰلِكَ لَشَهِيْدٌ (٧) وَاِنَّهٗ لِحُبِّ الْخَيْرِ لَشَدِيْدٌ (٨)
اَفَلَا يَعْلَمُ اِذَا بُعْثِرَ مَا فِي الْقُبُوْرِ (٩) وَحُصِّلَ
مَا فِي الصُّدُوْرِ (١٠) اِنَّ رَبَّهُمْ بِهِمْ يَوْمَئِذٍ
لَّخَبِيْرٌ (١١)

**అనువాదం :** ఒగరుస్తూ పరుగు తీసే గుర్రాల సాక్షి! 1) తమ నాడాల నుండి నిప్పురవ్వలు కురిపిస్తాయి. 2) ఇంకా ఉదయం వేళ దాడి చేస్తాయి. 3) ఆ సందర్భంగా దుమ్మూ దూళి రేపుతాయి. 4) ఇంకా అప్పుడు శత్రు సైన్యంలో చొరబడతాయి. 5) యదార్థం ఏమంటే మనిషి తన ప్రభువుకు కృతఘ్నుడు. 6) అతడికి ఆవిషయమూ తెలుసు. 7) అతడు సిరిసంపదల పట్ల వ్యామోహం కలవాడు 8) సమాధులలో ఉన్నదంతా బయటికి తీయబడే ఆ సమయం గురించి ఎరుగడా? 9) మనసులలో వున్న మర్మాలు వెలిబుచ్చబడతాయి. 10) నిశ్చయంగా వారి ప్రభువు ఆ రోజున వారిని గురించి బాగా తెలుసుకుంటాడు. 11)

వివరణ : మరణించి దైవాన్ని చేరుకోవడం ఉండదని లెక్కలు చూపవలసిన పని లేదని మనిషి భావించినప్పుడు, అతడి జీవితం పెడదారి పడుతుంది. ఇల్లు కుటుంబం సమాజం, హంతకులు, దొంగలు, దుర్మార్గులతో నిండిపోతాయి. ఇక మానవ సమాజం సుఖశాంతులను కోల్పోతుంది. ఇందుకు అరేబియాలో వ్యాపించి వున్న అశాంతిని రుజువుగా చూపడం జరిగింది. దేశం యావత్తు విసిగి వేసారి పోయింది. ఎటుచూసినా హత్యాకాండ, రక్తపాతం. దోపిడీ విస్తృతం అయిపోయింది. ఏ మనిషీ రాత్రి ప్రశాంతంగా నిద్రించలేక పోయ్యేవాడు. శత్రువు ఎవరైనా తన బస్తీపై ఎప్పుడు దాడి చేస్తాడో తాము సర్వనాశనం అయిపోతామో అన్న భయం వెన్నంటి వుండేది. ఈ పరిస్థితి అరబ్బు ప్రజలందరూ ఎరిగినదే. ఈ చెడుగును అందరూ గ్రహించిన వారే. ఈ పరిస్థితులను వేలెత్తి చూపుతూ, ఆఖిరత్‌ను అంగీకరించని కారణంగా మనిషి తన ప్రభువుకు కృతఘ్నత చూపుతాడని. దైవమిచ్చిన శక్తుల్ని హింసాదౌర్జన్యాలు, దోపిడీ కోసం ఉపయోగిస్తాడని సిరిసంపదల వ్యామోహంలో అంధుడై అన్ని విధాలుగా దాన్ని ఆ విధానం ఎంతగా తప్పయినా సరే వాటిని పొందే ప్రయత్నం చేస్తాడని చెప్పబడింది. మానవుడు గనుక ఆఖిరత్‌ను అంగీకరించి, దైవం ఎదుట తన జీవితపు లెక్క ఇవ్వాలని గ్రహించినట్లయితే, అటువంటి పరిస్థితిలో మనిషి దైవానికి కృతజ్ఞత చెల్లిస్తాడు. మానవాళి పట్ల అభిమానం చూపుతాడు.

# సూరతుల్ ఖారిఅ

మక్కాలో అవతరించబడింది. 11 ఆయతులు, 1 రుకూ వున్నాయి.

ఈ సూరా అవతరణ మక్కాలో జరిగింది. తిరస్కారులు, ముష్రికులు ఖియామత్‌ను తిరస్కరిస్తున్నారు. దానికి జవాబుగా అల్లాహ్ సెలవిస్తున్నాడు. ఖియామత్ రావడం ఒక వాస్తవం. అది తప్పక వస్తుంది. అకస్మాత్తుగా వస్తుంది. ఇంటిలోనివారు రాత్రి తలుపులు మూసుకొని హాయిగా నిద్రపోతున్నప్పుడు రాత్రి రెండు గంటలకు ఎవరైనా అకస్మాత్తుగా తలుపు తట్టినపుడు అందరూ కంగారు పడతారు. తలుపులు ఎవరో పగలగొడుతున్నారని తలుపుల దగ్గరికి పరుగెడతారు. అదే విధంగా ఈ ప్రపంచం యధాప్రకారం నడుస్తూ వుండగా అకస్మాత్తుగా శంఖం ఊదబడుతుంది. భూమిలో తీవ్ర ప్రకంపం కలుగుతుంది. సూర్యచంద్రులు కాంతిహీనులయిపోతారు. పర్వతాలు రేణువులుగా అయిపోతాయి.

మనుష్యులందరూ సమాధుల నుండి బయటకు వచ్చేస్తారు. ఈ సృష్టిలో ఏమి జరుగుతుందో అని అందరూ కంగారు పడతారు. ఆరోజు పుణ్యం మాత్రమే పనికి వస్తుంది. అల్లాహ్ పాపపుణ్యాలను తూకం వేస్తాడు. ఎవరి పుణ్యాల తక్కెడ బరువుగా ఉంటుందో అతడు స్వర్గంలో ప్రవేశిస్తాడు. అక్కడ అతడు సుఖభోగాలలో వుంటాడు. ఎవరిపాపాల తక్కెడ భారంగా వుంటే అతడు నరకంలో వేయబడతాడు. అక్కడ వాడికి బాధాకర శిక్ష పడుతుంది.

అనంత కరుణామయుడు అపార కృపాశీలుడు అయిన అల్లాహ్ పేరుతో

آیاتها ١١ سُوْرَةُ الْقَارِعَةِ مَكِّيَّةٌ (١٠١) (٣٠) رکوعها ١

بِسْمِ اللّٰهِ الرَّحْمٰنِ الرَّحِيْمِ

اَلْقَارِعَةُ ۝ مَا الْقَارِعَةُ ۝ وَمَآ اَدْرٰىكَ مَا الْقَارِعَةُ ۝
يَوْمَ يَكُوْنُ النَّاسُ كَالْفَرَاشِ الْمَبْثُوْثِ ۝ وَتَكُوْنُ
الْجِبَالُ كَالْعِهْنِ الْمَنْفُوْشِ ۝ فَاَمَّا مَنْ ثَقُلَتْ مَوَازِيْنُهٗ ۝
فَهُوَ فِيْ عِيْشَةٍ رَّاضِيَةٍ ۝ وَاَمَّا مَنْ خَفَّتْ مَوَازِيْنُهٗ ۝
فَاُمُّهٗ هَاوِيَةٌ ۝ وَمَآ اَدْرٰىكَ مَا هِيَهْ ۝ نَارٌ حَامِيَةٌ ۝

అనువాదం : టకటకలాడించేది 1) టకటకలాడించేది ఏమిటి? 2) ఆట కటకలాడించేది ఏమిటో తెలుసానీకు 3) అదే ఖియామత్. ఆరోజు ప్రజలు చెల్లాచెదరయిన మిణుగురు పురుగుల్లా వుంటారు. 5) ఎవరి సత్కార్యాల తక్కెడలు బరువుగా ఉంటాయో 6) వారు మనోరంజకమైన సుఖాలలో ఉంటారు. 7) ఇంకా ఎవరి సత్కార్యాల తక్కెడలు తేలికగా వుంటాయో. 8) వారి నివాసం లోతయిన గొయ్యి అవుతుంది. 9) ఆలోతయిన గొయ్యి ఏమిటో తెలుసా నీకు 10) ప్రజ్వరిల్లుతున్న అగ్ని అది. 11)

వివరణ : నరకాగ్ని ప్రపంచంలోని అగ్ని కన్నా డెబ్బయి రెట్లు ఎక్కువ వేడిగా వుంటుంది. హదీసులో చెప్పబడినట్లు, ప్రపంచంలో మనిషి కాల్చే అగ్ని, నరకాగ్ని యొక్క డెబ్బయ్యో భాగం. నరకాగ్ని ప్రపంచాగ్ని కంటే 69 రెట్లు అధికం. (సహీహ్ బుఖారీ, బాబ్ సఫతున్నార్ (ముస్లిం కితాబుల్ హజ్జ)

# సూరతుల్ తకాసుర్

మక్కాలో అవతరించబడింది. ఇందులో 8 ఆయతులు ఒక రుకూ వున్నాయి.

మక్కాలో అవతరించబడిన ఈ సూరాలో, ధనమే సర్వస్వం అనీ, జీవితం యావత్తూ దాని సంపాదనకే అంకితం చెయ్యాలన్న అభిప్రాయం తప్పు అని ప్రజలకు చెప్పబడింది. ఈ ధన వ్యామోహం మనిషిని అల్లాహ్ నుండి, ఆయన ఆరాధన నుండి ఏమార్చి వేస్తుంది. ఇంకా అది ప్రజలలో అనవసరమైన గర్వం, అహంకారం జనింపచేస్తుంది. అన్సారుల తెగలు రెండు ఉండేవి. బనీ హారిస మరియు బనీ అల్‌హరస్. ఇవి ఒకదానికి పోటీగా మరొకటి ముందుగా బ్రతికివున్నవారి గొప్పలు చెప్పసాగాయి, తర్వాత ఖబరస్తాన్ (గోరలదొడ్డి)కి వెళ్ళి చనిపోయిన తమ వారి ఘనకార్యాలు చెప్పసాగాయి. జీవితంలో చేయవలసిన పనులు అనేకం ఉన్నాయి. కేవలం ధనం వెంట పరుగులు తీయడం అజ్ఞానం. మనపై అల్లాహ్ హక్కులు వున్నాయి. దైవ దాసుల హక్కులు వున్నాయి. ఖుర్‌ఆన్ పఠనం కోసం, అర్థం చేసుకోవడం కోసం మనకు కొంత సమయం ఉండాలి. తౌబా అస్తగ్‌ఫార్ చేయడం కోసం కూడ సమయం కావాలి. దైవారాధన కోసం కూడ సమయం కావాలి ప్రాపంచిక కార్యాలూ నెరవేర్చాలి. ధర్మాన్ని ఆచరించాలి. కేవలం సంపదవెనుక పరుగుతీయడం అజ్ఞానం.

అనంత కరుణామయుడు అపార కృపాశీలుడు అయిన అల్లాహ్ పేరుతో

سورة التكاثر مكية (١٠٢) (١٦)

بِسْمِ اللّٰهِ الرَّحْمٰنِ الرَّحِيْمِ

أَلْهٰكُمُ التَّكَاثُرُ ۝ حَتّٰى زُرْتُمُ الْمَقَابِرَ ۝ كَلَّا سَوْفَ
تَعْلَمُوْنَ ۝ ثُمَّ كَلَّا سَوْفَ تَعْلَمُوْنَ ۝ كَلَّا لَوْ تَعْلَمُوْنَ
عِلْمَ الْيَقِيْنِ ۝ لَتَرَوُنَّ الْجَحِيْمَ ۝ ثُمَّ لَتَرَوُنَّهَا
عَيْنَ الْيَقِيْنِ ۝ ثُمَّ لَتُسْـَٔلُنَّ يَوْمَئِذٍ عَنِ النَّعِيْمِ ۝

**అనువాదం :** సిరిసంపదల్ని మరింత అధికంగా పొందాలన్న ఆలోచన మిమ్మల్ని ఏమరుపాటులో పడవేసింది. 1) చివరికి మీరు గోరీలలోకి చేరుకున్నారు. 2) ఇక చూడండి అతిత్వరలో మీకు తెలిసిపోతుంది. 4) చూడండి, దాని పర్యవసానాన్ని ఎరిగినట్లయితే మీరు ఏమరుపాటు వహించకండి. 5) మీరు తప్పక నరకాన్ని చూస్తారు. 6) ఇక మీరు దాన్ని మీ కళ్ళారా చూస్తారు. 7) తర్వాత మిమ్మల్ని వరాల గురించి తప్పక ప్రశ్నించడం జరుగుతుంది. ఆ వరాలను పొంది కృతజ్ఞత చూపారా లేక నమ్మక ద్రోహం చేశారా అని 8)

**వివరణ :** ఈనాడు ప్రతి మనిషీ సిరిసంపదలలో ఇతరులను మించిపోవాలని భావిస్తున్నాడు. ఇదే అతని జీవిత లక్ష్యం అయిపోయింది. కనుక ఇటువంటి మనిషి ప్రాపంచిక వ్యామోహం కలవాడు దారి తప్పినవాడు అని గ్రహించాలి. అతడికి గనుక ఆఖిరత్‌పై విశ్వాసం వుంటే, ఆఖిరత్ గురించి తెలిసివుంటే, ఆఖిరత్ ప్రాముఖ్యత అతడు ఎరిగివుంటే, అతడు ఎంతమాత్రం ప్రాపంచిక వ్యామోహం కలిగి వుండదు. ప్రపంచం నాశనమయ్యేదే. ఆఖిరత్ మిగిలి ఉండేదే. ప్రపంచం ఒక బిందువు అయితే ఆఖిరత్ ఒక సముద్రం లాంటిది.

# సూరతుల్ అస్ర్

మక్కాలో అవతరించబడింది. ఇందులో 3 ఆయతులు 1రుకూ ఉన్నాయి.

## పరిచయం

ఇది మక్కాలో అవతరించబడిన సూరా. ఇందులో మనిషి సాఫల్యం, ధనం వల్ల, సంతానం వల్ల, హోదావల్ల, ఆస్తిపాస్తుల వల్ల కలుగదు. విశ్వాసం వల్ల సత్కర్మల వల్ల, ఒకరి నొకరు ధర్మప్రచారాన్ని చేయడం, సహనం పాటించమని కోరటంలో వుంది అని ఈ సూరాలో పేర్కొనబడింది. మనిషి తన సాఫల్యం కోరుతున్నట్లయితే అన్ని పనులూ వ్యాపకాలు మానుకొని వెంటనే అన్నింటికన్నా ముందుగా విశ్వాసంవైపు శ్రద్ధచూపాలి సదాచరణ చేయాలి. ఒకరికొకరు సత్యం మరియు సహనం పాటించమని కోరడంలో పాలు పంచుకోవాలి. లేకుంటే అతడు ఇహంలోనూ పరంలోనూ సర్వనాశనం అవుతాడు. ఎందుకూ పనికి రాకుండా పోతాడు. ఇక మన పరిస్థితి ఎలావుందంటే మనం ముందుగా ధనం వైపు శ్రద్ధ చూపుతాం. మనం అన్నింటికన్నా ముందు ప్రాపంచికత వైపు శ్రద్ధ చూపుతాం. ఇది అజ్ఞానం మనకు నష్టం కలిగించే విషయం.

అనంత కరుణామయుడు అపార కృపాశీలుడు అయిన అల్లాహ్ పేరుతో

سُورَةُ الْعَصْرِ مَكِّيَّةٌ (١٠٣) (١٣)

بِسْمِ اللّٰهِ الرَّحْمٰنِ الرَّحِيْمِ

وَالْعَصْرِ ۝ اِنَّ الْاِنْسَانَ لَفِيْ خُسْرٍ ۝ اِلَّا الَّذِيْنَ اٰمَنُوْا وَعَمِلُوا الصّٰلِحٰتِ وَتَوَاصَوْا بِالْحَقِّ ۙ۬ وَتَوَاصَوْا بِالصَّبْرِ ۝

**అనువాదం :** కాలముల సాక్షి! నిశ్చయంగా మనిషి నష్టంలో వున్నాడు. విశ్వసించి సత్కార్యాలు చేస్తూ వుండిన వారు ఒకరికొకరు సత్యంపై స్థిరపడి ఉంటే, సహనం పాటించే తాకీదు చేసుకుంటూ వుండే వారు తప్ప. (వారు నష్టంలో ఉండరు)

**వివరణ :** ఇమామే రాజీ ఒక మహాపురుషుని మాటలను నకలు చేశారు. నేను సూరయె అస్ర్ భావాన్ని ఒక ఐస్ అమ్మేవాని నుండి గ్రహించాను. అతను బజారులో నిలబడి అరుస్తున్నాడు. పెట్టుబడి కరిగిపోతున్న వ్యక్తి పట్ల దయదల్చండి. నాపై దయచూపండి నా ఐస్ త్వరగా కరిగిపోతోంది. మీరు త్వరగా ఖరీదు చేయకపోతే నేను నష్టపోతాను. అతడి మాటలను విని నేను సూరయె అస్ర్ భావాన్ని గ్రహించాను.

మానవుడికి లభించిన జీవిత వ్యవధి వేగంగా గడిచిపోతోంది. మంచు కరుగుతున్న విధంగా అది వేగంగా గడిచిపోతోంది. దాన్ని వ్యర్థం చేసుకుంటే లేక తప్పుడు పనులలో ఖర్చు చేసుకుంటే, అదే మానవుడికి కలిగే నష్టం. ఈ నాడు మనిషికి నమాజ్ చేయడం కోసం 15 నిమిషాలు టైం లేదు. కాని ఇతర పనుల కోసం అయితే అతడికి టైం దొరుకుతుంది. ఇటువంటి జీవితం విచారకరం. కాబట్టి కాలం విలువ గుర్తించండి. మంచి పనులలో కాలాన్ని ఖర్చుచేయండి.

# సూరతుల్ హుమజహ్

మక్కాలో అవతరించబడింది. 9 ఆయతులు 1రుకూ వున్నాయి.

## పరిచయం

సూరయె అస్ర్‌లో, సాఫల్యం పొందేవారు ఒకరికొకరు సహాయం చేసుకుంటారు. ఒకరికొకరు శ్రేయస్సు కోరతారు. ఒకరికొకరు మేలు కోరతారు అని తెలుపబడింది. ఇక సూరయె హుమజహ్‌లో ఒకరి నొకరు ద్వేషించుకునేవారు. ఒకరినొకరు కీడు కోరేవారు నరకానికి పోతారు అని తెలియచేయబడుతోంది. ఒక మనిషి మరో మనిషికి మేలు చేయడాన్ని చూస్తే వెంటనే అతడికి వ్యతిరేకంగా తయారవుతారు. మేలు చేయడాన్నుండి వారిస్తారు.

అనంత కరుణామయుడు అపార కృపాశీలుడు అయిన అల్లాహ్ పేరుతో

سُورَةُ الْهُمَزَةِ مَكِّيَّةٌ (١٠٤) (٣٢)

بِسْمِ اللّٰهِ الرَّحْمٰنِ الرَّحِيْمِ

وَيْلٌ لِّكُلِّ هُمَزَةٍ لُّمَزَةِ ۝ الَّذِيْ جَمَعَ مَالًا وَّعَدَّدَهٗ ۝ يَحْسَبُ اَنَّ مَالَهٗۤ اَخْلَدَهٗ ۝ كَلَّا لَيُنْۢبَذَنَّ فِي الْحُطَمَةِ ۝ وَمَاۤ اَدْرٰىكَ مَا الْحُطَمَةُ ۝ نَارُ اللّٰهِ الْمُوْقَدَةُ ۝ الَّتِيْ تَطَّلِعُ عَلَى الْاَفْـِٕدَةِ ۝ اِنَّهَا عَلَيْهِمْ مُّؤْصَدَةٌ ۝ فِيْ عَمَدٍ مُّمَدَّدَةٍ ۝

**అనువాదం :** లోపాలు వెదికేవాడు. చాడీలు చెప్పేవాడు అయిన ప్రతివాడికీ మూడుతుంది. 1) సంపద కూడబెట్టి లెక్కమీద లెక్క వేసి వుంచుకొనేవాడు. 2) అతని సొమ్ము అతని వద్ద శాశ్వతంగా వుంటుందని అతను భావిస్తున్నాడు. 3) ఎంత మాత్రం కాదు. ఆమనిషి తుత్తునియాలు చేసి వేసే అగ్నిలో విసరివేయబడతాడు. 4) తుత్తునియాలు చేసివేసే అగ్ని ఏమిటో తెలుసా నీకు. 5) అది అల్లాహ్ చేత ప్రజ్వరిల్ల చేయబడిన అగ్ని. 6) అది గుండెలపైకి ఎక్కిపోతుంది. 7) వారు అందులో బంధింప బడతారు. 8) అంటే పెద్ద పెద్ద దూలాలలో 9)

వివరణ : ఈ సూరాలో అజ్ఞాన కాలపు సమాజంలో కనబడే దుర్గుణాల ప్రస్తావన వుంది. వాటిని అరబ్బులు కూడా దుర్గుణాలుగానే భావించేవారు. ఇతరుల తప్పుల్ని వెదకటం, చాడీలు చెప్పడం, తన సొమ్ములో నుండి పేదలకు సహాయపడే వారిని ఎత్తిపొడవడం, ఏదో విధంగా వారిని ఆపడానికి ప్రయత్నించడం.

ఈ సూరాలో అల్లాహ్, వారికి లభించే శిక్షను పేర్కొంటున్నాడు. వీరు చితక్కొట్టే, తోలువలచే, శరీరాన్ని తుత్తునియలు చేసే అగ్నిలో వేయబడతారు. అంటే ఇది ఎంతో కఠిన శిక్ష అవుతుంది. ఈ శిక్షను తప్పించుకోవాలంటే ఇటువంటి చేష్టలను మానుకోండి. ఈనాడు మన సమాజంలో ఇలాగే వుంది. మనం ఇతరులపై చాడీలు, పరస్పరం కీడు తలపెట్టడం, ఈ అలవాట్లతో పాటు ఇహంలోనూ పరంలోనూ ఎంతమాత్రం విజయం సాధించలేం. అభివృద్ధి, సాఫల్యాలకోసం పరస్పర శ్రేయోభిలాష సానుభూతి అవసరం.

# సూరయె ఫీల్

మక్కాలో అవతరించబడింది. 5 ఆయతులు, 1రుకూ వున్నాయి.

## పరిచయం

ఇది మక్కాలో అవతరించబడిన సూరా. అరబ్బువాసులకు వారి అవసరాలను తీర్చేవాడూ, ఆపదలను దూరం చేసేవాడు కేవలం అల్లాహ్ మాత్రమేనని ఈ సూరాలో వివరించబడింది. ఇంకా విగ్రహారాధన మానండి. విగ్రహాలు ఎటువంటి సహాయమూ చెయ్యవు. మీమీద విరుచుకు పడిన ఆపదను గుర్తుచేసుకోండి. అబ్రహా రాజు 60 వేల సైన్యంతో మీపై దాడి చేసి మిమ్మల్ని హతమార్చి, మీ భార్యా పిల్లలను బానిసలుగా చేసుకొవడానికి, మీ ఇళ్ళను తగలబెట్టడానికి, మీ కాబాను కూల్చివేయడానికి వస్తున్నప్పుడు మీరు ఎంతో కంగారు పడ్డారు. అప్పుడు మీరు చాలా బలహీనులుగా వున్నారు. అప్పుడు కాబాలో 360 విగ్రహాలు వుండేవి. ప్రతి విగ్రహాన్ని మీరు ఆరాధించారు. ప్రతి దాని ఎదుట చేతులు జోడించారు. ప్రతి దానికీ సజ్దా చేశారు వాటిని వేడుకున్నారు. ఏ విగ్రహమూ మీ దుఆ వినలేదు. మీకు ఏమీ సాయపడలేదు. చివరికి మీ సర్దారు అబ్దుల్ ముత్తలిబ్ కాబా పైన కప్పిన వస్త్రాన్ని (గలాఫ్) పట్టుకుని అల్లాహ్‌ను ప్రార్థించాడు. ఓ అల్లాహ్! ఈ విగ్రహాలు ప్రాణం లేని రాళ్ళు. ఇవి దైవాలు కాదు. ఓ అల్లాహ్! మా ప్రభువు నీవే. ఆరాధ్యుడవు నీవే. సహాయం చేసే వాడవు నీవే. మాకు సహాయం చెయ్యి. మాపై కరుణించు. 'వెంటనే అల్లాహ్ అబాబీల్ పక్షుల్ని పంపాడు. వాటి ముక్కుల్లో, కాళ్ళల్లో కంకర రాళ్ళు వున్నాయి. సిపాయిలపై పక్షులు రాళ్ళు వేసే సరికి సిపాయిలందరూ నమిలి వూసిన మేతలాగా పడిపోయారు. అందరూ చచ్చారు. ఈ విధంగా మక్కావారిని అల్లాహ్ రక్షించాడు. ఈ సంఘటనను గుర్తుచేసి అల్లాహ్ మక్కావారిని ప్రశ్నిస్తున్నాడు. మీ మీద ఆపద వచ్చినప్పుడు మీకు సహాయం ఎవరు చేశారు? విగ్రహాలు చేశాయా? అల్లాహ్ చేశాడా? విగ్రహాలు మీకు సహాయం చెయ్యలేదు అంటే ఈ విగ్రహాలు దేవుళ్ళు కాదని స్పష్టమయిపోయింది. అవసరాలు తీర్చేవీ కావు. సహాయపడేవీ కాదు. కనుక వాటిని ఆరాధించకండి, సజ్దా చేయకండి. వాటికి ప్రదక్షిణాలు చెయ్యకండి. ఆయనే దైవం, సహాయం చేసేది ఆయనే కనుక అల్లాహ్‌నే ఆరాధించండి. ఆపదలలో పనికొచ్చేవాడు ఆయనే. ముహమ్మద్ సల్లం జన్మించిన సంవత్సరమే ఈ సంఘటన జరిగింది. ఆ కాలంలో చాలా మంది ఈ సంఘటనను కళ్ళారా చూసిన వారు అనేక మంది వున్నారు.

అనంత కరుణామయుడు అపార కృపాశీలుడు అయిన అల్లాహ్ పేరుతో

آياتها ٥ (١٠٥) سُورَةُ الفِيلِ مَكِّيَّةٌ (١٩) رکوعها ١

بِسْمِ اللّٰهِ الرَّحْمٰنِ الرَّحِيْمِ

اَلَمْ تَرَ كَيْفَ فَعَلَ رَبُّكَ بِاَصْحٰبِ الْفِيْلِ ۝١ اَلَمْ يَجْعَلْ كَيْدَهُمْ فِيْ تَضْلِيْلٍ ۝٢ وَّاَرْسَلَ عَلَيْهِمْ طَيْرًا اَبَابِيْلَ ۝٣ تَرْمِيْهِمْ بِحِجَارَةٍ مِّنْ سِجِّيْلٍ ۝٤ فَجَعَلَهُمْ كَعَصْفٍ مَّاْكُوْلٍ ۝٥

**అనువాదం :** ఏనుగుల వాళ్ళతో మీ ప్రభువు ఎలా వ్యవహరించాడో మీరు చూడలేదా? 1) వారి ప్రయత్నాలను వమ్ము చేయలేదా? 2) వారిపై పక్షులను గుంపులు గుంపులుగా పంపలేదా? 3) అవి వాళ్ళపై కంకర రాళ్ళను వేశాయి. 4) వారిని నమలబడిన తవుడుగా చేసేశాయి. 5)

**వివరణ :** మక్కావారు తౌహీద్‌ను తీవ్రంగా వ్యతిరేకించారు. విగ్రహాలను స్తుతించేవారు. అల్లాహ్ వారిని ప్రశ్నిస్తున్నాడు. మీపై మీ జాతిపై. మీ సంతానంపై మీ కాబాపై ప్రమాదం విరుచుకు పడినప్పుడు మీకు సహాయం చేసింది ఎవరు? విగ్రహాలు చేశాయా? అల్లాహ్ చేశాడా? మీరీ సంఘటనను ఎరుగుదురు. ఈ సంఘటనకు మీరు కళ్ళారా చూశారు. అల్లాహ్ తన అబాబీల్ పక్షుల్ని పంపి మీకు సహాయం చేశాడు. ఇది మక్కాచరిత్రలోనే గొప్ప సంఘటన దీన్ని మీరు మీ పెద్దల ద్వారా విన్నారు. అప్పుడు అల్లాహ్ మీకు సహాయపడటాన్ని మక్కా చరిత్రలో చదివారు. హజ్రత్ ముహమ్మద్ (సల్లం) బోధించే విషయమూ ఇదే. ప్రజలారా! మీరు అల్లాహ్‌ను ఆరాధించండి ఆయనే దైవం. సహాయం చేసేవాడు ఆయనే. ఆపదలో ఆదుకునే వాడు ఆయనే. మరి మీరు ముహమ్మద్ సల్లంను ఎందుకు వ్యతిరేకిస్తున్నారు?

# సూరతుల్ ఖురైష్

మక్కాలో అవతరించబడింది. 4 ఆయతులు 1రుకూ వున్నాయి.

కాబా, దైవగృహం అందుకే దాన్ని బైతుల్లాహ్ అంటారు. హజ్రత్ ఇబ్రాహీం (అలై), హజ్రత్ ఇస్మాయీల్(అలై) దానిని దైవారాధన కోసం నిర్మించారు. అబ్రహారాజు 60 వేల సైన్యంతో కాబాను కూల్చడానికి వస్తున్నప్పుడు అబ్రహా సైనికులు అబ్దుల్ ముత్తలిబ్ ఒంటెల్ని పట్టుకుని తీసుకుపోయారు. అబ్దుల్ ముత్తలిబ్ అబ్రహాతో తన ఒంటెలను అడిగాడు. అప్పుడు అబ్రహా అన్నాడు. "నీవు కాబాకు ముతవల్లీవి. నేను కాబాను పడగొట్టాలని వచ్చాను. మీ కాబెతుల్లా గురించి మాట్లాడే బదులు నీ ఒంటెల గురించి అడుగుతున్నావేమిటి? అందుకు అబ్దుల్ ముత్తలిబ్ (దైవ ప్రవక్త సల్లంకు తాత) జవాబిచ్చారు." నేను ఒంటెల యజమానిని వాటిని తీసుకు పోవడానికి వచ్చాను. కాబాకు యజమాని అల్లాహ్. దాని విషయం ఆయన చూసుకుంటాడు, అని తన ఒంటెల్ని తీసుకుని తిరిగి వచ్చారు. కాబాపై దాడి జరిగినప్పుడు అల్లాహ్ అబాబీల్ పక్షుల్ని పంపి కాబాను రక్షించాడు.

అనంత కరుణామయుడు అపార కృపాశీలుడు అయిన అల్లాహ్ పేరుతో

آياتها ٤ (١٠٦) سُورَةُ قُرَيْشٍ مَكِّيَّةٌ (٢٩) رکوعها ١

بِسْمِ اللّٰهِ الرَّحْمٰنِ الرَّحِيْمِ

لِاِيْلٰفِ قُرَيْشٍ ۝١ اٖلٰفِهِمْ رِحْلَةَ الشِّتَآءِ وَالصَّيْفِ ۝٢ فَلْيَعْبُدُوْا رَبَّ هٰذَا الْبَيْتِ ۝٣ الَّذِيْٓ اَطْعَمَهُمْ مِّنْ جُوْعٍ ۙ وَّاٰمَنَهُمْ مِّنْ خَوْفٍ ۝٤

**అనువాదం :** ఖురైష్‌లకు ఎంతటి ఆసక్తి వుంది. 1) శీతాకాలంలో వేసవికాలంలో ప్రయాణం పట్ల. ఈ రోజుల్లో వ్యాపారం చేయడం పట్ల 2) కనుక వారు గృహానికి ప్రభువును ఆరాధించాలి. 3) వారిని ఆకలి నుండి కాపాడి వుంచాడు. తినిపించాడు. ఇంకా భయం నుండి కాపాడి శాంతిని ప్రసాదించాడు. 4)

**వివరణ :** ఖురైష్ ప్రజలు వర్తకులు. శీతాకాలంలోనూ వేసవి కాలంలోనూ వ్యాపారం కోసం యమన్, సిరియా, ఈజిప్టు

వగైరా దేశాలకు వెళ్ళి బాగా సంపాదించేవారు. సంపన్న జీవితం గడిపేవారు. అరేబియా అంతటా కాబాకు ఎంతో ప్రాముఖ్యత వుంది. అబ్రహా సైన్యం నాశనం అయిన తర్వాత దాని ప్రాముఖ్యత మరింత పెరిగిపోయింది. అరేబియాలోని ప్రజలందరూ మంచి వారు, చెడ్డవారు, దొంగలు, దోపిడీగాళ్ళు అందరూ కాబాను గౌరవించేవారు.

ఈ సూరాలో అల్లాహ్ ఖురైష్ తెగ వారితో అంటున్నాడు. మీరు వర్తకం కోసం సిరియా, యమన్, ఈజిప్టు దేశాలకు వెళ్ళి బాగా లాభాలు గడిస్తున్నారు. ఖురైష్ ప్రజలారా! ఇతరుల కన్నా మీకు వర్తకం ద్వారా చక్కని ఉపాధి లభిస్తోంది. ఇది కాబా కారణంగానే. మీరు కాబా సేవకులు అయినందువల్లనే. అందువల్లనే మీ బిడారులను ఎవరూ దోచుకోరు. ఇతరుల విషయం అలా కాదు. కనుక ఖురైష్ ప్రజలారా! అల్లాహ్ గృహంలో అల్లాహ్‌ను ఆరాధించండి. విగ్రహాల ఆరాధన మానుకోండి న్యాయం కోరేది ఇదే.

# సూరతుల్ మావూన్

మక్కాలో అవతరించబడింది. 7 ఆయతులు 1రుకూ ఉన్నాయి.

## పరిచయం

అల్లాహ్ ఆరాధన కోసం కాబా నిర్మించబడింది. కాని ఖురైష్ ప్రజలు విగ్రహారాధన చేసేవారు. కాబా గృహ నిర్మాణంలో మరో ఉద్దేశ్యం, అనాధలు, పేదలు, బాటసారులకు సహాయపడాలని. కాని దాని నిర్వాహకులు అనాధలకు ఏదయినా యిచ్చేబదులు వారిని కాబా నుండి బయటికి గెంటివేసేవారు. కనుక ఖురైష్‌లు కాబా నిర్వాహకులుగా ముత వల్లీలుగా ఉండ తగనివారు.

ఖురైష్ సర్దారు అబూలహబ్ కాబాకు ముతవల్లీ, విగ్రహారాధకుడు. అనాధలను గెంటి వేసేవాడు. కాబట్టి విగ్రహారాధకుల నుండి ఈ హోదా లాక్కుని ముసల్మానులకు అప్పగించాలని అల్లాహ్ కోరుతున్నాడు. ముసల్మానులు కాబాకు ముతవల్లీలు అయినట్లయితే అల్లాహ్‌ను మాత్రమే ఆరాధిస్తారు. ఇంకా ఈ గృహం నుండి అనాధలు, పేదలకు సహాయం చేస్తారు.

అనంత కరుణామయుడు అపార కృపాశీలుడు అయిన అల్లాహ్ పేరుతో

**అనువాదం :** పరలోక శిక్షను అంగీకరించని వ్యక్తిని చూశావా? 1) అనాధను గెంటి వేసే వ్యక్తి అతడే. 2) ఇంకా పేదలకు అన్నం పెట్టమని ఇతరులను ప్రోత్సహించడు. 3) ఇక నమాజు చేసే ఆ వ్యక్తులకు మూడుతుంది. 4) తమ నమాజు ప్రాముఖ్యతను విస్మరించినవారు. 5) ప్రదర్శనా బుద్ధి కలవారు. 6) అవసరానికి పనికి వచ్చే మామూలు వస్తువులు కూడా ఇతరులకు ఇవ్వనివారు. 7)

سُوْرَةُ الْمَاعُوْنِ مَكِّيَّةٌ (١٠٧) (١٧)

بِسْمِ اللّٰهِ الرَّحْمٰنِ الرَّحِيْمِ

اَرَءَيْتَ الَّذِيْ يُكَذِّبُ بِالدِّيْنِ ۝ فَذٰلِكَ الَّذِيْ يَدُعُّ الْيَتِيْمَ ۝ وَلَا يَحُضُّ عَلٰى طَعَامِ الْمِسْكِيْنِ ۝ فَوَيْلٌ لِّلْمُصَلِّيْنَ ۝ الَّذِيْنَ هُمْ عَنْ صَلَاتِهِمْ سَاهُوْنَ ۝ الَّذِيْنَ هُمْ يُرَآءُوْنَ ۝ وَيَمْنَعُوْنَ الْمَاعُوْنَ ۝

**వివరణ :** నమాజు చేసే వారిని (నమాజీలను) మానవ సేవకు పురికొల్పేదే, మానవుల పట్ల సానుభూతి పరునిగా చేసేదే నిజమయిన నమాజ్. నమాజీ అంటే మానవుల సానుభూతి పరుడు. మానవుల శ్రేయోభిలాషి. నమాజ్ అయితే చేస్తాడు

కాని మానవుల పట్ల సానుభూతి చూపని, మానవుల పట్ల మంచిగా ప్రవర్తించని వ్యక్తి నమాజు సరయింది కాదు. ముష్రికులు మునాఫిక్‌ల (కపటుల) నమాజ్ ఎలాంటి దంటే, వారిని మామూలు అవసరానికి పనికి వచ్చే వస్తువును అడిగినప్పుడు మ దగ్గర లేదు అంటారు. అంటే వారి మనసుల్లో కాస్తంత అయినా సానుభూతి లేదు కాబట్టి వారి నమాజ్ నిష్ప్రయోజనకరం.

ఈ నాడు నమాజ్ చేస్తున్న వారు ఆలోచించాలి. వారి హృదయాల్లో తమ తల్లిదండ్రులు, సోదరులు, సోదరీమణులు బంధువుల పట్ల సానుభూతి ఉందా? ఇతర మానవులపట్ల వారి హృదయాల్లో సానుభూతి, శ్రేయోభిలాష ఉన్నాయా? లేవా? అవి లేని మన నమాజ్ సక్రమం కాదనీ అటువంటి నమాజ్ నరకాగ్ని నుండి కాపాడ జాలదనీ గ్రహించాలి.

# సూరతుల్ కౌసర్

మక్కాలో అవతరించబడింది. 3 ఆయతులు, 1రుకూ వున్నాయి.

## పరిచయం

కౌసర్ స్వర్గంలోనొక సెలయేరు. దాని నీరు త్రాగిని తర్వాత మనిషి సంతోషం, హాయి అనుభవిస్తాడు. ప్రపంచంలో కౌసర్ అంటే అపారమైన మేలు, అంటే లాభమే లాభం, శుభాలే శుభాలు. కాబా ప్రపంచంలో అల్లాహ్ కారుణ్యాం శుభాల కేంద్రం. సకల ప్రపంచానికీ కాబావలన ప్రయోజనం చేకూరుతోంది. కాబా జనంతో నిండి వుంటే ప్రపంచమూ జనంతో నిండి ఉంటుంది. కాబా నిర్మానుష్యమయిపోతే సకల ప్రపంచం సకల సృష్టి నిర్మానుష్యమయి పోతుంది. కాబా వల్లనే ఈ ప్రపంచం నడుస్తోంది.

అల్లాహ్ ఈసూరాలో హజ్రత్ ముహమ్మద్ సల్లంతో అంటున్నాడు. "ఖురైష్‌లు కాబాలో దైవారాధనా చేయడం లేదు. పేదలకు సహాయమూ చేయడం లేదు. అందుచేత కాబాను నీకు, ముసల్మానులకు అప్పచెబుతున్నాను. కాబాకు మీరే హక్కుదారులు. మీరు అల్లాహ్‌ను ఆరాధిస్తున్నారు. పేదలకు సహాయం కూడ చేస్తున్నారు.'' ఇందులో దైవప్రవక్త (సల్లం) మరియు ముసల్మానులకు విజయం లభించనున్నదనే శుభవార్త వుంది. ఇంకా తిరస్కారులు, ముష్రికులకు అపజయం లభించనున్నదనే భవిషద్వాణి వుంది.

అనంత కరుణామయుడు, అపార కృపాశీలుడు అయిన అల్లాహ్ పేరుతో

(١٠٨) سُوْرَةُ الْكَوْثَرِ مَكِّيَّةٌ (١٥)

بِسْمِ اللّٰهِ الرَّحْمٰنِ الرَّحِيْمِ

اِنَّآ اَعْطَيْنٰكَ الْكَوْثَرَ ۝ فَصَلِّ لِرَبِّكَ وَانْحَرْ ۝

اِنَّ شَانِئَكَ هُوَ الْاَبْتَرُ ۝

**అనువాదం :** ఓ ప్రవక్తా! మేము నీకు కౌసర్‌ను ప్రసాదించాము. 1) నీవు నీ ప్రభువును ఆరాధించు మరియు ఖుర్బానీ ఇవ్వు. 2) నిస్సందేహంగా నీ శత్రువే వారసుడు లేనివాడు మరియు నామ రూపాలు లేనివాడు. 3)

**వివరణ :** ఖురైషులు చెప్పేవారు, కూల్చివేయబడిన చెట్టు ఎండి, మట్టిలో కలిసిపోయినట్లు ముహమ్మద్ తన జాతినుండి వేరుపడిపోయారు. "ఇటువంటి ఆందోళనకర పరిస్థితులలో అల్లాహ్, ప్రవక్తను ఊరడిస్తూ అన్నాడు.'' ఓ ముహమ్మద్! మీరు తప్పక విజయులవుతారు. మేము మీకు కౌసర్‌ను ప్రసాదించాము. ఒకనాడు దైవ గృహానికి (కాబాకు) మీరు బాధ్యతాయుతులు అవుతారు. మీకు విజయం, సహాయం లభిస్తాయి. కౌసర్ అంటే మేలు, శ్రేయస్సు, గౌరవం, సాఫల్యం. దైవప్రవక్త (సల్లం) కుమారుడు హజ్రత్ ఇబ్రాహీం బాల్యంలోనే మరణించగా తిరస్కారులు, ముష్రికులు పరమానందం

చెంది ఇక ఇప్పుడు ఈయన పేరెత్తేవాడు ఎవరూలేరు. ఈయన గారు మరణించాక ఈయన ధర్మం (మతం) కూడ నామ రూపాల్లేకుండా పోతుంది అని చెప్పుకోసాగారు. దీనికి జవాబుగా అల్లాహ్ సెలవిస్తున్నాడు. "ఓ ప్రవక్తా! మేము మీకు కౌసర్‌ను ప్రసాదించాము. అబూజహల్ అబూలహబ్ పేర్లు పలికేవారు ప్రపంచంలో ఇప్పుడు ఎవరూ లేరు కాని హజ్రత్ ముహమ్మద్ (స) అనుచరులు అభిమానులు కోట్ల సంఖ్యలో ప్రపంచమంతటా వ్యాపించి ఉన్నారు.

అనేక హదీసుల ద్వారా రుజువు పర్చబడిన విషయం. కౌసర్ స్వర్గంలోని ఒక సెలయేరు. అది ఆయన(స)కు అనుగ్రహించబడుతుంది. హజ్రత్ అనస్ (రజి) ఉల్లేఖనంలో వుంది. "ఆయన సల్లం ప్రశ్నించారు." కౌసర్ అంటే ఏమిటో తెలుసా? అది ఒక సెలయేరు. దాన్ని అల్లాహ్ నాకు స్వర్గంలో ప్రసాదిస్తాడు. నక్షత్రాల సంఖ్యలో దాని పాత్రలు ఉంటాయి. ఎవరైనా దాసుడు పడుతూ లేస్తూ వస్తే నేను అంటాను. "ఓ ప్రభూ! ఇతడు నా అనుచరుడు". అప్పుడు ఇలా అనబడుతుంది, "మీకు తెలియదు మీ తర్వాత ఈయన (బిద్అత్‌లు వగైరా) చేస్తూ వుండేవాడు".

# సూరతుల్ కాఫిరూన్

మక్కాలో అవతరించబడింది. 6 ఆయతులు 1రుకూ వున్నాయి.

## పరిచయం

ఇది మక్కాలో అవతరించిన సూరా. ఈ సూరాలో దైవ ప్రవక్త సల్లం తరపున తిరస్కారులు, ముష్రికులతో సంబంధం వదులుకోవడాన్ని ప్రకటించడం జరిగింది. తిరస్కారులారా! నాకూ మీకు ఇక ఎటువంటి సంబంధమూ లేదు. మీరు బహుదైవారాధకులు. నేను ఏకేశ్వరోపాసకుణ్ణి మీరు విగ్రహారాధన చేస్తారు, నేను అల్లాహ్‌ను ఆరాధిస్తాను. ప్రవక్త సల్లం అనేక ఏళ్ళుగా తౌహీద్ (దేవుని ఏకత్వం, రిసాలత్ (ప్రవక్త దౌత్యం) మరియు ఆఖిరత్ (పరలోకం) గురించిన ప్రాథమిక విశ్వాసాలను వివరిస్తూ వచ్చారు. కాని జాతి ప్రజలు నిరంతరం తిరస్కరిస్తూ వచ్చారు. 'ఇక మీరు తిరస్కారులతో సంబంధం తెంచుకోండి. ఇప్పటి వరకు ముస్లింలు కావలసి వున్నవారు, ముస్లింలయిపోయారు. మీరు హిజ్రత్ చేయండి' అని అల్లాహ్ ప్రవక్త(స)కు ఆదేశించాడు. దైవప్రవక్త సల్లం హిజ్రత్ చేసిన తర్వాత అల్లాహ్ తిరస్కారుల్ని ఆకాశం నుండి విపత్తును అవతరింప చేసి, లేదా ముస్లింల చేతుల్లో, నాశనం చేస్తాడు. బదరుయుద్ధంలో తిరస్కారుల పెద్దపెద్ద సర్దారులు ముస్లింల చేతుల్లో హతం కావటం తిరస్కారుల వంతయ్యింది.

అనంత కరుణామయుడు అపార కృపాశీలుడు అయిన అల్లాహ్ పేరుతో

سُورَةُ الْكَافِرُونَ مَكِّيَّةٌ (١٠٩)

بِسْمِ اللّٰهِ الرَّحْمٰنِ الرَّحِيْمِ

قُلْ يٰٓاَيُّهَا الْكٰفِرُوْنَ ۝ لَآ اَعْبُدُ مَا تَعْبُدُوْنَ ۝ وَلَآ اَنْتُمْ عٰبِدُوْنَ مَآ اَعْبُدُ ۝ وَلَآ اَنَا عَابِدٌ مَّا عَبَدْتُّمْ ۝ وَلَآ اَنْتُمْ عٰبِدُوْنَ مَآ اَعْبُدُ ۝ لَكُمْ دِيْنُكُمْ وَلِيَ دِيْنِ ۝

అనువాదం : ఓ ముహమ్మద్! చెప్పండి తిరస్కారులారా! 1) మీరు పూజిస్తున్న విగ్రహాలను నేను పూజించను. 2) నేను ఆరాధించే అల్లాహ్‌ను మీరు ఆరాధించరు. 3) ఇంకా మీరు దాస్యం చేస్తున్న వాటికి నేను దాస్యం చెయ్యను అని మరోసారి చెబుతున్నాను. 4) ఇంకా నేను దాస్యం చేస్తున్న వారికి మీరు దాస్యం చేసేలా లేరు. 5) మీ కోసం మీ మతం, నాకోసం నా మతం. 6) (మీ మతం మీది, నా మతం నాది)

వివరణ : దైవ ప్రవక్త సల్లం ఎదుట తిరస్కారులు ఒక ప్రతి పాదన తెచ్చారు. "ఒక సంవత్సరం మీరు మా విగ్రహాలను

పూజించాలి. మేము కూడ ఒక సంవత్సరం అల్లాహ్‌ను ఆరాధిస్తాము. మీరు మా విగ్రహాలను దైవంగా అంగీకరించండి. మేము కూడా అల్లాహ్‌ను ఆరాధ్యునిగా అంగీకరిస్తాము. మా దగ్గర 360 మంది దేవుళ్ళు వున్నారు. మరొక దేవుడు అంటే 361 మంది దేవుళ్ళయితే మాకొచ్చిన నష్టం ఏమీ లేదు." ఇటువంటి పరిస్థితుల్లో ఈ సూరా అవతరించింది. ఓ ముహమ్మద్! సల్లం స్పష్టంగా చెప్పివేయండి. ఇస్లాం మరియు తిరస్కారం తౌహీద్ మరియు షిర్క్ రెండూ వేర్వేరు విషయాలు. ఈ రెండు కలసి నడవ లేవు. తౌహీద్ అంటే దేవుడు ఒక్కడే. షిర్క్ అంటే అనేక దేవుళ్ళు. ఇస్లాం ధర్మం తౌహీద్ గల ధర్మం. ఇక్కడ దేవుడు ఒక్కడే. ఆయన్నే ఆరాధించాలి. ఆయన్నే సహాయం వేడుకోవాలి. ఓ ముహమ్మద్! సల్లం స్పష్టంగా చెప్పి వేయండి. తిరస్కారులారా! మీ ధర్మం మీది దాన్ని మీరే అంటి పెట్టుకొని ఉండండి. మాకు మా ధర్మం ప్రియమైంది. ఈ సూరా శ్రేష్టత ప్రామాణిక హదీసుల ద్వారా రుజువు అవుతోంది. దైవ ప్రవక్త సల్లం తవాఫ్‌లోని రెండు రకాతులలోనూ, ఫజ్ర్, మగ్రిబ్‌లలోని సున్నత్ నమాజుల్లోనూ ఖుల్‌యా అయ్యుహల్ కాఫిరూన్ మరియు సూరయె ఇఖ్‌లాస్ పఠించేవారు. ఈ విధంగా ఆయన సల్లం కొందరు సహబాలకు రాత్రి నిద్రించే సమయంలో ఈ సూరా చదువుకోండి. షిర్క్ నుండి విముక్తి పొందగలుగుతారు అని బోధించారు. (ముస్నద్ అహ్మద్, సునన్ తిర్మిజి, అబూదావూద్)

# సూరతున్ నస్ర్

మదీనాలో అవతరించడింది. 3 ఆయతులు 1రుకూ వున్నాయి.

## పరిచయం

ఇది మదీనాలో అవతరించబడిన సూరా. అవతరణాక్రమంలో ఆఖరి సూరా. (సహీహ్ ముస్లిం, కితాబుత్తఫ్సీర్) ఈ సూరా అవతరించబడినప్పుడు కొందరు సహబాలు ఇక దైవ ప్రవక్త సల్లం అవసాన కాలం వచ్చేసిందని గ్రహించారు. అందుకోసమే తస్బీహ్ (నామజపం) తహ్మీద్ (స్తోత్రం) మరియు అస్తగ్‌ఫార్‌ల ఆదేశం అయింది సహీబుఖారీలో హ్రజత్ ఇబ్నె అబ్బాస్, హ్రజత్ ఉమర్ (రజి)ల వృత్తాంతంలో ఉన్నట్లుగా. (తఫ్సీర్ సూరతున్ నస్ర్) ఇంకా ఈ సూరా కంటే ముందు సూరయె కాఫిరూన్‌లో జాతి నుండి తెగతెంపులు తర్వాత హిజ్రత్ తర్వాత యుద్ధ ప్రకటనల సూరా వుంది. ఇప్పుడు ఈ సూరాలో దైవ ప్రవక్త సల్లంకు విజయం లభించనున్న శుభవార్త ఇవ్వబడింది. ఇక సమయం దగ్గరపడింది. మీరు దైవ సహాయం వల్ల విజయులు అవుతారు. మక్కా జయింపబడుతుంది. కుఫ్ర్‌పై ఇస్లాం పైచేయి అవుతుంది.

అనంత కరుణామయుడు అపార కృపాశీలుడు అయిన అల్లాహ్ పేరుతో

అనువాదం : దైవ సహాయం వచ్చిచేరి, విజయం లభించినప్పుడు 1) ప్రజలు గుంపులు గుంపులుగా దైవ ధర్మంలో చేరుతూ ఉండటాన్ని నీవు చూశావు. 2) నీవు నీ ప్రభువు ప్రశంస మరియు పవిత్రతను వెల్లడించు. ఆయన్ని మోక్షం కోరు నిస్సందేహంగా ఆయన గొప్ప క్షమించేవాడు. 3)

بِسْمِ اللّٰهِ الرَّحْمٰنِ الرَّحِيْمِ

إِذَا جَاءَ نَصْرُ اللّٰهِ وَالْفَتْحُ ﴿١﴾ وَرَأَيْتَ النَّاسَ يَدْخُلُونَ فِي دِينِ اللّٰهِ أَفْوَاجًا ﴿٢﴾ فَسَبِّحْ بِحَمْدِ رَبِّكَ وَاسْتَغْفِرْهُ ۚ إِنَّهُ كَانَ تَوَّابًا ﴿٣﴾

వివరణ : దైవ సహాయం అంటే ఇస్లాం మరియు ముస్లింలు కాఫిర్లపై ఆధిక్యత, విజయం అంటే మక్కా విజయం దైవ ప్రవక్త సల్లం జన్మస్థలం మక్కానగరం. కాని ఆయనను సహబాలను తిరస్కారులు అక్కడి నుండి హిజ్రత్ చేయక తప్పని పరిస్థితులను కల్పించారు. అందుచేత హిజ్రీ 8వ సంవత్సరంలో మక్కా విజయం లభించగానే ప్రజలు గుంపులు

గుంపులుగా ఇస్లాంలో చేరటం ప్రారంభమయింది. అంతకు పూర్వం ఒక్కొకరు ఇద్దరేసి వ్యక్తులు ముస్లింలు అయ్యేవారు. మక్కా విజయం ద్వారా ఆయన సల్లం నిజమైన దైవ ప్రవక్త అని ఇస్లాం సత్యధర్మమని ఇంకా ఆధర్మం లేకుండా పరలోక మోక్షం సాధ్యంకాదనీ ప్రజలకు స్పష్టమయిపోయింది. అల్లాహ్ సెలవిచ్చాడు. ఇలా అయితే అంటే నీకు అప్పగించబడిన దైవ దౌత్య ప్రచార కార్యం పూర్తి అయినప్పుడు ఇక నీవు ప్రపంచాన్నుండి తరలి పోయే సమయం దగ్గర పడింది. అందుచేత స్తోత్రం దైవనామ స్మరణ మరియు అస్తగ్‌ఫార్ విరివిగా చెయ్యి. దీనిని బట్టి జీవితం ఆఖరిదశలో వాటిని విరివిగా చెయ్యాలి అని అర్థమవుతోంది.

# సూరతుల్ లహబ్

మక్కాలో అవతరించబడింది. 5 ఆయతులు 1రుకూ వున్నాయి.

## పరిచయం

ఇది మక్కాలో అవతరించడిన సూరా. ఈ సూరాను సూరతుల్ మసద్ అనికూడా అంటారు. దైవ ప్రవక్త సల్లంకు తన బంధువులలో ధర్మప్రచారం చేయమని ఆదేశించబడినప్పుడు ఆయన (సల్లం) సఫా కొండపైకి ఎక్కి యాసబాహ్ అని నినదించారు. ఇలా నినాదం ఇవ్వడం ప్రమాద సూచికగా భావించబడేది. అందువల్ల ఆ పిలుపుకు అందరూ గుమిగూడారు. ఆయన సల్లం అన్నారు. "చూడండి ఈ కొండ వెనక గుర్రాల సైన్యం మీపై దాడి చేయగోరుతుందని నేనంటే మీరు నమ్ముతారా?" వాళ్లన్నారు ఎందుకు నమ్మం? మిమ్మల్ని మేమెప్పుడూ అబద్ధాలకోరుగా చూడలేదు. ఆయన (సల్లం) అన్నారు. అయితే వినండి మీకు ఒక పెద్ద విపత్తునుండి హెచ్చరించాలని వచ్చాను. (మీరు కుఫ్ర్, షిర్క్‌లలో చిక్కుకుని వుంటే) ఇది విని అబూలహబ్ అన్నాడు. "నువ్వు నాశనం గాను, ఇందుకోసం మమ్మల్ని పిలిచావా?" అప్పుడు అల్లాహ్ ఈ సూరాను అవతరింపచేశాడు. (సహీహ్ బుఖారీ, అత్తఫ్సీర్ సూరలహబ్)

అబూలహబ్ అసలు పేరు అబ్దుల్ ఉజ్జా. తన అంద చందాలు, ఎర్రని ముఖ వర్చస్సు కారణంగా అబూలహబ్ అని పిలవబడేవాడు. తన పర్యవసానం రీత్యా కూడ వాడు నరకాగ్నికి ఇంధనం కావలసిన వాడు. ఇతడు దైవ ప్రవక్త సల్లంకు స్వంత బాబాయి. కాని ఆయనకు బద్ధ శత్రువు. అతడి భార్య ఉమ్మెజమీల్ బిన్తెహరబ్ కూడ ప్రవక్త(స) పట్ల శత్రుత్వంలో తన భర్తకేమీ తీసి పోలేదు.

అనంత కరుణామయుడు అపార కృపాశీలుడు అయిన అల్లాహ్ పేరుతో

سُورَةُ اللَّهَبِ مَكِّيَّةٌ (١١١)

بِسْمِ اللَّهِ الرَّحْمَٰنِ الرَّحِيمِ

تَبَّتْ يَدَا أَبِي لَهَبٍ وَتَبَّ ۝ مَا أَغْنَىٰ عَنْهُ مَالُهُ وَمَا كَسَبَ ۝ سَيَصْلَىٰ نَارًا ذَاتَ لَهَبٍ ۝ وَامْرَأَتُهُ حَمَّالَةَ الْحَطَبِ ۝ فِي جِيدِهَا حَبْلٌ مِّن مَّسَدٍ ۝

**అనువాదం** : అబూలహబ్ చేతులు విరిగి పోయాయి. వాడు నాశనం అవుగాక. 1) వాడి సొమ్ము వాడికి పనికి రాలేదు. వాడి సంపాదనా పనికి రాలేదు. 2) వాడు అతి త్వరలో భగభగ మండే మంటలో వేయబడతాడు. 3) వాడితోపాటు వాడి భార్య కూడ ఇంధనాన్ని నెత్తినపెట్టుకు తిరిగేది. 4) ఆమె మెడలో పేనిన త్రాడు ఉంటుంది. 5)

**వివరణ** : అబూలహబ్ దైవ ప్రవక్త సల్లం పట్ల వ్యతిరేకతలో హద్దుమీరి పోయినపుడు ఇస్లాం ప్రచారంలో తీవ్ర అవరోధంగా తయారయ్యాడు అల్లాహ్ ఖుర్‌ఆన్‌లో వాడ్ని అభిశంసిస్తూ ఒక సూరాను అవతరింప చేశాడు. దానిపేరు సూర లహబ్ అబూలహబ్ అగ్ని జ్వాలలా (ఎర్రగా) ఉండేవాడు. కాబట్టి అల్లాహ్ ఏ లక్ష్యంతో హజ్రత్ ముహమ్మద్ సల్లంను ప్రవక్తగా

చేసి పంపాడో ఆ లక్ష్యం పూర్తయిందని సూరయెనస్ర్‌లో చెప్పబడింది. అంటే తౌహీద్ ఎల్లెడలా వ్యాపించింది. షిర్క్ అంతం చేయబడింది. మక్కా జయించబడింది. విగ్రహాలన్నీ విరగ గొట్టబడ్డాయి. అరబ్బులంతా ముస్లింలు అయ్యారు. ఇక సూరయె లహబ్‌లో అల్లాహ్ సెలవిస్తున్నాడు. అల్లాహ్ తన శత్రువులను అంటే అబూలహబ్‌ను నాశనం చేశాడు. వాడి కుఫ్ర్‌ను తుడిచి పెట్టాడు. కనుక ధర్మం వచ్చేసింది అధర్మం పరారయ్యింది.

# సూరయె ఇఖ్‌లాస్

మక్కాలో అవతరించబడింది. 4 ఆయతులు 1రుకూ వున్నాయి.

**సూరయె ఇఖ్‌లాస్ విశిష్టత :** దీనికి గొప్ప విశిష్టత వుంది. ఈ సూరా 1/3 వ వంతు ఖుర్‌ఆన్ అని దైవ ప్రవక్త సల్లం సెలవిచ్చారు. ఇంకా దీనిని రాత్రి చదవమని ఆయన (సల్లం) ప్రోత్సహించారు. (బుఖారీ) కొందరు సహాబాలు శుభం పొందాలన్న సంకల్పంతో ఇతర సూరాలతో కలిపి చదివేవారు. అందుకు దైవ ప్రవక్త (సల్లం) వారితో ఇలా చెప్పారు." ఈ సూరా పట్ల మీకు గల ప్రేమే మిమ్మల్ని స్వర్గంలో ప్రవేశింపచేస్తుంది. (బుఖారీ) ముష్రికులు దైవప్రవక్త సల్లంను అల్లాహ్ వంశావళిని వివరించమని కోరినప్పుడు అంటే ఆయనకు పిల్లలెందరు? ఆయన తండ్రి ఎవరు? అని అడిగినప్పుడు ఈ సూరా అవతరించబడింది. (ముస్నద్ అహ్మద్)

అనంత కరుణామయుడు, అపార కృపాశీలుడు అయిన అల్లాహ్ పేరుతో




**అనువాదం :** ఓ ముహమ్మద్ (స) చెప్పండి, అల్లాహ్ ఒక్కడు 1) అల్లాహ్ నిరపేక్షాపరుడు 2) ఆయన ఎవరికీ తండ్రికాడు. 3) ఆయన ఎవరికీ కుమారుడు కాడు. ఆయనకు సమానులు ఎవరూ లేరు.

**వివరణ :** "ఇఖ్‌లాస్" అన్నది కేవలం ఈ సూరా పేరు మాత్రమే కాదు. ఈ వ్యాసానికి శీర్షిక కూడా. ఇందులో కేవలం తౌహీద్ వివరించబడింది. మిగతా సూరాలలో ఆ సూరాలలో వచ్చిన పదాన్ని దాని పేరుగా నిర్ణయించడం జరిగింది. అయితే ఈ సూరాలో ఇఖ్‌లాస్ అన్న పదం రాలేదు. సూరా అర్థాన్ని బట్టి ఈ పేరు నిర్ధారించబడింది. మక్కా ఖురైషులు దైవ ప్రవక్త సల్లంతో నీ ప్రభువు వంశ క్రమాన్ని తెలుపమని కోరినప్పుడు ఈ సూరా అవతరించింది. అప్పటి మతభావనలు ఎలా వుండేవంటే విగ్రహారాధకులు, బహుదైవారాధకులు కొయ్యతో, రాళ్ళతో, బంగారంతో, వెండితో ఇంకా ఇతర వస్తువులతో చేయబడిన విగ్రహాలను పూజించే వారు.

ముష్రికులలోని ఒక పెద్ద వర్గం దైవం మానవరూపంలో ప్రత్యక్షమవుతాడని దేవునికి అవతారాలున్నాయని నమ్మేవారు. క్రైస్తవులు దేవుడు ఒక్కడే అని నమ్మేవారయినప్పటికీ, వారి దైవం కనీసం ఒక కుమారుడు కలిగి వుండేవాడు. యూదులు కూడా దేవుడు ఒక్కడే అని వాదించినా వారి దైవం కూడ భౌతికత, శరీరం కలిగి వుండటం ఇంకా మానవ గుణాలు కలిగి వున్నాడు. ఒక కుమారుడు (ఉజైర్) కు తండ్రి, వారే కాక జొరాష్ట్రియన్లు అగ్నిని పూజించేవారు. సాబీలు నక్షత్రాలను పూజించేవారు.

ఇటువంటి పరిస్థితులలో, ఇతరులు సాటిలేని ఏకైక దైవాన్ని అంగీకరించమని ఆహ్వానించినప్పుడు వారికి అనేక సందేహాలు రావడం సహజం. అందరు ప్రభువులూ ఆరాధ్యులను వదలి ఒకే ప్రభువును ఆరాధ్యునిగా చేసుకోవాలని

సందేశమివ్వబడుతోంది. ఆ ప్రభువు ఎలాంటి వాడు? అని దివ్యఖుర్‌ఆన్‌కు ఆ గౌరవం దక్కింది. అది ఈ ప్రశ్నలకు జవాబును కొన్ని పదాలలో యిచ్చి, అల్లాహ్‌ను గురించి స్పష్టమైన భావనను పేర్కొంటూ ముష్రిక్‌ల పరమైన భావనల్ని చెరిపివేసింది. ఆయనతోపాటు ప్రాణుల గుణాలలోని ఏ గుణాన్నీ చేర్చడానికి ఎటువంటి అవకాశమూ మిగల్చలేదు.

ఈ సూరా ఇస్లాం యొక్క ప్రాధమిక విశ్వాసాన్ని (తౌహీద్) మానవులకు వెంటనే బుర్రకెక్కేలా, సులభంగా నాలుకపైకెక్కేనాలుగు వాక్యాలలో తెలియచేస్తోంది. హదీసులలో అనేక ఉల్లేఖనాల ద్వారా తెలియచేయబడుతుంది. దైవప్రవక్త సల్లం వివిధ సందర్భాలలో అనేక విధాలుగా ఈ సూరా మూడవ వంతు ఖుర్‌ఆన్‌కు సమానమని ప్రజలకు తెలిపారు.

# సూరతుల్ ఫలఖ్

మక్కాలో అవతరించబడింది. 5 ఆయతులు 1రుకూ ఉన్నాయి.

**విశిష్టత :** సూరయెఫలఖ్, సూరయె నాస్ గురించి ఇలా సెలవిచ్చారు. ఈ రాత్రి నాపై కొన్ని ఆయతులు ఎలాంటివి అవతరించబడ్డాయంటే, అటువంటి వాటిని నేనెప్పుడు ఎరగలేదు. అని ఆ తర్వాత సూరయె ఫలఖ్, సూరయె నాస్ పఠించారు. (ముస్లిం) దైవప్రవక్త సల్లం హజ్రత్ అబూ హబస్ (రజి) తో పలికారు. "నేను నీకు అన్నింటి కన్నా ఉత్తమమైన తఅవూజ్ తెలుపవద్దా, రక్షణ కోరేవారు వాటి ద్వారా రక్షణ కోరతారు". ఆయన అన్నారు. "దైవ ప్రవక్తా(స) తప్పక తెలపండి". ఆయన సల్లం అన్నారు. "మువజ్జతైన్, అంటే సూరయె ఫలఖ్ మరియు సూరయె నాస్" (నసాయి)

దైవ ప్రవక్త సల్లం మానవులు, జిన్నుల చెడుదృష్టి(దిష్టి) నుండి రక్షణ కోరుతూ ఉండేవారు. ఈ రెండు సూరాలు అవతరించబడిన తర్వాత ఆయన(స) వాటిని పఠించడం దినచర్యగా చేసుకున్నారు. మిగిలిన విషయాలను ఆయన సల్లం మానుకున్నారు. (తిర్మిజి)

హజ్రత్ ఆయిషా(రజి) సెలవిస్తున్నారు. "దైవ ప్రవక్త సల్లంకు ఏదయినా బాధ ఎక్కువ అయిపోతే ఈ సూరాలను పఠించి తన శరీరంపై ఊదుకునేవారు". హజ్రత్ ఆయిషా (రజి) తెలియచేస్తున్నారు. "ఆయనకు బాధ ఎక్కువ అయినప్పుడు నేను ఈ సూరాలను పఠించి ఆయన చేతులను శుభాన్ని ఆశిస్తూ ఆయన శరీరంపై నిమిరేదాన్ని" (బుఖారీ) ఆయన సల్లం పై మంత్ర ప్రయోగం చేయబడినప్పుడు హజ్రత్ జిబ్రయీల్‌యే రెండూ సూరాలతో హాజరయ్యారు. ఇలా తెలియచేశారు, "ఒక యూదుడు మీపై మంత్రప్రయోగం చేశాడు. ఆ ప్రయోగం ఫలానా బావిలో జరుపబడింది. ఆయన (సల్లం) హజ్రత్ అలీ(రజి)ని పంపి మంత్రప్రయోగం చేయబడిన వస్తువులను తెప్పించారు. ఒక దువ్వెనలోని పళ్ళు వెంట్రుకలతో పాటు ఒక దారానికి పదకొండు ముడులు వేయబడి ఉన్నాయి. మైనపు బొమ్మలో సూదులు గుచ్చబడి ఉన్నాయి. హజ్రత్ జిబ్రయీల్ ఆదేశం ప్రకారం ఆయన ఆ రెండు సూరాలలోని ఒక్కో ఆయత్‌ను చదువుతూ పోతుంటే ఒక్కో ముడి విడిపోతుంది సూది వచ్చేస్తుంది. సూరాలు పూర్తి అయ్యే అంతలో ముడులన్నీ విడిపోయాయి. సూదులు కూడా వచ్చేశాయి. ఆయన దేనితోనో బంధించబడి ఉండి ఇప్పుడు ప్రతి బంధనం నుండి స్వేచ్ఛలభించినట్లు అయిపోయారు (ఫత్‌హుల్ బారీ)

దైవ ప్రవక్త (సల్లం) అలవాటుగా, రాత్రి నిద్రించేముందు సూరయె ఇఖ్లాస్, సూరయె ఫలఖ్ మరియు సూరయె నాస్ పఠించి అరచేతులపై ఊది వాటితో శరీరమంతా నిమిరేవారు. మొదట ముఖం తర్వాత శరీరం పై ముందు భాగం, ఆ తర్వాత ఆయన చేతులు చేరినంత మేరకు మూడు సార్లు ఇదే విధంగా చేసేవారు. (బుఖారీ)

అనంత కరుణామయుడు అపార కృపాశీలుడు అయిన అల్లాహ్ పేరుతో

آيَاتُهَا ۵ (١١٣) سُورَةُ الْفَلَقِ مَكِّيَّةٌ (٢٠) رُكُوعُهَا ۱

بِسْمِ اللّٰهِ الرَّحْمٰنِ الرَّحِيْمِ

قُلْ اَعُوْذُ بِرَبِّ الْفَلَقِ ۝١ مِنْ شَرِّ مَا خَلَقَ ۝٢ وَ
مِنْ شَرِّ غَاسِقٍ اِذَا وَقَبَ ۝٣ وَمِنْ شَرِّ النَّفّٰثٰتِ فِي
الْعُقَدِ ۝٤ وَمِنْ شَرِّ حَاسِدٍ اِذَا حَسَدَ ۝٥

**అనువాదం :** చెప్పండి ఉదయానికి ప్రభువు అయిన వాని శరణుకోరుతున్నాను. 1) ఆయన సృష్టించిన ప్రతి వస్తువు కీడు నుండి 2) చీకటి రాత్రి కీడు నుండి దాని అంధకారం వ్యాపించినప్పుడు 3) గండమాలలపై బాగా చదివి ఊదేవారి కీడు నుండి 4) అసూయాపరుల అసూయ నుండి వారు అసూయ పడసాగినపుడు. 5)

**వివరణ :** దివ్యఖుర్ఆన్‌లోని చివరి రెండు సూరాలయిన ఫలఖ్ మరియు నాస్ వేరువేరు అయినా, వేర్వేరు పేర్లతో వ్రాయబడినా ఆరెండింటి మధ్య పరస్పరం ఎంత గాఢసంబంధం ఉందో వాటిలోని అంశాలు ఎంత దగ్గరగా సంబంధం కలిగి వుంటాయంటే వాటికి ఉమ్మడిగా ముఅవ్వజతైన్, (శరణు కోరే రెండు సూరాలు) అని పేరు పెట్టబడింది. ఇవి అవతరించడం కూడ ఒకేసారి అవతరించాయి.

మక్కాముఅజ్జమాలో ఈ రెండు సూరాలు అవతరించబడిన పరిస్థితుల స్వరూపం ఎలా వుందంటే ఇస్లాం సందేశం ఆరంభం కాగానే, దైవప్రవక్త సల్లం తోడేళ్ళ మందలో చేయి పెట్టినట్లు అనిపించింది. సూరయె కాఫిరూన్‌లో తిరస్కారులతో స్పష్టంగా మీదారి వేరు నాదారి వేరు అని చెప్పబడినప్పుడు వారి శత్రుత్వం మరింత పెరిగిపోయింది. ప్రత్యేకించి ఇస్లాం స్వీకరించిన వ్యక్తుల కుటుంబాల వారి హృదయాలలో దైవ ప్రవక్త(స) పట్ల ఎల్లవేళలా అసూయా జ్వాలలు చెలరేగేవి. ఇంటింటా ఆయన (స) పై తిట్లూ శాపనార్ధాలు వినవచ్చేవి. ఏదో ఒక సమయంలో రాత్రివేళ రహస్యంగా హత్యచేయాలని రహస్య సమాలోచనలు జరగసాగాయి. ఆయన చనిపోవాలనో లేక తీవ్రంగా వ్యాధిగ్రస్తులు కావటమో లేక పిచ్చివారయి పోవటమో జరగాలని ఆయనకు వ్యతిరేకంగా మంత్రాలు చేతబడులు చేయనారంభించారు. ఈ పరిస్థితులలో దైవప్రవక్త సల్లంకు చెప్పడం జరిగింది. “వారికి చెప్పండి నేను ఉదయానికి ప్రభువు అయిన వానితో శరణు వేడుతున్నాను. ప్రాణులన్నింటి కీడు నుండి, రాత్రి చీకటి నుండి, మంత్రగాళ్ళ కీడునుండి అసూయాపరుల కీడునుండి ఇంకా వారితో అనండి, నేను మానవుల ప్రభువు, మానవుల చక్రవర్తి, మానవుల ఆరాధ్యునితో పలుమార్లు తిరిగి వచ్చే దురాలోచనలు రేకెత్తించే ప్రజల మనసుల్లో దురాలోచనలు కల్పించే వాని, అతడు జిన్నులలోని షైతాన్ అయినా, లేక మానవులలోని షైతాన్ అయినా శరణువేడుతున్నాను.

# సూరతున్ నాస్

మక్కాలో అవతరించబడింది. 6 ఆయతులు 1రుకూ వున్నాయి.

అనంత కరుణామయుడు అపార కృపాశీలుడు అయిన అల్లాహ్ పేరుతో

سُوْرَةُ النَّاسِ مَكِّيَّةٌ (٢١) (١١٤)

بِسْمِ اللّٰهِ الرَّحْمٰنِ الرَّحِيْمِ

قُلْ أَعُوْذُ بِرَبِّ النَّاسِ ۝ مَلِكِ النَّاسِ ۝ إِلٰهِ
النَّاسِ ۝ مِنْ شَرِّ الْوَسْوَاسِ ۝ الْخَنَّاسِ ۝ الَّذِيْ
يُوَسْوِسُ فِيْ صُدُوْرِ النَّاسِ ۝ مِنَ الْجِنَّةِ وَالنَّاسِ ۝

**అనువాదం :** చెప్పండి మానవుల ప్రభువు శరణువేడుతున్నాను. 1) అంటే ప్రజల నిజ బాదుషా నుండి 2) ప్రజల సత్యమైన ఆరాధ్యుని నుండి 3) దైవం పేరు వినగానే వెనక్కుపోయే, దురాలోచనలు కల్పించే షైతాను కీడునుండి 4) ప్రజల హృదయాల్లో దురూహలు కల్పించేవాని 5) వాడు జిన్నులలోని వాడయినా మనుష్యుల్లోని వాడయినా 6)

**వివరణ :** వరుస క్రమం ప్రకారం దివ్యఖుర్ఆన్ ఆరంభం అయి సూరయె ఫలఖ్, సూరయె నాస్‌లతో ఆఖరవుతుంది. ఇక ఆరంభం, అంతాల ఔచిత్యంపై దృష్టి సారించండి. ఆరంభంలో బిస్మిల్లాహ్ (అల్లాహ్ పేరుతో) రబ్బిల్ ఆలమీన్ (సకల లోకాల ప్రభువు) రహ్మాన్ వరహీమ్ (కరుణించేవాడు కనికరించేవాడు) మాలికి యోమిద్దీన్ (తీర్పు దినానికి యజమాని) అంటూ దాసుడు స్తోత్రం చేసి విన్నవించుకుంటున్నాడు. నేను దాస్యం నీకే చేస్తున్నాను. సహాయం కోసం నిన్నే వేడుకుంటున్నాను. నాకు కావలసిన గొప్ప సహాయం నాకు సన్మార్గం చూపు. జవాబుగా అల్లాహ్ తరపునుండి సన్మార్గం చూపడానికి పూర్తి ఖుర్ఆన్ ఇవ్వబడుతుంది. ఖుర్ఆన్ ఈ మాటలతో పూర్తి అవుతోంది. దాసుడు ఆకాశానికి ప్రభువు మానవుల ప్రభువు, మానవుల స్వామి అయిన అల్లాహ్‌తో విన్నవించుకుంటున్నాడు. నేను ప్రతి ప్రాణినుండి ఎదురయ్యే విపత్తు నుండి ప్రతి కీడు నుండి భద్రంగా సురక్షితంగా ఉండటానికి నిన్నే శరణుకోరుతున్నాను. ప్రత్యేకించి జిన్నులు, మానవులలోని షైతానుల నుండి నీ శరణు కోరుతున్నాను. సన్మార్గ సాధనలో అవి అన్నింటికన్నా ఎక్కువ అడ్డంకులు కలిగిస్తాయి. ఈ ఆరంభంతో పాటు ఇలా ఆఖరు కావటంలోని ఔచిత్యం దృష్టిగల వారెవరూ ఎరుగనిది కాదు.

జిహోద్ అంటే అలుపెరుగని శ్రమ, పరిపూర్ణ కృషి చేయడం బహుదైవారాధకుడ్ని ఏకేశ్వరోపాసకుడిగా చేయడానికి. విగ్రహారాధకుడ్ని దైవారాధకుడిగా చేయడానికి, దారితప్పిన మానవుడ్ని హితబోధవైపు పిలవడానికి చెడ్డ మానవుడ్ని మంచి వైపుకు పిలవడానికి అల్లాహ్ హజ్రత్ ముహమ్మద్ సల్లంను ప్రవక్తగా చేసిపంపాడు. ఈపని ఇస్లాం ప్రచార ప్రచురణల వల్లనే సాధ్యం. అందువల్ల దివ్యఖుర్ఆన్‌లో జిహాద్‌కు సంబంధించి. అవతరించబడిన ఆయత్ సూరయె ఫుర్ఖాన్‌లోని 52 ఆయత్.

అల్లాహ్ సెలవిస్తున్నాడు! వజాహదహుమ్ జిహాదన్ కబీరా

ఓ ముహమ్మద్ (స)! మీరు ఖుర్ఆన్ ద్వారా (కాఫిర్లతో) జిహాద్ చేయండి. ఇదియే అన్నింటికన్నా గొప్పజిహాద్. అంటే ఓ ప్రవక్తా!(స) మీరు ఖుర్ఆన్ బోధనల్ని, ఖుర్ఆన్ సందేశాన్ని సర్వసామాన్యం చెయ్యండి. దీని ద్వారా మీరు సాఫల్యం పొందగలరు. అందువల్ల దైవ ప్రవక్త సల్లం ఇళ్ళలో, బజారుల్లో సభల్లో కాఫిర్ల ఎదుట ఖుర్ఆన్ బోధనల్ని వినిపించారు. అల్‌హందులిల్లాహ్! దాని వల్ల అరేబియాలో గొప్ప విప్లవం వచ్చింది. సూరయె ఫుర్ఖాన్ మక్కాలో అవతరించబడిన సూరా. అందులో అల్లాహ్ మొట్టమొదట ఖుర్ఆన్ ద్వారా జిహాద్ చేయమంటున్నాడు. దైవప్రవక్త సల్లం మక్కాలో 13 ఏళ్ళు ఖుర్ఆన్ ద్వారా జిహాద్ చేస్తూవున్నారు. మరి ఈ నాడు మనం ఖుర్ఆన్ ద్వారా జిహాద్ అంటే ఖుర్ఆన్ ప్రచారం చేస్తున్నామా?

ఈజిప్టులో కోట్లాదిగా విగ్రహారాధకులు వుండేవారు. 12వేల సహాబాలు ఈజిప్టులో ప్రవేశించారు. ఖుర్ఆన్ బోధనల్ని ప్రచారం చేశారు. ఈజిప్టు యావత్తూ ముస్లిం అయిపోయింది. సిరియాలో క్రైస్తవులు వుండేవారు. కొన్ని వేల ముస్లింలు సిరియాకు వెళ్ళారు. ఖుర్ఆన్ సందేశాన్ని ప్రచారం చేశారు. క్రైస్తవులందరూ ముస్లింలయ్యారు. ఈరాన్‌లో అగ్నిని ఆరాధించేవారు. కొన్ని వేలమంది సహాబాలు ఈరాన్‌కు వెళ్ళారు. ఖుర్ఆన్ ద్వారా ప్రచారం చేశారు. జూరాస్త్రియన్ లందరూ ముస్లింలయ్యారు. భారత దేశంలో 20 కోట్ల ముస్లింలు ఉన్నారు. ప్రతి ముస్లిం ఒక తిరస్కారిని ముస్లింగా చేస్తే 20కి బదులు 40 కోట్లు ముస్లింలు అవుతారు ఇదే విధంగా కృషి చేస్తూ ఉంటే దైవ తిరస్కారులందరూ ముస్లింలు కాగలరు.

మనం కొన్ని వేల ఏళ్ళుగా భారతదేశంలో వుంటున్నాం. మనం గనక ప్రచారం, ప్రచురణల వైపు శ్రద్ధ వహించి వుంటే హిందూ ముస్లిం కలహాలు వుండేవే కావు. ఎందుకంటే ప్రజలు ముస్లింలు అయిపోయి వుండేవారు.